ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, అక్టోబర్ 10, 2025 | సంపుటి - 22 | సంచిక 20 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## న్యాయవ్యవస్థలో బీసీలు రావాల్సి ఉంది

- తమవారు లేకపోవడంతోనే అన్యాయం
- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరం
- మాజీ ఎంపి విహెచ్, ఆది శ్రీనివాస్‌ల ఆవేదన

7




**హైదరాబాద్, నినాదం:**

బీసీ రిజర్వేషన్ల అంశంపై మాజీ ఎంపీ వీ. హనుమంత రావు మాట్లాడుతూ... కోర్టు తీర్పు చాలా బాధ కలిగించింద న్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తమ నోటి దగ్గరి ముద్దను లాక్కున్నారని మండిపడ్డారు. తారిఖ్ పే తారిఖ్ అని కోర్టు మరో తారిఖ్ ఇచ్చిందని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై ప్రభుత్వం తరపున చేయాల్సింది చేశామని చెప్పారు. అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే సమయంలో తాము అడ్డుకోలేదని.. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే అడ్డుకుంటారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థలో బీసీలు వచ్చే వరకు తమకు అన్యాయం జరుగుతూనే ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

- బిసి రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే
- నోటిఫికేషన్ పైనా స్టే విధిస్తూ ఆదేశాలు
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం

- రెండురోజుల పాటు హైకోర్టులో సమగ్ర వాదనలు
- నోటిఫికేషన్ ఇచ్చాక కోర్టులు జోక్యం చేసుకోరాదన్న ఏజి




**హైదరాబాద్,అక్టోబర్9(నినాదం):**

గురువారం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయ స్థానం.. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనం తరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యా యి. ఈ మేరకు బుధవారం పిటిషన్లపై న్యాయ స్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మసనం.. ప్రభుత్వం తరపు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరపున సమగ్రమైన కౌంటర్‌ను దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత.. రెండు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

7

### గవర్నర్ సంతకం చేయకుంటే చట్టం అయినట్లే

- 57.6 శాతం ఉన్న జనాభాకు 42 శాతం రిజర్వేషన్లు
- తమిళనాడు ఘటనలను ఉదాహరించిన ఏజి
- తమిళనాడు ప్రభుత్వం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నోటిపై చేయాల్సిన అవసరం లేదు : ఏజి

7

## భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోంది

- ఇరుదేశాల సంబంధాలు బలోపేతంపై స్మార్టర్ వ్యాఖ్యలు
- ముంబైలో బ్రిటన్ ప్రధాని స్మార్టర్కు మోడీ స్వాగతం

రెండు రోజుల పర్యటనలో భాగంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ భారత్ లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ముంబయిలో ప్రధాని మోదీ`స్టార్మర్ భేటీ అయ్యారు. ఈ సమావేశం కోసం రాజ్ భవన్‌కు వచ్చిన యూకే ప్రధానిని మోదీ స్వాగతించారు. దీనికి సంబంధించిన చిత్రాలను విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. రెండు దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం కలసికట్టుగా అని రాసుకొచ్చారు.

7



**ముంబై,అక్టోబర్9(నినాదం):**

జులైలో భారత్`బ్రిటన్ మధ్య 'స్వేచ్చా వాణిజ్యఒప్పందం' (ఎఫ్‌టీఏ) కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో ఇరుదేశాల ఉత్పత్తులకు పరస్పర మార్కెట్ ప్రవేశం సులభతరం అవుతుందని అప్పట్లో ఇరుదేశాలు ప్రకటించాయి. ఈ ఒప్పందం నేపథ్యంలోనే 125 మంది ప్రతినిధుల బృందంతో స్టార్మర్ భారత్‌కు వచ్చారు. 2028 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతున్న భారత్‌తో బ్రిటన్ ఒప్పందం.. పురోభివృద్ధికి లాంచ్‌పాడ్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఐరోపా సమాఖ్య(ఈయూ) నుంచి తాము వైదొలిగిన తర్వాత భారత్‌తో కుదిరిన ఒప్పందం కీలకమైందన్నారు. బ్రిటన్ ఎగుమతి చేస్తున్న ఉత్పత్తులపై



## ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందం

7

ఒప్పందంపై ఇరువక్షాలు సంతకం చేశాయని ట్రంప్ వెల్లడి

ట్రంప్ చొరవను స్వాగతించిన ప్రధాని మోడీ

## నోటికాడ ముద్ద లాగేసుకున్నారు



- నోటిఫికేషన్ ఇచ్చాక స్టే ఎలా ఇస్తారు
- సుప్రీం తీర్పును పట్టించుకోని హైకోర్టు
- రిజర్వేషన్లపై సిఎం రేవంత్ స్పష్టం చేయాలి
- లేకుంటే తెలంగాణ బంద్‌తో సత్తా చాటుతాం
- బిజెపి ఎంపి, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య

7

**హైదరాబాద్,అక్టోబర్9(నినాదం):**

తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించడంపై బిజెపి రాజ్యసభ సభ్యుడు,.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మండిపడ్డారు. ఈ సందర్భంగా హైకోర్టు వద్ద ఆర్.కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు..బీసీల నోటికాడ ముద్దను ఆపారని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తొందరపాటు చర్యలతో అన్యాయం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ స్పందన చూశాక బంద్‌కు పిలుపునిస్తామని పేర్కొన్నారు. కొంతమంది బీసీలకు పదవులు వస్తుంటే ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. త్వరలో బీసీల సత్తా ఏంటో చూపిస్తామని ఆర్.కృష్ణయ్య ధీమా వ్యక్తం చేశారు.



## రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం

- దశలవారీగా పనులు వేగవంతం చేయాలన్న డిప్యూటీ సీఎం భట్టి
- మొదటి దశలో రూ.10,986 కోట్లతో నిర్మాణం మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, నినాదం:**

రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులను దశలవారీగా వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సూచించారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.

## 42శాతం రిజర్వేషన్ల కోసం గట్టిగా యత్నించాం

- హైకోర్టు తీర్పు పరిశీలించాక తదుపరి కార్యారణ
- బిఆర్ఎస్, బిజెపిలవి రాజకీయ విమర్శలు
- మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, నినాదం:**

బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్న వేళ, హైకోర్టు స్టేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైకోర్టు తీర్పుపై స్పందించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీ అందిన తర్వాత పూర్తి అవగాహన చేసుకుని తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. హైకోర్టు 2025 సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు జరపాలని స్పష్టంగా చెప్పింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మేము గట్టి ప్రయత్నం చేశాం. కానీ, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్ పరిమితిని 50 శాతం కట్‌ఆఫ్ చేసి చట్టం చేసింది. ఆ సమయంలో వారు ఓబీసీ రిజర్వేషన్‌పై ఎలాంటి కసరత్తు చేయలేదని భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు మాపై నిందలు వేస్తున్నాయి.

7

## 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

బిఆర్ఎస్, బిజెపిలకు చిత్తశుద్ది లేదన్న పిసిసి చీఫ్



7

**హైదరాబాద్, నినాదం:**

బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అందరికీ తెలుసని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన చేసింది తమ ప్రభుత్వమేనని చెప్పారు.

## సర్కార్ నడవట్లేదు.. సర్కస్ నడుపుతున్నారు

- బస్‌ఛార్జీల పెంపుతో కుటుంబాలపై భారం
- మహిళలకు ఉచితబస్సు.. మగాళ్లపై ఛార్జీల భారం
- బస్ భవన్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన
- ఎండి నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన కెటిఆర్

7



## ఆరు గ్యారంటీల తరహాలోనే 42శాతం డ్రామాలు

55 ఏళ్లు అధికారంలో ఉన్నా బిసిలకు మొండిచేయి

సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపాటు

**హైదరాబాద్,అక్టోబర్9(నినాదం):**

ఆరు గ్యారంటీల తరహాలోనే 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. 55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిరదా? అంటూ ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే మీ కాంగ్రెస్ నేతలు జాతీయ నాయకులతో ఢల్లీ వేదికగా కోట్లాడాలని హితవు పలికారు. కలిసి వచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి



7

## రసాయన ఎరువుల వినియోగం తగ్గించండి

- సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి
- క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలి
- రైతు సేవా కేంద్రాలను బలోపేతం చేయాలి
- వ్యవసయారంగంపై సమీక్షలో సిఎం చంద్రబాబు

5



**అమరావతి,అక్టోబర్9(నినాదం):**

రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ సాగు వైపు రైతులను ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటు ఆరోగ్యపరమైన, ఆర్థికపరమైన ప్రయోజనాలు రైతులకు వివరించాలని సీఎం సూచించారు. క్షేత్రస్థాయిలో మార్పులు సమర్థవంతంగా అమలు కావాలంటే అక్కడి సిబ్బందికి పూర్తి అవగాహన ఉండేలా చూడాలని ఆయన ఆదేశించారు.

## స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం

7

- మైండ్ అప్లై చేయని నేతలు: రామ్‌చందర్ రావు
- రాజకీయ ప్రయోజనాలకోసం పాకులాట
- రేవంత్ సర్కార్ చేతకానితనం వెల్లడైంది
- బిసి రిజర్వేషన్లపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



# సిజెఐ గవాయ్‌పై దాడి యత్నం కేసు

**రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసిన బార్ అసోసియేషన్**

**సుప్రీంలో ఎంట్రీని నిధిస్తూ ప్రకటన విడుదల**



**న్యూఢల్లీ,అక్టోబర్9(నినాదం):** సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేశ్ కిశోర్‌పై సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ చర్యలు ప్రారంభించింది. రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసింది. దీంతోపాటు న్యాయస్థానం ప్రాంగణంలోకి కూడా ప్రవేశించకుండా ఆయన ఎంట్రీ కార్డును రద్దు చేసింది. తాజా ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడిరచింది. సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై ఓ న్యాయవాది దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇలాంటి అస్థిరమైన ప్రవర్తన కోర్టు అధికారికి పూర్తిగా తగదని, వృత్తిపరమైన నీతిని తీవ్రంగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. సుప్రీంకోర్టు గౌరవాన్ని కూడా కాలరాయడమేనని తెలిపింది. న్యాయవాది రాకేశ్ కిశోర్ చేసిన దాడి స్వతంత్ర న్యాయవ్యవస్థపై.. పవిత్రమైన కోర్టు గది కార్యకలాపాలపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. కాగా.. ఘటన నేపథ్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రాకేశ్ కిశోర్ లాయర్ లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఓ కేసు విచారణ సమయంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై లాయర్ కిశోర్ తన కాలి బూటుతో దాడికి యత్నించారు. భద్రతా సిబ్బంది అప్రమత్తమై దాన్ని అడ్డుకొని ఆయన్ను బయటకు తరలించారు. ఈ క్రమంలో ఆయన 'సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదు' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీజేఐ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. ఈ ఘటనను ప్రధాని మోదీతో సహా పలు రాజకీయ పార్టీల అగ్రనేతలు, న్యాయవాదుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

# హైకోర్టు వద్ద బిసి సంఘాల నేతల ఆందోళన

**సిఎం రేవంత్‌కు వ్యతిరేకంగా నినాదాలు**

**హైదరాబాద్,అక్టోబర్9(నినాదం):** బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే విధించడంతో హైకోర్టు ఎదుట బీసీ సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. గేట్ నెం.4 దగ్గర నినాదాలు చేస్తూ.. రోడ్డుపై బైఠాయించారు. సీఎం డౌన్ డౌన్ అంటూ కోర్టు వద్ద బీసీ సంఘాలు నేతలు నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు చర్యల వల్లే బీసీలకు అన్యాయం జరిగింది అని బీసీ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. బీసీలకు పదవులు వస్తుంటే అగ్రకులస్తులు ఓర్వలేకపోతున్నారు అని వారు మండిపడ్డారు. బీసీల నోటి కాడ ముద్దను లాక్కున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రి పదవులు మొత్తం అగ్రవర్ణాలకే. కనీసం ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ పదవులైనా బీసీలకు దక్కొద్దా..? అని ప్రభుత్వాన్ని బీసీ నేతలు నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. జీవో అమలును నిలిపివేస్తూ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ కౌంటర్లపై అభ్యంతరాలకు దాఖలుకు పిటిషనర్లకు 2 వారాల గడువు విధించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు కోర్టు వాయిదా వేసింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. బీసీ రిజర్వేషన్లపై రెండు రోజుల పాటు హైకోర్టులో సుదీర్ఘ విచారణ కొనసాగిన సంగతి తెలిసిందే. ఏజీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర కేబినెట్ బీసీ జనగణన నిర్వహించాలనే నిర్ణయం తీసుకుందని తెలిపారు. సర్వే ప్రకారం రాష్ట్రంలో బీసీల జనాభా 57.6 శాతం ఉందని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు ఏజీ తెలిపారు. ఈ తీర్మానం సామాజిక న్యాయం దిశగా ముఖ్యమైన అడుగని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రపతి బిల్లుకు ఆమోదం తెలపకపోయినా, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అది చట్టబద్ధమైనదే అని ఏజీ పేర్కొన్నారు.

# హర్యానాలో పూరన్ ఆత్మహత్య కలకలం

**సూసైడ్ లెటర్ ఆధారంగా దర్యాప్తు**

**డిజిపిని సెలవులో పంపే యోచనలో ప్రభుత్వం**



**న్యూఢల్లీ,అక్టోబర్9(నినాదం):** సీనియర్ ఐపీఎస్ అధికారి, ఏడీజీపీ వై. పూరన్‌కుమార్ ఆత్మహత్య ఉదంతం ప్రస్తుతం హర్యానాలో కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను సెలవులపై పంపించి ఆయన స్థానంలో తాత్కాలికంగా మరొకరికి ఎంపిక చేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఉదంతంపై తగు చర్యలు తీసుకోవాలన్న ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. పూరన్ కుమార్ వద్ద సూసైడ్ నోట్ లభించిన విషయం తెలిసిందే. ఈ నోట్‌లో ఆయన పలు సీనియర్ అధికారులపై ఆరోపణలు చేశారు. దాదాపు 12 మంది పేర్లు ప్రస్తావించినట్టు తెలుస్తోంది. ఇందులో ఓ డీజీపీ ర్యాంకు అధికారి కూడా ఉన్నట్టు సమాచారం. మొత్తం ఎనిమిది మంది ఐపీఎస్ అధికారులు, ఇద్దరు ఐఏఎస్ అధికారుల పేర్లను పూరన్ కుమార్ తన సూసైడ్ లేఖలో పేర్కొన్నారు. కుల వివక్ష, పాలనపరమైన అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఇక తన ఆస్తి మొత్తం భార్యకు చెందాలని కూడా విల్లు రాశారు. ఈ కేసుకు సంబంధించి ఇవన్నీ కీలక ఆధారాలుగా భావిస్తున్నారు. ఇప్పటికే ఫోరెన్సిక్ అధికారులు ఆయన ఇంట్లో పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించారు. ఇక పూరన్ కుమార్ భార్య తన ఫిర్యాదులో పేర్కొన్న రోహ్తక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాను కూడా బదిలీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పూరన్ కుమార్ ఆత్మహత్య ఉదంతం ప్రస్తుతం పోలీసు, ఐపీఎస్ సర్కిల్స్‌లో కలకలం రేపుతోంది. ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రెటరీ సహా సీనియర్ అధికారులకు పూరన్ కుమార్ గతంలో అనేక ఫిర్యాదులు చేసినట్టు తెలుస్తోంది. కుల వివక్ష, ప్రమోషన్లలో అవకతవకలు, శాఖాపరమైన వేధింపులు తదితర విషయాలపై కంప్లెయింట్ చేసినట్టు సమాచారం.

## మొక్కజొన్న పంటకు మద్దతు ధర ప్రభుత్వమే సేకరించాలని నిర్ణయం

**హైదరాబాద్,అక్టోబర్9(నినాదం):** తెలంగాణలో మొక్కజొన్న రైతులకు శుభవార్త. మొక్కజొన్న పంటను మద్దతు ధరకు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం రైతుల్లో ఆనందాన్ని నింపింది. మొక్కజొన్న పంట సేకరణ అంశంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. రైతుల సమస్యలను వివరించి, మద్దతు ధరకు కొనుగోళ్లను ప్రారంభించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది కూడా కేంద్రం సహకారం లేకుండానే సుమారు 160 కోట్ల వ్యయంతో మొక్కజొన్న, జొన్న పంటలను మద్దతు ధరకు సేకరించింది. రైతులను నష్టాల నుండి రక్షించేందుకు ఇదే విధానాన్ని ఈసారి కూడా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెసర, మినుము, సోయా చిక్కుడు, కంది, వేరుశనగ వంటి పంటలను సేకరించడంలో కేంద్ర ప్రభుత్వం 25శాతం సీలింగ్ విధించింది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆ పరిమితిని మించి పంటల సేకరణ కొనసాగిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని మరోసారి కోరింది.. కేవలం మద్దతు ధర ప్రకటించి వదిలేయడం కాకుండా, మొక్కజొన్న, జొన్న పంటల కొనుగోలుకు రాష్ట్రానికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది. అలాగే, మిగతా పంటలపై ఉన్న 25 శాతం సీలింగ్‌ను పూర్తిగా ఎత్తివేయాలని కూడా రాష్ట్రం కోరింది. రైతుల ఆదాయాన్ని రక్షించడానికి, పంటలకు న్యాయమైన ధరలు లభించేలా చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు.

## అక్రమంగా తిష్టవేసిన బంగ్లాదేశీయులు

### -28మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

**న్యూఢల్లీ,అక్టోబర్9(నినాదం):** ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత ప్రభుత్వం.. దేశంలోని అక్రమ వలసదారుల ఏరివేత పై ఢల్లీ పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. నివాసితుల సంక్షేమ సంఘాలను విదేశీ దేశాలకు స్థలాలను నియమించడం లేదా అద్దెకు ఇవ్వడం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. 'అక్రమ బంగ్లాదేశ్ వలసదారుల'పై పెద్ద ఎత్తున దాడిలో భాగంగా మూడు వేర్వేరు జిల్లాల్లో 28 మందిని అరెస్ట్ చేశారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా.. ఆగ్నేయ పోలీసు జిల్లాలో ఇద్దరు మైనర్లతో సహా 11 మంది అక్రమ వలసదారులను అదుపులోకి తీసుకున్నారు. రాజధానిలో అక్రమంగా నివసిస్తున్న 13 మంది బంగ్లాదేశ్ జాతీయులను దక్షిణ జిల్లాలో అదుపులోకి తీసుకున్నారు. ఈ రోజు ప్రారంభంలో వాయువ్య జిల్లా నుండి నలుగురు బంగ్లాదేశ్ వలసదారులను అరెస్టు చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో దేశంలోని వివిధ నగరాల్లోని అక్రమ వలసదారులను గుర్తించే పనిలో పోలీసులు, ఇతర అధికారులు నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా సౌత్ ఈస్ట్ డిస్ట్రిక్ట్ పోలీసులు 28 మంది అక్రమ బంగ్లాదేశ్ వలసదారులను గుర్తించి అరెస్టు చేసింది. వారు భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్నట్లు గుర్తించింది. విచారణలో వారంత పశ్చిమ బెంగాల్‌లోని ఖుల్నా సరిహద్దు ద్వారా ఇతర వ్యక్తులతో పాటు భారత దేశంలోకి అక్రమంగా ప్రవేశించారని ఒప్పుకున్నారనీ తెలిపారు.. మొత్తం 28 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసి.. ఇప్పుడు తాత్కాలిక నిర్బంధ కేంద్రంలో ఉంచినట్లు అధికారులు తెలిపారు. అలాగే వారిని దేశం నుంచి బహిష్కరించడానికి అవసరమైన చట్టపరమైన లాంఛనాలు జరుగుతున్నాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత.. భారత ప్రభుత్వ ఆదేశాలతో ఇప్పటి వరకు మొత్తం 235 మంది అక్రమ బంగ్లాదేశీయులను బహిష్కరించినట్లు ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు.

## బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం

### -సిఎం రేవంత్‌తో చర్చించి తదుపరి కార్యాచరణ

### -మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్య

**హైదరాబాద్,అక్టోబర్9(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్9 అమలుపై హైకోర్టు స్టే విధించిన క్రమంలో తదుపరి కార్యాచరణ చేపడతామని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఉన్నత న్యాయస్థానం నిర్ణయంతో బీసీల నోటి వద్ద ముద్ద లాగేసినట్లయిందని మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్యానించారు. బీసీలు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరతామన్నారు. కోర్టు తీర్పు కాపీ చూసిన తర్వాత ఎలా ముందుకెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. హైకోర్టు తీర్పు కాపీ వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డితో చర్చిస్తాం. సుప్రీం కోర్టుకు వెళ్లడంపై నిర్ణయం తీసుకుంటాం. కోర్టులో కేసులు వేయించింది భారత రాష్ట్ర సమితే. భాజపాతో కుమ్మక్కై బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంది. హైకోర్టు స్టే ఇవ్వకుండా ఉండేందుకు ఎంతో ప్రయత్నించాం అని వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.స్థానిక ఎన్నికలకు హైకోర్టు స్టే విధించడంపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందించారు. బీసీలకు 42 శాతంపై అన్ని పార్టీలు మద్దతు ఇచ్చిన కూడా స్టే విధించడం విచారకరమని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ కొలిక్కి వచ్చిందనుకున్నాం.. కానీ కోర్టు తీర్పు ఊహించలేదని చెప్పారు. ఎక్కడ ఇబ్బంది లేకుండా కులగణన పూర్తి చేసి బీసీ రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. బీసీల నోటి కాడ కూడు లాగేయడం శోచనీయమని పేర్కొన్నారు. నోటి కాడ ముద్ద ఎవరు లాగేసారో కోర్ట్ తీర్పు కాపీ వచ్చాక చెబుతామని హెచ్చరించారు. 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీసీ బిడ్డలు అధైర్య పడాల్సిన అవసరం లేదని. .కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బీసీ రిజర్వేషన్ బిల్లును రెండు సభల్లో పాస్ చేసి గవర్నర్ కు పంపించామని.. గవర్నర్ బిల్లు పాస్ చేయకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బోల్తాపడ్డ బొలెరో..టమాటాల కోసం ఎగబడ్డ జనం

**సంగారెడ్డి,అక్టోబర్9(నినాదం):** సంగారెడ్డి జిల్లా కంది మండలంలో రోడ్డు ప్రమాదం జరిగింది. టమాటాల లోడ్‌తో వెళ్తున్న బొలెరో వాహనాన్ని డీసీఎం ఢీ కొట్టింది. దీంతో బొలెరోలోని టమాటాలు రోడ్డుపై పడ్డాయి. అటుగా వెళ్తున్న వాహనదారులు, స్థానికులు ఎగబడి టమాటాలను సంచుల్లో తీసుకెళ్లారు. ఈ ఘటనలో బొలెరో డ్రైవర్‌కు గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు.

# ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక స్టేలు ఇవ్వలేదు

**-తాజాగా హైకోర్టు స్టేపై ఎంపి మల్లు రవి**



**న్యూఢల్లీ,అక్టోబర్9(నినాదం):** ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత సుప్రీంకోర్టుగాని, హైకోర్టుగాని స్టే ఇచ్చిన దాఖలాలు లేవని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి తెలిపారు. గతంలో సుప్రీంకోర్టు మూడు నెలల్లోగా రాష్ట్రపతి, గవర్నర్ బిల్లుకు ఆమోదం తెలపకపోతే.. ఆమోదం పొందినట్టుగా భావించాల్సి ఉంటుందని చెప్పిందని గుర్తుచేశారు. పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్లు ఇవ్వడంతో చాలామంది నామినేషన్లు వేశారని పేర్కొన్నారు. ఎన్నికలు పెట్టకపోవడంతో పంచాయతీకి రావాల్సిన నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి రావడం లేదని స్పష్టం చేశారు. చట్టం ప్రకారం బీసీ రిజర్వేషన్లు చేశామని మల్లు రవి తెలిపారు. అసెంబ్లీలో పెట్టామని, అన్ని పార్టీలు కూడా మద్దతు తెలిపాయని పేర్కొన్నారు. బీసీలు 56 శాతం ఉన్నారని రిపోర్ట్ వచ్చిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం 10శాతం వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిందని చెప్పారు. 50? సీలింగ్ అప్పుడే దాటిందని అన్నారు. హైకోర్టు స్టే ఇవ్వడం ప్రజాస్వామ్య వ్యవస్థను పక్కన పెట్టినట్టు గుర్తించాల్సిందే అని వెల్లడిరచారు. రిజర్వేషన్లపై జడ్జిమెంట్ రావడం అంటే ప్రజాస్వామ్యం గురించి చాలా లోతుగా అసెంబ్లీలో, పార్లమెంట్లో చర్చ జరగాలని ఆయన సూచించారు. న్యాయ వ్యవస్థను గౌరవిస్తున్నామని ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని రక్షించే వ్యవస్థ న్యాయవ్యవస్థ అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత శాస్త్రీయంగా తెలంగాణలో కులగణన చేశారని తెలిపారు. బీసీ కులగణన ప్రతి కుటుంబ ఆర్థిక, రాజకీయ, సామాజిక స్థితులు తెలుసుకున్నారని పేర్కొన్నారు. హైకోర్టు తీర్పు దానికి అడ్డుకట్ట వేసినట్కెందని అసహనం వ్యక్తం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించి ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్లాలన్న దానిపైన ఆలోచన చేస్తామని ఆయన వివరించారు. రాష్ట్రంలో 42? రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంపీ మల్లు రవి ధీమా వ్యక్తం చేశారు.


CAPITAL INDIA Home Loan

**క్యాపిటల్ ఇండియా హోమ్ లోన్స్ లిమిటెడ్**

నమోదిత చిరునామా: 701, 7వ అంతస్తు, అగర్వాల్ కార్పొరేట్ టవర్, ప్లాట్ నెం. 23, జిల్లా కేంద్రం, రాజేంద్ర ప్లేస్, న్యూ ఢిల్లీ - 110 008. CIN: U65990DL2017PLC322041

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)నిబంధనలతో చదవబడు విధంగా స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన. ఈ నోటీసు ద్వారా ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవపెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను **క్యాపిటల్ ఇండియా హోమ్ లోన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్ వాటిని స్వాధీనం చేసుకొని దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న దిగువ తెలిపిన బకాయిలు మరియు వసూలు తేది వరకు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులను వసూలు చేసుకొనుటకు దిగువ తెలిపిన తేదీ మరియు సమయమున **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే, అక్కడ ఏది ఉన్నదో అది అలానే మరియు అక్కడ ఏదైతే ఉందో అదే** ప్రాతిపదికన అమ్మబడును. రిజర్వు ధర, బయానా దాఖలుకు ఆఖరి తేది దిగువ తెలుపబడినవి.

| రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు(లు) పేరు | స్థిరాస్తి వివరణ | రావలసిన బాకాయి మొత్తం | రిజర్వు ధర / బయానా | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|
| 1. బైరపోగు గోవింద్ తండ్రి బైరపోగు చంద్రయ్య, 2. బైరపోగు రాణి భర్త బైరపోగు గోవింద్ | హైదరాబాద్-500054, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా (కొత్తది) జిల్లా & రిజిస్ట్రేషన్ జిల్లా రంగారెడ్డి (పాతది) రిజిస్ట్రేషన్ ఉప జిల్లా మేడ్చల్, కుత్బుల్లాపూర్ మండలం & మున్సిపాలిటీ, కుత్బుల్లాపూర్ గ్రామం వద్ద బ్లాక్ నెం. 8 క్రింద కవర్‌చేస్తూ, సర్వే నెం. 78లో పద్మానగర్ ఫేజ్-2లోని ప్లాట్ నెం. 60లో ఇ.నెం. 8-238/6తో గల నివాస గృహము యావదాస్తి. వీటితో పాటు అన్ని హక్కులు (కామన్ ఏరియాలు, సదుపాయములు, వసతులు, అభివృద్ధి హక్కులు మొ॥గు॥ వాటితో కలుపుకొని స్వాధీనం మరియు వినియోగించుకొను హక్కులకు పరిమితి లేకుండా కలుపుకొని) (వర్తించునట్లు) మరియు అన్ని ఫిక్చర్లు, ఫిట్టింగులు, ఫర్నీచర్ మరియు అటాచ్‌చేసిన వాటితో కలుపుకొని. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 60/భాగము, **పడమర:** ప్లాట్ నెం. 58 & 59, **ఉత్తరం:** 15' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 60/భాగము. | 23.01.2025 నాటికి రూ. 27,92,922 | Rs.31,82,400/- / Rs.3,18,240/- | 24-10-2025 & 01.00 pm |

సైట్ వద్ద ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: 16 & 17 అక్టోబర్, 2025

అమ్మకం సవివరమైన నియమ నిబంధన కోసం క్యాపటల్ ఇండియా హోమ్ లోన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్: **https://www.bankauctions.in** లో ఏర్పాటు చేసిన లింక్‌ను రెఫర్ చేయండి.

కాగోరు బిడ్డర్లు సంప్రదించండి: **సందీప్ శివాజీ కాంబ్లే, మొబైల్ నెం. 9322572949/ 8600200088**

**రుణగ్రహీత/ హామీదారులకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6)తో చదువబడే 9(1) క్రింద ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి చెల్లించుటకు ఆబ్లిగెంట్లకు పైన తెలిపిన విధంగా నోటీసుగా కూడా పరిగణించబడును.

తేది: 10.10.2025 — సం/- అధీకృత అధికారి

ప్రదేశము: హైదరాబాద్ — క్యాపిటల్ ఇండియా హోమ్ లోన్స్ లిమిటెడ్



IKF Home Finance

**ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ఈక్వినాక్స్, ఫీనిక్స్-టవర్ 3, 10వ అంతస్తు, డైమండ్ హిల్స్, లుంబినీ అవెన్యూ, రాయ్ దుర్గ్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ - 500081

**స్వాధీనతా ప్రకటన స్థిరాస్తి కోసం, (అనుబంధం-4) రూల్ 8(1)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి (ఇకమీదట ఐకెఎఫ్ గా రెఫర్‌చేయబడును)** అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు చట్టం లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన జారీ చేసిన **డిమాండ్ నోటీసు** ప్రకారం సంబంధిత రుణగ్రహీతలను (దిగువ తెలిపిన పేర్లు) నోటీసులో తెలిపిన రావలసిన బకాయి మొత్తం మరియు దానిపైన వడ్డీని సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద నాకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడ మైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు ఒకవేళ జరిపినట్లైతే **ఐకెఎఫ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) రుణ ఖాతా పేరు | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | **Lan: LNMRG04922-230006524** 1) శ్రీమతి ఆవుల పద్మ, భర్త శ్రీ ఆవుల శ్రీను 2) శ్రీమతి ఆవుల పద్మ, 3) శ్రీ ఆవుల శ్రీను, తండ్రి శ్రీ ఆవుల శివయ్య | నల్గొండ జిల్లా, అనుముల మండలం, అనుముల గ్రామం మరియు రెవెన్యూ పరిధి, అలియా మున్సిపాలిటీ పరిధిలోపల బ్లాక్-1లో సర్వే నెం. 6 & 7లోని 121 చ.గ.ల విస్తీర్ణము సైట్‌లో నిర్మించిన నెం. 1-55 గల నివాస ఇల్లు యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: 12' వెడల్పు సిసి రోడ్డు (దారి), దక్షిణం: పిఓ యొక్క ఇల్లు, తూర్పు: 12' వెడల్పు రోడ్డు పోతులూరి చారి, పడమర: రమావత్ బాలు ఇల్లు. ప్రదేశము: అనుములవారి గూడెం నివాసిత ఏరియా. | 14.07.2025 రూ. 6,47,100.62 (రూపాయలు ఆరు లక్షల నలభై ఏడు వేల ఒక వంద మరియు పైసలు అరవై రెండు మాత్రమే) | 07.10.2025 |
| 2 | **Lan: LNSDD04922-230006495** 1) శ్రీ కీసరి నాగరాజు తండ్రి శ్రీ కీసరి పరశురాములు, 2) శ్రీ కీసరి నాగరాజు, కేరాఫ్ శ్రీ లక్ష్మి కమ్యూనికేషన్, 3) శ్రీమతి కీసరి భారతమ్మ, భర్త శ్రీ కీసరి పరశురాములు | చేర్యాల సబ్ రిజిస్ట్రార్ పరిధిలో సిద్దిపేట జిల్లా, చేర్యాల మండలం, ముస్త్యాల గ్రామం మరియు జిపిలో గల 150.12 చ.గ.లు లేదా 125.50 చ.మీ.లు విస్తీర్ణము 451 చ.అ.ల ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసితో ఇ.నెం. 8-26 (అసెస్‌మెంట్ నెం. 321335300822) గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: కుందారం అంబదాస్ ఇల్లు, దక్షిణం: గ్రామ పంచాయతీ రోడ్డు, తూర్పు: కీసరి అయిలయ్య ఇల్లు, పడమర: ఎలికట్టే నర్సిములు ఇల్లు. | 14.07.2025 రూ. 12,74,859.62 (రూపాయలు పన్నెండు లక్షల డెబ్బై నాలుగు వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది మరియు పైసలు అరవై రెండు మాత్రమే) | 07.10.2025 |
| 3 | **Lan: LNKMM01022-230006528** 1) శ్రీ కొంపెల్లి ప్రసాద్, తండ్రి శ్రీ వెంకటయ్య కొంపెల్లి, 2) శ్రీ కొంపెల్లి ప్రసాద్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, 3) శ్రీమతి కొంపెల్లి శిరీష, భర్త శ్రీ కొంపెల్లి ప్రసాద్ | ఖమ్మం జిల్లా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, పాకబండ బజార్‌లో గల 61 చ.గ.ల విస్తీర్ణము గల 247 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ బిల్టప్ ఏరియాతో డోర్ నెం. 5-3-351 గల నివాస ఇల్లు యావత్తు. సరిహద్దులు: తూర్పు: అనసూయమ్మ ఇల్లు (5-3-373), పడమర: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, ఉత్తరం: బి. దశరథ్ ఇల్లు (5-3-174), దక్షిణం: బి. శ్రీనివాస్ ఇల్లు (5-3-352). | 14.07.2025 రూ. 9,00,138.92 (రూపాయలు తొమ్మిది లక్షల నూట ముప్పై ఎనిమిది మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 07.10.2025 |
| 4 | **Lan: LXKOM02924-250014265** 1) శ్రీ షేక్ రెహమాన్, తండ్రి శ్రీ షేక్ అబ్దుల్లా, 2. శ్రీమతి సబియా బేగం, భర్త శ్రీ షేక్ రెహమాన్, 3. శ్రీమతి సబియా బేగం, భర్త శ్రీ షేక్ రెహమాన్ | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి, రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి గ్రామంలో గల 50 చ.గ.లు లేదా 41.8 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణము 200 చ.అ.లు (ఎసిసి) బిల్టప్ ఏరియాతో ఇ.నెం. 8-14-98/1/2 (పిటిఐఎన్ నెం. 1110844019) ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారు, దక్షిణం: పొరుగువారి ప్లాట్, తూర్పు: 20' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారు. | 31.07.2025 రూ. 19,81,171.62 (రూపాయలు పంతొమ్మిది లక్షల ఎనభై ఒక్క వేల నూట డెబ్బై ఒకటి మరియు పైసలు అరవై రెండు మాత్రమే) | 07.10.2025 |
| 5 | **Lan: LNWRG03922-230005310 & LNWRG02822-230005643** 1) శ్రీమతి శ్రీలత నెమిళ్ల, భర్త శ్రీ సృజన్ కుమార్ నెమిళ్ల, 2) శ్రీ సృజన్ కుమార్ నెమిళ్ల, తండ్రి శ్రీ ఎన్. దయాకర్, 3) శ్రీ సృజన్ కుమార్ నెమిళ్ల, తండ్రి శ్రీ నెమిళ్ల దయాకర్, O/O మెస్సర్స్ శ్రీ మొబైల్స్, 4) శ్రీ నెమిళ్ల దయాకర్, తండ్రి శ్రీ స్వామి | షెడ్యూల్-ఎ: **స్థిరాస్తుల వివరణ:** సబ్ రిజిస్ట్రార్ వరంగల్ ఫోర్ట్, వరంగల్ సిటీ మరియు జిల్లా, వరంగల్ ఫోర్ట్ రెవెన్యూ గ్రామం, పుప్పాలగుట్ట శివనగర్‌లో గల 118 చ.గ.ల విస్తీర్ణము, ఇ.నెం. 16-11-10 గల ఖాళీ స్థలంతో ఇల్లు యావత్తు. సరిహద్దులు: తూర్పు: ఎస్. ఎలియా ఇల్లు, పడమర: ఇతరుల ఇల్లు మరియు ఎన్. దయాకర్ ఇల్లు, ఇ.నెం. 16-11-10 (భాగము), ఉత్తరం: 5' మున్సిపల్ లేన్, దక్షిణం: ఇతరుల ఖాళీస్థలం. షెడ్యూల్-బి: **స్థిరాస్తుల వివరణ:** సబ్ రిజిస్ట్రార్ వరంగల్ ఫోర్ట్, వరంగల్ సిటీ మరియు జిల్లా, వరంగల్ ఫోర్ట్ రెవెన్యూ గ్రామం, పుప్పాలగుట్ట శివనగర్‌లో గల 102 చ.గ.ల విస్తీర్ణము, సర్వే నెం. 339లో ఇ.నెం. 16-11-10/1 (కొత్త) (పాత ఇ.నెం. 16-11-10 భాగము) గల ఖాళీ స్థలంతో ఇల్లు యావత్తు. సరిహద్దులు: తూర్పు: దాత ఇ.నెం. 16-11-10లోని మిగిలిన భాగము, పడమర: 20' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇ.నెం. 16-11-9, దక్షిణం: 20' వెడల్పు రోడ్డు. | 14.07.2025 రూ. 14,35,079.74 (రూపాయలు పధ్నాలుగు లక్షల ముప్పై ఐదు వేల డెబ్బై తొమ్మిది మరియు పైసలు డెబ్బై నాలుగు మాత్రమే) | 07.10.2025 |
| 6 | **Lan: LNNZB03923-240010340** 1) శ్రీనివాస్ శీలమంతుల, తండ్రి నందీష్ శీలమంతుల 2) శ్రీమతి భవ్య శీలమంతుల, భర్త శ్రీ శ్రీనివాస్ శీలమంతుల, 3) శ్రీ శ్రీనివాస్ శీలమంతుల, తండ్రి నందీష్ శీలమంతుల | రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా బోధన్, సత్యనారాయణపురం గ్రామ పంచాయతీ పరిధిలోపల నిజామాబాద్ జిల్లా, వర్ని మండలం, సత్యనారాయణపురం గ్రామంలోని కోటయ్య క్యాంప్ ఏరియాలో గల 366.22 చ.గ.లు లేదా 3295.95 చ.అ.ల మొత్తం ప్లాట్ విస్తీర్ణము 832.75 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియాతో ప్రస్తుత ఆర్‌సిసి రూఫ్ ఇల్లు 7-40/1 (అసెస్‌మెంట్ నెం. 1182తో) (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2483/2021 తేది: 24.02.2021 ఎస్ఆర్ఓ బోధన్ విషయముకు లోబడి). సరిహద్దులు: ఉత్తరం: డ్రైనేజ్, దక్షిణం: గ్రామపంచాయతీ రోడ్డు, తూర్పు: రాఘవులు ఖాళీప్లాట్, పడమర: రామారావు & వెంకటలక్ష్మీ ఇల్లు. | 30.07.2025 రూ. 11,08,319.92 (రూపాయలు పదకొండు లక్షల ఎనిమిది వేల మూడు వందల పంతొమ్మిది మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 07.10.2025 |

ప్రదేశం: నల్గొండ, సిద్దిపేట, ఖమ్మం, రంగారెడ్డి, వరంగల్ నిజామాబాద్, తెలంగాణ
తేది: 07.10.2025

సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున



ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING

**ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ ఆఫీస్:** ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వీరవల్, గుజరాత్-362266,

**కార్పొరేట్ కార్యాలయం:** 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లాన్ కాంప్లెక్స్, హబ్ మాల్ దగ్గర, గోరేగావ్ (ఈస్ట్), ముంబయి-400 063, మహారాష్ట్ర.

**ఇ.-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడుతు స్థిరాస్తి అమ్మకము కొరకు 30 రోజుల వేలం అమ్మకపు ప్రకటన.

**ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్** మరియు **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్** మధ్య విలీనం కారణంగా, **11.03.2024** నాటి అమాల్గమేషన్ పథకం ప్రకారం, నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ - అహ్మదాబాద్ **24.03.2025**న జారీ చేసిన ఉత్తర్వులో సరిగ్గా నమోదు చేయబడింది, తనఖా పెట్టబడిన ఆస్తికి సంబంధించి **ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్** ప్రారంభించిన అన్ని SARFAESI చర్యలు విలీనం చేయబడిన కంపెనీ అయిన **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్‌కు** బదిలీ చేయబడినవి.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల నుండి దిగువ తెలిపిన విధంగా బకాయిలు మరియు వాటిపై తదుపరి చార్జీలు వ్యయాలకు సంబంధించి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క సెక్యూర్డ్ రుణాలను రాబట్టుకొనుటకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI) **లోని** సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసును అనుసరిస్తూ దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్**/ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్‌కు** చెందిన బకాయిలు వసూలు కోసం దిగువ తెలిపిన ఆస్తి **"ఎక్కడ ఏలా ఉన్నదో అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదిక"**పై ఇ-వేలం నిర్వహించబడునని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

**ఇ-వేలం తేది మరియు సమయం: 12.11.2025న ఉ॥ 11.00 గం॥ లనుండి మ॥ 1.00 గంట వరకు**
**కెవైసి మరియు బయానా (ఇఎండి) స్వీకరణకు ఆఖరి తేది.11.11.2025**

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహరుణగ్రహీల పేరు | ఆస్తులు/ సెక్యూర్డు ఆస్తుల వివరణ | రిజర్వు ధర (రూ.లలో) | బయాన (ఇఎండి) (రూ.లలో) పెంపుదల విలువ (రూ.లలో) | డిమాండ్ నోటీసు తేది & పూర్తి మొత్తం (రూ.లలో) |
|---|---|---|---|---|---|
| 1. | 1. మెస్సర్స్ ఉదయ్ యాడ్స్, దాని యజమాని ద్వారా శ్రీ రాజు యాదవ్ కుర్రే, 2. శ్రీ రాజు యాదవ్ కుర్రే (తండ్రి. మల్లయ్య కుర్రె), శ్రీమతి లావణ్య కుర్రె (తండ్రి. అపర్వతలు) Lan: ABHYDSTS000000710244 | **(ఆస్తి నెం.1):** హైదరాబాద్ జిల్లా, బోయిన్‌పల్లి లొకాలిటీ వద్ద రిజిస్ట్రేషన్ విత్ సబ్ రిజిస్ట్రార్ మారేడ్‌పల్లి క్రింద, హైదరాబాద్ జిల్లా, ముషీరాబాద్ మండలం, జమిస్తాన్‌పూర్ గ్రామం, న్యూ అశోక్‌నగర్ లొకాలిటీ వద్ద ఆవరణ నెం., హైదరాబాద్, సికింద్రాబాద్, పార్సిగుట్ట, న్యూ అశోక్‌నగర్, సర్వే నెం.11-3-591/27/సి లోని 31/8 లో 94.48 చ.గ.ల విస్తీర్ణం లోని భూమి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 11-3-591/52/ఎ, **దక్షిణం:** 11-3-591/27/సి, **తూర్పు:** రోడ్డు, **పడమర:** గార్డెన్, ఆస్తి యజమాని: శ్రీ కుర్రె రాజు యాదవ్ తండ్రి శ్రీ కె.మల్లయ్య. | రూ. 75,00,000/- (రూపాయలు డెబ్బై ఐదు లక్షలు మాత్రమే) | రూ. 7,50,000/- (రూపాయలు ఏడు లక్షల యాభై వేలు మాత్రమే) రూ.25,000/- (రూపాయలు ఇరవై ఐదు వేలు మాత్రమే) | తేది.09.05.2025 & 08.05.2025 నాటికి బకాయి ఉన్న మొత్తము రూ. 1,14,94,333.24 (రూపాయలు ఒక కోటి పద్నాలుగు లక్షల తొంభై నాలుగు వేల మూడు వందల ముప్పై మూడు మరియు పైసలు ఇరవై నాలుగు మాత్రమే) |
| | | **(ఆస్తి నెం.2):** తెలంగాణ రాష్ట్రం, సికింద్రాబాద్, షాన్‌బాగ్‌గూడ, జమిస్తాన్‌పూర్, న్యూ అశోక్‌నగర్ వద్ద 107.16 చ.గ.లు లేదా 90.08 చ.మీ.ల విస్తీర్ణం, 31/8 లోని భూమిలో ప్లాట్‌పై మున్సిపల్ నెం.11-3-591/52/ఎ (పిటిఐ నెం.1181107619) గల నివాసిత ఇంటి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఇం.నెం.11-3-591/52, **దక్షిణం:** ఇం.నెం.11-3-591/27/సి, **తూర్పు:** 15' అడుగుల సబ్ రోడ్డు, **పడమర:** పొరుగువారి ఇల్లు, ఆస్తి యజమాని: శ్రీమతి కుర్రె లావణ్య భర్త శ్రీ కుర్రె రాజు యాదవ్. | రూ. 89,00,000/- (రూపాయలు ఎనభై తొమ్మిది లక్షలు మాత్రమే) | రూ. 8,90,000/- (రూపాయలు ఎనిమిది లక్షల తొంభై వేలు మాత్రమే) రూ.25,000/- (రూపాయలు ఇరవై ఐదు వేలు మాత్రమే) | |

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్**/ సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా **https://abfl.adityabirlacapital.com/Pages/Individual/Properties-for-Auction-under-SARFAESI-Act.aspx or https://BidDeal.in** లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయవలెను. సంప్రదించవలసిన నెంబర్లు: **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్,** అధీకృత అధికారి - **1. అపూర్వ దంతి (9930909725), 2. శ్రీకాంత్ ఎస్ (98840 02027), 3. రాజేశ్ ఎన్ (9600058038), 4. కోమల్ పాటిల్ (9867895795), 5. జహిరుల్ లస్కర్ (9706003075).**

ప్రదేశం: హైదరాబాద్/ సికింద్రాబాద్, తెలంగాణ
తేది: 10.10.2025

సం/- అధీకృత అధికారి, ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ Union Bank of India

కొత్తకోట బ్రాంచ్ (SOL ID: 03341) - మహబూబ్‌నగర్ రీజియన్,
ఫోన్ నెం. 90003 51153,
ఇ-మెయిల్ ఐడి: ubin0803341@unionbankofindia.Bank

Ref: 03341/SARFAESIA/POSSESSION NOTICE/35320687/2025-26 DATE: 04.10.2025

**స్వాధీనత ప్రకటన**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))
(స్థిరాస్తి కొరకు)

[illegible]

తేది: 04.10.2025
ప్రదేశం: కొత్తకోట
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కొత్తకోట బ్రాంచ్ (SOL ID: 03341)

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE, COURT AT: KHUSAIGUDA, MEDCHAL MALKAJGIRI

O.S. No. 724 of 2025

BETWEEN:

1.Modali SugunaW/o: Pillutla Anand, Age: 75 yrs R/o: 5-12-138/1, Mangapuram, HB Colony, Moulaali, Secunderabad, Medchal Malkajgiri, Telangana- 500040.
2.Modali SreedharS/o: Modali Surya Prakasham, Age: 73 R/o: 12-75/1 Plot No: 160, Mangapuram,HB Colony, Moulaali, Secunderabad Medchal Malkajgiri, Telangana- 500040.
3. Tadepalli Hymavathi,W/o: T. Venkata Rama Subrahmanya Sastry,Age:70 R/O:1-8-522 Flat No:402 M VK Residency, Chikkadpally, VTC: Musheerabad, Hyderabad, Telangana- 500020.
4.Modali Usha W/o: Krishna Mohan AkellaAge: 68 R/O:1-3-183/40/117, Taj Residency,Flat No-101 Gandhi Nagar, Hyderabad, Telangana 500080.
5.Modali Venkata RameshS/o: Modali Surya Prakasham,Age:65 R/o. H/No: 3-5-146/1, Plot No 94Road No 5-J Krishnanagar Colony,Moulali Secunderabad, Medchal Malkajgiri Hyderabad-500040 ....... Plaintiffs

AND

1. The Tahsildar, Malkajgiri, Telangana -500004
2. All concerned ........... Defendants

It is hereby informed to all concerned and general public that the above named Plaintiffs filed the above OS No. 724 of 2025, against you/All concerned, on the file of HON'BLE II Addl Junior civil judge at Khusiaguda for declaration of legal status and the same is posted to 03-11-2025 for your appearance at 10:30 AM Before Hon'ble II Addl Junior Civil Judge Court at Khusiaguda either in person or through your duly instructed advocate in case of any claim or objections on 03-11-2025 failing which the matter will be decided on merits. Hence this Public Notice

(BY ORDER OF THE HONOURABLE II ADDL JUNIOR CIVIL JUDGE KHUSAIGUDA, MEDCHAL MALKAJGIRI.)

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-VIII ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR

M.V.O.P.NO.390 OF 2025

BETWEEN:
MANGALI SUBHADRAMMA
And others ....PETITIONERS
AND
MYAKALA RAMESH
And others ....RESPONDENTS

To
R-1
MYAKALA RAMESH,
S/o Myakala Laxmaiah, Aged about 28 years, Occ: Driver, R/o H.No.2-24/5/1, Bandapall Laxminarayana Nagar, Uppal, Town and Mandal Medchal-Malkajgiri District (Owner of Tata Ace bearing No.TS 08 UG 5921)

NOTICE

The Petitioner herein had filed the above petition for compensation under Section 166 of the M.V.Act 1989 and Rule 475/1B of A.P.M.V.Rules, 1989, against the Respondents which includes you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above OP and the matter is posted to 14.11.2025 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
G.RATHNAM REDDY,
Advocate,
# 11-6-227, Pochamma Bagh,
Beside GHMC Office, Saroornagar,
Ranga Reddy District,
Cell No.9912658614

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా
NAGARAM
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
09.01.2026 నుండి మార్చబడు
తుంది. నూతన చిరునామా క్రింద
ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Ground Floor, H NO:-5-70, Nagaram,
Beside Red Bucket, Nagaram,
Medchal Malkajgiri District, Hyderabad,
Telangana State, Pin – 500083.
Phone No - 09188903653,
09567261880.
Email id : mgnag2417@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే
దయచేసి 0484 4804074
కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు
మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

UNITY Small Finance Bank

**Unity Small Finance Bank Limited**
కార్పొరేట్ ఆఫీస్: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీన,
శాంతక్రజ్ (ఇ), ముంబయి-400098

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6)/ 9(1) క్రింద 30/15 రోజుల అమ్మకం గురించి ప్రజల కోసం బహిరంగ ప్రకటన**

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ సెంట్రమ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌తో అమలు చేయబడిన బిజినెస్ ట్రాన్స్‌ఫర్ అగ్రిమెంట్ తేది 26.10.2021 ప్రకారం దిగువ తెలిపిన రుణగ్రహీత యొక్క అసైనీ మరియు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా ఉన్నారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు బకాయిలను రాబట్టుకునేందుకు "ఆన్‌లైన్ ఇ-వేలం" ద్వారా దిగువ తెలిపిన ఆస్తిని విక్రయిస్తారని సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేస్తున్నాను. దిగువ తెలిపిన ఇతర నిబంధనలతో పాటుగా ఈ ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "అక్కడ ఏముందో అది" మరియు "ఎటువంటి బాధ్యత లేకుండా" పద్ధతి మీద ఖచ్చితంగా విక్రయించబడుతుంది.

| రుణగ్రహీతల పేరు/రుణం వివరాలు | రిజర్వు ధర / బయానా సొమ్ము ధరావత్తు/ వేలం తేది / ఇఎండి తేది | ఆస్తి వివరణ |
|---|---|---|
| రుణగ్రహీత పేర్లు: లక్ష్మి మిల్క్ డైరీ ఫామ్, అజ్మీర లక్ష్మి, అజ్మీర రాజేందర్, డిమాండ్ నోటీస్ తేది /మొత్తం: 14-06-2024/ రూ. 2089589/- | రిజర్వు ధర: రూ. 24,02,784/- బయానా డిపాజిట్: 2,40,278/- వేలం తేది: 24.10.2025, ఇఎండి తేది: 22.10.2025 | ఆస్తి వివరణ: సబ్ రిజిస్ట్రార్ నర్సంపేట పరిధిలో వరంగల్ రూరల్ జిల్లా, దుగ్గొండి మం॥, రాజ్యతాండ జి.పి వద్ద 709.24 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ఎసిసి, ఆర్‌సిసి రూఫ్, ప్లింత్ ఏరియా 323.00 చ॥అ॥లు మరియు 294.84 చ॥అ॥లు గల ఖాళీ స్థలం మరియు ఇంటి జి.పి.హెచ్. నెం. 2-42/1 గల స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: జి.పి. రోడ్డు, పడమర: అజ్మీర రాములు ఇల్లు, ఉత్తరం: అజ్మీర రాములు ఖాళీ స్థలం, దక్షిణం: బానోతు బాలు ఖాళీ స్థలం & హనుమాన్ దేవాలయం. |
| రుణగ్రహీత పేర్లు: ఎస్ఎస్ యార్న్స్, పరిపల్లి అనిల్‌కుమార్, పరుపల్లి రాజయ్య, పరుపల్లి శోభ, డిమాండ్ నోటీస్ తేది /మొత్తం: 08-08-2023/ రూ. 2137368.62 | రిజర్వు ధర: రూ. 21,54,340/- బయానా డిపాజిట్: 2,15,434/- వేలం తేది: 24.10.2025, ఇఎండి తేది: 22.10.2025 | ఆస్తి వివరణ: తెలంగాణ, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట మం॥, లింగారెడ్డి గ్రామ పంచాయతీ, సిద్దిపేట గ్రా॥ వద్ద 270 చ॥గ॥లు లేదా 225.74 చ॥మీ॥ల భూమి విస్తీర్ణము మరియు 684.16 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 287.00 చ॥అ॥ల ఎసిసి షీట్ గల భూమి & భవనము నెం. 3-32 గల స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (సేల్ డీడ్ ప్రకారం): తూర్పు: పోచంగారి రాజశేకర్ ఖాళీ స్థలం, పడమర: వంగ లింగారెడ్డి ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: వంగ లింగారెడ్డి ఖాళీ స్థలం. |
| రుణగ్రహీత పేర్లు: ఎస్ఎస్ ఇమిటేషన్స్, ఖైరున్నీసా, మొహమ్మద్ ఇర్ఫాన్, డిమాండ్ నోటీస్ తేది /మొత్తం: 13-09-2023/ రూ. 2919081.9 | రిజర్వు ధర: రూ. 24,66,900/- బయానా డిపాజిట్: 2,46,690/- వేలం తేది: 24.10.2025, ఇఎండి తేది: 22.10.2025 | ఆస్తి వివరణ: తెలంగాణ, హైదరాబాద్, వట్టేపల్లి, ఫాతిమా నగర్ వద్ద 66.66 చ॥గ॥లు లేదా 57.73 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 59 భాగములోని ఇంటి మున్సిపల్ నెం. 19-3-294/ఎ/10/67/ఎ (పిటిఐఎన్ నెం. 1101901374) యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 58, ఉత్తరం: సయ్యద్ నజీర్ ప్లాట్ నెం. 59 భాగము, దక్షిణం: ఖాజా మొయినుద్దీన్ ప్లాట్ నెం. 59 భాగము. |
| రుణగ్రహీత పేర్లు: ఎస్ఎస్ఎస్ కంప్యూటర్స్ సర్వీస్ పాయింట్ 1. సాయి టెక్నాలజీస్, 2. బల్లికొండ సతీష్, 3. బల్లికొండ సంధ్య, డిమాండ్ నోటీస్ తేది /మొత్తం: 21-05-2024/ రూ. 2763018/- | రిజర్వు ధర: రూ. 29,85,984/- బయానా డిపాజిట్: 2,98,598/- వేలం తేది: 24.10.2025, ఇఎండి తేది: 22.10.2025 | ఆస్తి వివరణ: జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (ఆర్.ఓ) మరియు జిల్లా రిజిస్ట్రార్ వరంగల్ రిజిస్ట్రేషన్ అధికార పరిధి మరియు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మరియు ప్రస్తుతం హన్మకొండ జిల్లా, వరంగల్ జిల్లా, హంటర్ రోడ్, సంతోషిమాత కాలనీ, హంటర్ రోడ్, సంతోషిమాత కాలనీ వద్ద ఉర్సు గ్రా॥లోని సర్వే నెం. 661 లో 100.00 చ॥గ॥లు లేదా 83.61 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ స్థలంలోని ప్లాట్ నెం. 14 మరియు 12/బి (భాగము)లోని మొదటి అంతస్తులో గల జిడబ్ల్యుఎంసి ఇంటి నెం. 12/08/236/4/1 గల స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు మరియు ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం. |
| రుణగ్రహీత పేరు: సిరి లేడీస్ టైలర్స్, చుక్క పెదయాదయ్య, చుక్క పెద్ద అండాలు, డిమాండ్ నోటీస్ తేది /మొత్తం: 18-07-2024/ రూ. 12,49,229/- | ఆస్తి కొరకు రిజర్వు ధర: రూ. 19,55,907/- ఆస్తి కొరకు బయానా డిపాజిట్: 1,95,590/- వేలం తేది: 24.10.2025, ఇఎండి తేది: 22.10.2025 | ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా చౌటుప్పల్, జెడ్.పి. యాదాద్రి భువనగిరి, ఎం.పి. చౌటుప్పల్, చౌటుప్పల్ మున్సిపాలిటీ క్రింద, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మం॥, లక్కారం గ్రా॥ వద్ద గ్రామ కంఠం ఏరియా, మొత్తం 207.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 173.06 చ॥మీ॥లు (బిల్టప్ ఏరియా మరియు ఖాళీ స్థలంతో కలుపుకొని) గల ఇటుక గోడలతో నిర్మించబడిన ఎసిసి రూఫ్ బిల్టప్ ఏరియా 684.00 చ॥అ॥లు మరియు 36.00 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్ ఇంటి నెం. 1-126, అసెస్‌మెంట్ నెం. 1256200130 గల స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: అర్ర భుజంగం ఇల్లు తరువాత 3' లేన్, దక్షిణం: గైర మారయ్య ఇల్లు తరువాత 3' లేన్, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: 12'-0" వెడల్పు రోడ్డు. |
| రుణగ్రహీత పేర్లు: ఫైవేస్ ట్రావెల్ ఏజెన్సీ, ఇబాద్ అహ్మద్, 3. నిద ఫిర్దోస్, డిమాండ్ నోటీస్ తేది /మొత్తం: 05-02-2024/ రూ. 25,95,175.68 | రిజర్వు ధర: రూ. 25,00,000/- బయానా డిపాజిట్: 2,50,000/- వేలం తేది: 24.10.2025, ఇఎండి తేది: 22.10.2025 | ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, టోలిచౌకి, బృందావన్ కాలనీ దగ్గర, హలీంషా కాలనీ వద్ద 182.00 చ॥గ॥లలో 12 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగి "షా రెసిడెన్సీ అను భవనములో గల 812 చ॥అ॥ల సూపర్ ప్లింత్ బిల్టప్ ఏరియా, ప్లాన్‌లో చూపిన విధంగా కామన్ ఏరియాలతో మొదటి అంతస్తులోని ప్లాట్ నెం. 102 గల మున్సిపల్ నెం. 9-4-97/18 యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఫ్లాట్ నెం. 101, తూర్పు: పొరుగువారి ఇల్లు, పడమర: ఖాళీ ప్రదేశం/రోడ్డు. |
| రుణగ్రహీత పేర్లు: కెఎస్ఆర్ ట్రేడర్స్, కె రవికాంత్, కె. రాణి, రుణ ఖాతా నెం. CFSLHYDLOAN000005001130, USFBHYD-LOAN000005003562 డిమాండ్ నోటీస్ తేది /మొత్తం: 21-05-2024/ రూ. 7171555/- | రిజర్వు ధర: రూ. 68,93,400/- బయానా డిపాజిట్: 6,89,340/- వేలం తేది: 24.10.2025, ఇఎండి తేది: 22.10.2025 | ఆస్తి వివరణ: ఆస్తి నెం. 1: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్-500018, సనత్ నగర్, సిజెక్ కాలనీ, 12600 చ॥గ॥లలో 39 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన వాసవి ఇంద్రప్రస్థా నందు 966 చ॥అ॥లు, సుమారు ఏరియా 100 చ॥అ॥లు, కామన్ ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని ఫ్లాట్ ఆవరణ యూనిట్ నెం. జి-1, గ్రౌండ్ ఫ్లోర్ గల మున్సిపల్ నెం. 7-2-1813/5/ఎ/1 గల స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: యూనిట్ నెం. జి.2, దక్షిణం: లిఫ్ట్ మరియు స్టెయిర్‌కేస్, తూర్పు: కామన్ ప్యాసేజ్, పడమర: ఖాళీ ప్రదేశం. ఆస్తి నెం. 2: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్-500018, సనత్ నగర్, సిజెక్ కాలనీ, 12600 చ॥గ॥లలో 39 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన వాసవి ఇంద్రప్రస్థా నందు 1086 చ॥అ॥లు, సుమారు ఏరియా 100 చ॥అ॥లు, కామన్ ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని ఫ్లాట్ ఆవరణ యూనిట్ నెం. జి-2, గ్రౌండ్ ఫ్లోర్ గల ఫ్లాట్ మున్సిపల్ నెం. 7-2-1813/5/ఎ/1 గల స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: యూనిట్ నెం. జి-1, తూర్పు: కామన్ ప్యాసేజ్, పడమర: ఖాళీ ప్రదేశం. |
| రుణగ్రహీత పేర్లు: శ్రీ వెంకటేశ్వర జూతె బ్యాగ్స్, మామిళ్ళ పవన్ కుమార్, మామిళ్ళ నాగ రంజని, రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005014012 డిమాండ్ నోటీస్ తేది /మొత్తం: 09-12-2024/ రూ. 10334101.42 | ఆస్తి నెం. 1 కొరకు రిజర్వు ధర: రూ. 60,02,000/- బయానా డిపాజిట్: 6,00,200/- ఆస్తి నెం. 2 కొరకు (ఖాళీ ప్లాటు) రిజర్వు ధర: రూ. 86,69,268/- బయానా డిపాజిట్: 8,66,926/- వేలం తేది: 24.10.2025, ఇఎండి తేది: 22.10.2025 | ఆస్తి వివరణ: ఆస్తి నెం. 1: మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మం॥, దమ్మాయిగూడ గ్రా॥ మరియు మున్సిపాలిటీ వద్ద సర్వే నెం. 450 భాగములో 423.5 చ॥గ॥లు లేదా 354.04 చ॥మీ॥ల విస్తీర్ణములో ఎ.సి.సి. షీట్స్‌లో 2700.0 చ॥అ॥ల బిల్టప్ ఏరియా గల ఇంటి నెం. 1-898/1 (పిటిఐఎన్ నెం. 1226209971) యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: సర్వే నెం. 450, దక్షిణం: సర్వే నెం. 450, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: సర్వే నెం. 450, పైన పేర్కొన్న రోజు, నెల మరియు సంవత్సరంలో మొదటి పార్టీ/విడుదలదారుడు ఈ దస్తావేజుపై స్వేచ్ఛా సంకల్పం మరియు సమ్మతితో సంతకాలు చేసిన చోట సాక్షి. ఆస్తి నెం. 2 యొక్క వివరణ (ఖాళీ ప్లాటు): మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మం॥, దమ్మాయిగూడ గ్రా॥ మరియు మున్సిపాలిటీ వద్ద సర్వే నెం. 450లో 423.5 చ॥గ॥లు లేదా 354.04 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఖాళీ భూమి యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: సర్వే నెం. 450, తూర్పు: పొరుగువారి భూమి, పడమర: 30' వెడల్పు రోడ్డు. |
| రుణగ్రహీత పేరు: 1. అన్సారి ట్రేడర్స్, 2. టి ఎండి ఖాసిం, 3. ఫర్హాన బేగం, రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005015170 డిమాండ్ నోటీస్ తేది /మొత్తం: 06-01-2025/ రూ. 5219763.1 | రిజర్వు ధర: రూ. 60,54,000/- ఆస్తి కొరకు బయానా డిపాజిట్: 6,05,400/- వేలం తేది: 24.10.2025, ఇఎండి తేది: 22.10.2025 | ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా పటాన్‌చెరు, జి.పి పాటి ఘనాపూర్ క్రింద, సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మం॥, పాటి ఘనాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 223, 224 మరియు 225 లలో 267 చ॥గ॥లు లేదా 223.2 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న ఖాళీ ప్లాట్ నెం. 117 యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: పొరుగువారి ఖాళీ భూమి, పడమర: ప్లాట్ నెంలు. 119 & 120, ఉత్తరం: పొరుగువారి ఖాళీ భూమి, దక్షిణం: 25' వెడల్పు ప్రో రోడ్డు. |
| రుణగ్రహీత పేర్లు: సవిత ట్రేడర్స్, యోగేష్ కుమార్ చందక్, 3. ప్రభావతి చందక్, 4. అయుర్వృవ ఆర్గానిక్స్ ఎల్ఎల్‌పి, 5. ప్రీతి చందక్, 6 పూజ బజాజ్, 7. గోపాల్ చందక్, డిమాండ్ నోటీస్ తేది /మొత్తం: 05-02-2024/ రూ. 16920866.99 | రిజర్వు ధర: రూ. 1,26,00,000/- బయానా డిపాజిట్: 12,60,000/- వేలం తేది: 24.10.2025, ఇఎండి తేది: 22.10.2025 | ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, గండిపేట్ మం॥, ఇప్పుడు బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ క్రింద, గంధంగూడ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 4 & 5 లలో మొత్తం 312.00 చ॥గ॥లు దానికి సమానమైన 260.8 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెంలు. 10 & 12 లలో మొత్తం ప్లింత్ ఏరియా 3870 చ॥అ॥లు (ఆర్‌సిసి) గల ఇంటి నెం. 2-10/12 (పిటిఐ నెం. 1260511956) ఆస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ప్లాట్ నెం. 6 & 7, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: పొరుగువారి భూమి, పడమర: 20'-0' వెడల్పు రోడ్డు. |
| రుణగ్రహీత పేరు: సునీత ట్రేడర్స్, సిద్దం సఫర్వేశ్వర్ రెడ్డి, సిద్దం సునీత, డిమాండ్ నోటీస్ తేది /మొత్తం: 11-12-2023/ రూ. 18404098.11 | ఆస్తి నెం. 1 కొరకు రిజర్వు ధర: రూ. 81,24,030/- ఆస్తి నెం. 2 కొరకు రిజర్వు ధర: రూ. 54,48,960/- ఆస్తి నెం. 1 కొరకు బయానా డిపాజిట్: 8,12,103/- ఆస్తి నెం. 2 కొరకు బయానా డిపాజిట్: 5,44,896/- వేలం తేది: 24.10.2025, ఇఎండి తేది: 22.10.2025 | ఆస్తి వివరణ: ఆస్తి 1: రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా ఎల్ బి నగర్, ఎల్.బి. నగర్ సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మం॥, కర్మన్‌ఘాట్ గ్రా॥, శక్తినగర్ వద్ద "స్మార్ట్ సిటీ"గా పిలువబడుతూ, బ్లాక్ నెం. 2, వార్డు నెం. 8, సర్వే నెం. 57 (భాగము)లో మొత్తం 11,922 చ॥గ॥ల భూమి విస్తీర్ణములో 59.94 చ॥గ॥లు లేదా 50.11 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగి 1665 చ॥అ॥లు (కామన్ ఏరియాలు కలుపుకొని) మరియు 200 చ॥అ॥ల 2 కార్ పార్కింగ్ గల బి-బ్లాక్‌లోని 4వ అంతస్తులో సగం పూర్తైన నివాస ఫ్లాట్ నెం. బి-401 స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (సేల్ డీడ్ ప్రకారం): ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: లిఫ్ట్ మరియు 6'6" వెడల్పు కారిడార్, ఆస్తి 2: సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము ఎల్ బి నగర్, తెలంగాణ రాష్ట్రం, జిహెచ్ఎంసి ఎల్.బి. నగర్ సర్కిల్ క్రింద, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మం॥, కర్మన్‌ఘాట్ గ్రా॥, హస్తినాపురం నార్త్, బ్లాక్ నెం. 7, వార్డు నెం. 8 వద్ద సర్వే నెం. 58/1/కె (పాత సర్వే నెం. 58/భాగము)లో 133.5 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 11.62 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 240 ఉత్తర భాగములో గల స్థిరాస్తి భూమి యావదాస్తి. సరిహద్దులు (సేల్ డీడ్ ప్రకారం): ఉత్తరం: ప్లాట్ నెం. 241, దక్షిణం: ప్లాట్ నెం. 240 దక్షిణ భాగము, తూర్పు: పార్క్, పడమర: 40' వెడల్పు రోడ్డు. |

ఈ నోటీసు SARFAESI చట్టం మరియు దాని క్రింద రూపొందించిన నియమాల ప్రకారం రుణగ్రహీత/హామీదారులు/ తనఖాదారులకు 30 రోజులు/15 రోజుల నోటీసును చట్టబద్ధంగా అమలు చేస్తుంది.

ప్రదేశం: తెలంగాణ, తేది: 10.10.2025
అధీకృత అధికారి - యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ తరపున

ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు: 1. ఆస్తి రిజర్వు ధర కన్నా తక్కువకు విక్రయించబడదు మరియు అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటార్‌గా యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌చే ధృవీకరణకు లోబడి ఉంటుంది. ఆస్తి ఖచ్చితంగా "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు "అక్కడ ఏముందో అది" మరియు "ఎటువంటి బాధ్యత లేని పద్ధతి" మీద విక్రయించబడుతుంది. 2. ఇ-వేలం వెబ్ పోర్టల్ www.auctionbazaar.com వద్ద బ్యాంక్ యొక్క సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ అర్క ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా "ఆన్‌లైన్"లో నిర్వహించబడుతుంది. 3. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మరియు ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం యొక్క సాధారణ షరతులు మరియు నిబంధనలు గల ఇ-వేలం టెండరు డాక్యుమెంట్లు www.auctionbazaar.com వద్ద లభిస్తాయి. 4. బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ ఐడి కలిగి ఉండవలెను (అన్ని సంబంధిత సమాచారము మరియు మెస్సర్స్ అర్క ఇమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ / Auctionbazaar.com ద్వారా ఐడి మరియు పాస్‌వర్డ్ కేటాయించుటకు ఆసక్తి గల బిడ్డర్ కొరకు ఇ-మెయిల్ ఐడి తప్పనిసరి) ఇ-మెయిల్ ద్వారా మాత్రమే తెలియజేయబడుతుంది. 5. ఆసక్తి గల అర్హత పొందిన బిడ్డర్లు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణను అర్క ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ (Auctionbazaar.com) 6-3-1090/1/1, 2వ అంతస్తు, పార్ట్ బి, ఉమా హైదరాబాద్ హౌస్ రాజ్‌భవన్ రోడ్డు, సోమాజిగూడ, హైదరాబాద్- 500082, తెలంగాణ, ఇండియా. వెబ్‌సైట్ www.auctionbazaar.com వద్ద పొందవచ్చును. హెల్ప్‌లైన్ నెం. +91-8370969696, +91- 9581498999, ఇ-మెయిల్ ఐడి: contact@auctionbazaar.com, support@auctionbazaar.com నుండి పొందవచ్చును. ఏదేని ఇంటర్నెట్ నెట్ వర్క్ ప్రాబ్లం / పవర్ ఫెయిలూర్ / ఏదేని ఇతర సాంకేతిక తప్పిదాలు/ వైఫల్యాలు మొదలైన వాటి కొరకు అధీకృత అధికారి / బ్యాంక్ లేదా మెస్సర్స్ అర్క ఇమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ (Auctionbazaar.com) వారు ఏవిధంగానూ బాధ్యులు కారు. అటువంటి క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొన దానికి ఆసక్తి గల బిడ్డర్ ఇ-వేలం కార్యక్రమంలో విజయవంతంగా పాల్గొనుట కొరకు తగినంతగా పవర్ బ్యాక్అప్ మొదలైన వాటితో సాంకేతికంగా తగిన విధంగా ఉండే విధంగా వారు సరిచూసుకోవలసినదిగా అభ్యర్థించడమైనది. 6. బయానా సొమ్ము ధరావత్తు (ఇఎండి)ను ఆర్‌టిజిఎస్/డిడి/ఎన్ఇఎఫ్‌టి ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కరెంట్ అకౌంట్ నెం. 026881300002122, బ్యాంక్ పేరు: యస్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్: కలానగర్, గ్రేటర్ ముంబయి, లబ్దిదారు పేరు: యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, ఐఎఫ్ఎస్‌సి కోడ్: YESB0000268కు చెల్లించాలి. చెక్ / డిమాండ్ డ్రాఫ్ట్ బయానా క్రింద అంగీకరించబడదని గమనించాలి. 7. రిజర్వు ధర కన్నా తక్కువకు మరియు / లేదా బయానాను మొత్తం లేకుండా ఉన్న బిడ్లు అంగీకరించబడవు. పాటదారులు తమ తదుపరి బిడ్ మొత్తాన్ని రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే) గుణకాలలో మెరుగుపర్చుకోవచ్చును. 8. కృతార్థుడైన పాటదారు డిక్లరేషన్ తరువాత వెంటనే బిడ్ మొత్తం / అమ్మకం మొత్తం / అమ్మకం మొత్తంలో 25% (ఇప్పటికే చెల్లించిన బయానాతో సహా) కృతార్థుడైన బిడ్డర్ చెల్లించాలి. కృతార్థుడైన పాటదారు డిక్లరేషన్ నుంచి 15 రోజులు లోగా బిడ్ మొత్తం / అమ్మకం మొత్తంలో మిగిలిన 75% మొత్తాన్ని వర్తించే టిడిఎస్‌కు లోబడి చెల్లించాలి. 9. కృతార్థుడైన పాటదారు పైన తెల్పిన విధంగా అమ్మకం ధరను చెల్లించడంలో విఫలమైతే బయానాతో సహా అన్ని డిపాజిట్లు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా స్వాధీనం చేసుకోబడుతుందని భావించాలి. అయితే, మిగిలిన 75% చెల్లింపు చేయడానికి తదుపరి సమంజసమైన కాలం పొడి అనుమతించబడుతుంది. అది అధీకృత అధికారి ఏకైక విచక్షణ మేరకు ఉంటుంది. 10. కృతార్థుడు కాని పాటదారుల బయానా మొత్తం ప్రక్రియ ప్రకారం ఇ-వేలం ముగిసిన తరువాత వడ్డీ లేకుండా తిరిగి ఇవ్వబడుతుంది. 11. అధీకృత అధికారి ఇచ్చిన వివరాలు అతను/ఆమె పరిజ్ఞానం, నమ్మకం మరియు రికార్డుల మేరకు తెలియజేయబడినవి. అధీకృత అధికారి ఎటువంటి తప్పులకు తప్పుడు స్టేట్‌మెంట్లకు లేదా వదిలివేయడం మొదలైన వాటికి బాధ్యత వహించదు. 12. ఈ దిగువ సంతకందారు అయిన అధీకృత అధికారికి ముందస్తు నోటీసు లేకుండా ఏ కారణం చూపకుండా ఏ బిడ్డు నైనా అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు లేదా అమ్మకాన్ని ముందు తేదీకి జరుపుటకు / వాయిదా వేయుటకు /రద్దు చేయుటకు లేదా అమ్మకం యొక్క ఏవేని నియమ నిబంధనలను మార్పు చేయుటకు సంపూర్ణ హక్కు మరియు విచక్షణ కలిగి ఉంటారు. 13. పాటదారులు ఆస్తిపై చార్జీలు / తాకట్టు రుణభారాలకు సంబంధించిన విచారణలను చేసుకుని టైటిల్, విస్తీర్ణం, ఆస్తి, నాణ్యత గురించి తమకు తాము తమ బిడ్ దాఖలుకు ముందు తమంత తాము సంతృప్తి పడాలి. ఆస్తిపై మరియు ఏ ఇతర వ్యవహారం మొదలైన వాటిపై ఛార్జీలు, తాకట్టు రుణభారాలకు సంబంధించి ఎటువంటి స్వభావం గల క్లెయిమైనా ఆన్‌లైన్ బిడ్ దాఖలు తరువాత అంగీకరించబడదు. 14. ఆస్తి అమ్మకంపై స్టాంప్‌డ్యూటీ / రిజిస్ట్రేషన్ ఫీజుతో సహా ఎటువంటి బకాయిలు / చెల్లించవలసిన మొత్తాలు, పన్నులు, ఛార్జీలు చట్టబద్ధమైనవే అయినా ఇతరత్రా అయినా సరే కొనుగోలుదారు మాత్రమే భరించాలి. 15. తదుపరి వివరాల కోసం పైన తెలిపిన చిరునామాలో గల యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారులయిన శ్రీ ప్రవీణ్ కుమార్ తుమ్మ (మొబైల్ నెం. 7893099999), శ్రీ అజయ్ కుమార్ పున్న (మొబైల్ నెం. 9908755477)లను సంప్రదించవచ్చును. 16. అమ్మకం సర్టిఫికెట్ అమ్మకం ప్రక్రియలు, పూర్తి అమ్మకం మొత్తాలు వసూలు అయిన తరువాత జారీ చేయబడుతుంది మరియు స్థిరాస్తి(లు) స్వాధీనత అధీకృత అధికారి ముందస్తు అపాయింట్‌మెంట్‌తో మరియు ధృవీకరణ తరువాత అమ్మకం సర్టిఫికెట్ (ఏదేని అవసరమైతే) రిజిస్ట్రేషన్‌తోపాటు 15 రోజుల తరువాత అందజేయబడుతుంది. తదుపరి కొనుగోలుదారు(లు) పేరున మాత్రమే అమ్మకం సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది. ఇతరుల పేరున జారీ చేయబడదు. 17. SARFAESI రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9 క్రింద చట్టబద్ధమైన అమ్మకం నోటీసు రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు ఇవ్వబడుతుంది మరియు అమ్మకం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, 2002 క్రింద నిర్ణయించిన నిబంధనలు / షరతులకు లోబడి ఉంటుంది. 18. వేలం ప్రకటనను బ్యాంక్ వెబ్‌సైట్ https://theunitybank.com/regulatory-disclosures.html లో చూడవచ్చును.

# బీసీ రిజర్వేషన్‌లపై ప్రభుత్వ లోపభూయిష్ట విధానాలతోనే హైకోర్ట్ స్టే

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 9 (నినాదం) :** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో జీ.వో.నెం.9 ను శాస్త్రీయ పద్ధతిలో కాకుండా తమకు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించడం వల్లే హైకోర్టు స్టే ఇవ్వాల్సి వచ్చిందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో ప్రభుత్వ విధానం శాస్త్రీయంగా లేదని బిఆర్ఎస్ పార్టీ తరపున అసెంబ్లీ వేదికగా మా నాయకులు, మేము ఎన్నోసార్లు ప్రభుత్వానికి హితవు పలికినా రేవంత్ సర్కార్ మాత్రం మా సలహాలను, సూచనలను పెడచెవిన పెట్టడం వల్లే నేడు హైకోర్టులో స్టే విధించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుతో పాటు అనేక హామీలను కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు కావస్తున్న బీసీ రిజర్వేషన్ల అమలు, వారికి ఇచ్చిన హామీల అమలులో తూతూ మంత్రంగా వ్యవహరిస్తూ చేతులు దులుపుకుంటున్నారే తప్పా హామీల అమలులో ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనిపించడం లేదని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్ళమని చెప్పిన రేవంత్ సర్కారే మాటతప్పి ఢిల్లీకి పోయి ధర్నాల పేరుతో నాటకాలు ఆడారన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వేదికగా చేయాల్సిన పోరాటాలను గల్లీలో చేస్తూ బీసీలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని తప్పుపట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్ అమలు విషయంలో అఖిల పక్షం సభ్యుల సూచనలను, సలహాలను పెడచెవిన పెట్టకుండా శాస్త్రీయబద్ధంగా రూపొందించాలి. లేకపోతే వెనుకబడిన వర్గాల తరపున పోరాడేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రకటనలో వివరించారు.

# చేగువేరా స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలి

**సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు**




**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 9 (నినాదం) :** చేగువేరా స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో గురువారం చేగువేరా 58వ వర్ధంతిని సిపిఐ పట్టణ కమిటీ కార్యదర్శి జె.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విజయరాములు మాట్లాడుతూ డాక్టర్ గా, మంత్రిగా, విప్లవకారుడిగా చేగువేరా పోరాటం చిరస్మరణీయమన్నారు. ప్రజా పోరాటంలో ఆయన ప్రాణాలు కోల్పోయిన ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారని, ఆయన స్ఫూర్తితో సిపిఐ నేతలు, కార్యకర్తలు, ప్రజలు పనిచేయాలన్నారు. చేగువేరాకు ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఇప్పటికీ ఉన్నారంటే ప్రజల కోసం ఆయన సాగించిన పోరాటం, చేసిన త్యాగాలే కారణమన్నారు. ఆస్ఫూర్తితో అందరం పని చేయాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్, సిపిఐ వనపర్తి పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వీనాథం, జిల్లా నేతలు జ్యోతి, రూప, సుప్రియ, అంజి, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీడీ సుకన్యకు నేషనల్ బెస్ట్ అవార్డు




**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 9 (నినాదం) :** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన పిడి సుకన్యకు నేషనల్ బెస్ట్ విబిఎస్ టీచర్ అవార్డు లభించింది. ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని ప్రఖ్యాత సంస్థ ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్, యునెస్కో సంయుక్తంగా ప్రతిష్టాత్మక నేషనల్ బెస్ట్ విబిఎస్ టీచర్ అవార్డును (2024-25) ప్రకటించింది. వనపర్తి ఎంబి ఒలివ చర్చి చైర్మన్ పిడి సుకన్య కు సంస్థ అధినేత గడ్డపాటి విజయరాజు గురువారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, వైస్ చైర్మన్ శంకర్ లుక్, తెలంగాణ స్టేట్ ఫుడ్ కమిషన్ మెంబర్ ఒరగంటి ఆనంద్, వైఎస్ విమలమ్మ లు హాజరయ్యారు.పిడి సుకన్య వనపర్తి పట్టణంలోని ఎంబి ఓలివ చర్చ్ కి చైర్మన్ గా, వనపర్తి మున్సిపాలిటీ లో కమ్యూనిటీ ఆర్గనైజర్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ విరామం లేకుండా చర్చి మినిస్ట్రీ, సామాజిక, ఆధ్యాత్మిక సేవలను గుర్తించి ఆమెకు ఈ అవార్డు బహుకరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ది నేషనల్ బెస్ట్ అవార్డు గ్రహీత సుకన్య ను పట్టణ ప్రముఖులు, పట్టణంలోని ఆయా చర్చీల పెద్దలు, ఎంబి ఓలీవ చర్చ్ సభ్యులు అభినందించారు.

# మోసం చేసిన కాంగ్రెస్‌ను స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్9 (నినాదం) :** ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ కోరారు. గురువారం పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి గ్రామంలో బాకీ కార్డులను బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వనం రాములు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అందరు ఐక్యతతో ఉండి ఎంపీటీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలని, పార్టీ బీ-ఫార్మ్ ఎవరికి ఇచ్చిన నిబద్ధత గల కార్యకర్తలుగా పని చేసి విజయం సాధించాలని, భేషజాలానికి పోకుండా పార్టీ జెండా ఎగరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు, రైతులకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు, విద్యార్థినిలకు,రైతు కూలీలకు, ఉపాధి కూలీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా బకాయి పడ్డ డబ్బుల బాకీ కార్డు చూయించి కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి, బిఆర్ఎస్ నాయకులు పెద్దింటి వెంకటేష్, సాయి, మధు, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్, రవి, వీరస్వామి, గోవిందు నాయుడు, రామచంద్రయ్య, గోపాల్, ఎల్లారెడ్డి, రామకృష్ణా రెడ్డి, బాలస్వామి, గిరి, మన్యం, హర్షవర్ధన్ రెడ్డి, కేశవ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, యాదగిరి, శ్రీకాంత్, విజయ్, నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మహేష్, నాగిరెడ్డి, లచ్చ వర్ధన్ రెడ్డి, చిన్న బుచ్చి రెడ్డి, కృష్ణ, వెంకటయ్య, బాలరాజ్, శేఖర్, భరత్, అంజి, మన్యం, సాయిలు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో యువత రాణించాలి

**మహేశ్వరం, అక్టోబర్ 9 (నినాదం) :** ఉద్యోగుల కోసం నిరీక్షించకుండ స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని రాణించాలని రెస్టారెంట్ మేనేజర్ డైరెక్టర్ మహమ్మద్ ఖాజా పాషా చౌదరి అండ్ సన్స్ అన్నారు, హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం కర్మన్ ఘాట్ పరిధిలోని సాంబయ్య టవర్ వద్ద ప్రధాన రహదారి పై నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యూషన్ రెస్టారెంట్ ను మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ ఖాజా చౌదరి అండ్ ఫ్యామిలీ, మహమ్మద్ అమీర్, మహమ్మద్ అదిల్, మొహమ్మద్ అఖిల్, మహమ్మద్ అబ్రార్, మహమ్మద్ అతిక్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఏ. కామేష్, భూపాల్ రెడ్డి నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు, అనంతరం నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ...నాణ్యమైన అన్ని రకాల ప్రత్యేకత ఉండాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ప్రత్యేక అన్ని రకాల తినే బండరాలు అందించాలన్నారు. పరిశుభ్రతమైన నాణ్యత గల జాగ్రత్త పాటించాలన్నారు. అభివృద్ధి చేందలంటే మారుతున్న కాలానుగుణంగా కష్టపడి పురోగతి చెంది వినియోగదారులకు మంచి సేవలు అందించినప్పుడే వినియగదారుల ఎల్లప్పుడూ మీ సేవ సౌకర్యాలు అందుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు బంధువులు మిత్రులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



### అక్టోబర్ 23లోపు మాన్యువల్ స్కావెంజర్స్‌పై
# అభ్యంతరాలు సమర్పించాలి
### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 9 (నినాదం):** జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్ సర్వేకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని అక్టోబర్ 23 సాయంత్రం 5గంటల లోపు సమర్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటలో తెలిపారు. సుప్రీం కోర్టు ఉత్తర్వులు,భారత ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి మాన్యువల్ స్కావెంజర్స్ రిహాబిలిటేషన్ చట్టం-2013 ప్రకారం జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్ సర్వే కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయి. జిల్లా స్థాయి అధికారులు నిర్వహించిన సర్వేలో ఖమ్మం జిల్లాలో ఎటువంటి మాన్యువల్ స్కావెంజర్స్ గుర్తించ లేదని తెలిపారు. అయితే దీనిపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అక్టోబర్ 23 సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయం, కలెక్టరేట్, రూమ్‌నం. S-34 వద్ద తెలియజేయాలని సూచించారు. నిర్దిష్ట గడువులోపల ఎటువంటి అభ్యంతరాలు రాకపోతే ఖమ్మం జిల్లాను మాన్యువల్ స్కావెంజర్స్ లేని జిల్లాగా ప్రకటిస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# హత్య కేసు ఛేదించిన పోలీసులు
### ముగ్గురు నిందితుల అరెస్ట్



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 9 (నినాదం):** ఖమ్మం జిల్లా కామెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దారుణహత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈకేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు. గురువారం ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. మృతుడు గట్ల వెంకటేశ్వర్లు అలియాస్ వెంకట్ (40) హైదరాబాదులో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ తరచుగా ఖమ్మంకి వచ్చేవాడు. సెప్టెంబర్ 22న అతను కనిపించకపోవడంతో అన్న కొండ యాదగిరి కామెపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు జరిపి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. అరెస్టైన నిందితులు పరిమి అశోక్ (36), ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం చిట్యాల గ్రామానికి చెందినవాడు, కొమ్ము నగ్మా (32), తిరుమలాయపాలెం మండలానికి చెందినది, పెంటి వెంకట కృష్ణయ్య (45), ఖమ్మం జిల్లా బాలపేటకు చెందినవాడు అశోక్ ఎం.ఫార్మసీ వరకు చదివి ప్రైవేట్ ఉద్యోగం చేసేవాడు ఆర్థిక ఇబ్బందులు, వ్యసనాల కారణంగా అప్పులు చేసి, వంగతోట వేయగా నష్టపోయాడు ఖమ్మంలోని క్యూర్ హాస్పిటల్‌లో పనిచేసే నగ్మాతో పరిచయం ఏర్పడి అది శారీరక సంబంధానికి దారి తీసింది అనంతరం మృతుడు వెంకట్‌తో పరిచయం ఏర్పడి అతని నుంచి డబ్బులు తీసుకునేవాడు ఆర్థిక ప్రయోజనాల కోసం ముగ్గురు కలిసి వెంకట్‌ను హత్య చేసి బంగారం నగదు లాక్కోవాలని కుట్ర పన్నారు. సెప్టెంబర్ 15న రాత్రి వెంకట్ అశోక్ ఇంట్లోకి వచ్చి నిద్రపోతున్న సమయంలో నగ్మాను బయట కాపలాగా ఉంచి అశోక్ కత్తితో వెంకట్ గొంతు కోసి హత్య చేశాడు ఆ తర్వాత శరీరాన్ని ముక్కలుగా చేసి కవర్లలో పెట్టి కరుణగిరి పరిసర ప్రాంతంలోని పొదలలో చెత్తలో పడేశాడు.
పోలీసులు నిందితుల వద్ద నుండి ట్రక్ (టీ జి 04 6573), 2.7 తులాల బంగారు గొలుసు,4మొబైల్ ఫోన్లు, రెండుకత్తులు, హత్యసమయంలో వాడిన దుస్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించిన సీఐ తిరుపతి రెడ్డి, ఎస్ఐ సాయి కుమార్, ఎస్ఐ బి. గోపి, కానిస్టేబుళ్లు సంపత్, ఆనంద్, అంజి, రాజేష్, ఉపేందర్, సైదా లను సీపీ అభినందించి రివార్డులు అందజేయనున్నట్లు ఏసీపీ తెలిపారు. సాంకేతిక ఆధారాలతో తక్కువ కాలంలోనే కేసును ఛేదించామని, భవిష్యత్తులో ఇలాంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు.

# 42% బీసీ రిజర్వేషన్ అంత బోగస్
### బీసీలపై కాంగ్రెస్ పార్టీ, రేవంత్ కపట ప్రేమ బట్టబయలు
### ఓడిపోతామనే సీఎం బీసీ డ్రామా
### మోసపూరిత జీఓతో అయోమయంలో బీసీలు
### లక్ష్మిదేవిపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంకొట్టి వెంకటేశ్వర్లు ఆగ్రహం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్9(నినాదం):** అమలు కాని హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిన నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ఘోరంగా ఓడిపోతామన్న ఇంటెలిజెన్స్ రిపోర్ట్ తో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్‌ను తెరమీదకు తెచ్చిందని లక్ష్మిదేవిపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చిట్టెం కొట్టి వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలపై చిత్తశుద్ధి లేదని, హైకోర్టు స్టే విధించడం ద్వారా మరోసారి నిరూపితం అయిందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరాబాదరాగా చెల్లని జీవో తెచ్చి తామేదో బీసీ సామాజికవర్గాన్ని ఉద్ధరిస్తున్నట్లు ప్రచారం చేసి చట్టం ముందు బోర్లా పడిందని, తెలంగాణ సమాజం ఎలక్షన్లు జరగవని ముందే ఊహించిందని, ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ నకిలీ జీవో ద్వారా ఎలక్షన్ నిర్వహిస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం ఇప్పటికే రెండు సంవత్సరాలు వృథా చేసిందని, కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే బీసీ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే డ్రామాలు ఆపి ప్రతిపక్ష పార్టీలతో పాటు బీసీ సంఘ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఎలక్షన్లు సజావుగా జరిగేలా ఆలోచన చేయాలని, రిజర్వేషన్ల పేరుతో బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే బిఆర్ఎస్ చూస్తూ పార్టీ ఊరుకోదని, ప్రజా కోర్టులో శిక్ష తప్పదని స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కాక తప్పదని హెచ్చరించారు.

# 26నుంచి తీర్థయాత్రలకు ప్రత్యేక రైలు
### ఐఆర్సీటీసీ టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పివి.వెంకటేష్




**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 9 (నినాదం):** తీర్థయాత్రలకు అక్టోబర్ 26 నుండి నవంబర్ 04 వరకు ప్రత్యేక రైలు భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్ అందుబాటులో ఉంటుందని ఐఆర్సీటీసీ టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పివి.వెంకటేష్ తెలిపారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన విలేకరలు సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ నుండి జనవరి వరకు దేశీయ ఎయిర్ ప్యాకేజ్ హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ తీర్థయాత్రలో భాగంగా దర్శించే ప్రదేశాలు ద్వారకాదీష్ మందిరము, నాగేశ్వర జ్యోతిర్లింగ మందిరం, బేట్ ద్వారక, సోమనాథ్ జ్యోతిర్లింగ మందిరం, సబర్మతి ఆశ్రమం. సూర్యదేవాలయం, రాణికి వావ్, స్టాచ్యూ ఆఫ్ యూనిటీ (సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం). సామాన్యులకు అందుబాటు ధరను నిర్ణయించామని తెలిపారు. రైలు, బస్సు, హెరిటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, మధ్యహ్నం,రాత్రి భోజనం, వాటర్ బాటిల్) టూర్ ఎస్కార్ట్ సేవలతో సందర్శనా స్థలాలు, ప్రయాణ బీమా ఉంటుందన్నారు. రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగాఉచితమని, ప్రతిరైలులో 639 మంది ప్రయాణికులు ఉంటారని తెలిపారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోఆర్డినేటర్లు అందుబాటులో ఉండి అన్ని సౌకార్యలు సమకురుస్తారన్నారు. కోచ్‌కి ఒక సెక్యూరిటీ గార్డ్, ప్రయాణ బీమా అలాగే రైలులో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని నిజామాబాద్ జిల్లా ప్రజలు ఉపయోగించు కోవాలని అన్నారు. అలాగే టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030 711, 9281030733,9281030749లకు సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరణలకు www.irctctourism.com వెబ్సైట్‌ని సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఐఆర్సీటీసీ-టూరిజం మార్కెటింగ్ఇంచార్జ్ నరేశ్‌బాబు ఓర్సు పాల్గొన్నారు.

# ప్రైవేట్ చిట్టీలు నడిపే వ్యక్తికి జైలు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్9(నినాదం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ప్రైవేటు చిట్టీలు నడిపి మోసం చేసిన వ్యక్తికి ఐదు సంవత్సరముల కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా కొత్తగూడెం బస్తి చెందిన ఎండి. నిజాముద్దీన్ స్థానికంగా గంగాభిషన్న బస్తీక చెందిన జక్కుల వెంకన్న తన కుటుంబంతో గత కొన్ని సంవత్సరంల నుండి నివాసం ఉన్నందున పరిచయాలు బాగా పెరిగినందున మనిషికి రూ.ఒక లక్ష, రూ .ఒకటిన్నర లక్ష విలువగల చిట్టిలు నిర్వహించాడు తనతో పాటు ఎల్.సుధ, పరపతి ,లక్ష్మణ్ రెడ్డి, పేరం నరేష్ , కోలా, సాల్మన్ రాజు, పరపతి వీరబాబు, మణమ్మ ,పెరుమాళ్ళు నాగేశ్వరరావు మరికొందరు మొత్తం 20 మంది కలిసి అతని వద్ద చిట్టీలు వేయించుకొని ఎటువంటి బాకీలు లేకుండా చెల్లించినప్పటికిని మొత్తం రూ.16, 41,000 చెల్లించకుండా మోసం చేసి పారిపోయాడని కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో 2017 నవంబర్ 25న అప్పటి ఎస్ ఐ. జి.తిరుపతికి దరఖాస్తు ఇచ్చారు. కేసు నమోదు చేసుకోగా అప్పటి ఇన్స్పెక్టర్ కే. కుమారస్వామి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు. కోర్టులో 22 మంది సాక్షుల విచారణ అనంతరం జక్కుల వెంకన్న పై నేరం ఋజువు కాగా సెక్షన్ 420 ఐ.పి.సి. ప్రకారం ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష , రూ.3వేల జరిమానా, సెక్షన్ 5 తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్,1999 ప్రకారం ఐదు సంవత్సరాల కఠిన కారగార శిక్ష మరియు రూ .3వేల జరిమానా మొత్తం 6000 జరిమానా చెల్లించాల్సిందిగా తీర్పు చెప్పారు. రెండు శిక్షలు ఏకకాలంలో అనుభవించ వలెనని తీర్పులో పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి నిర్వహించారు .కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్.ఐ. ఆర్. ప్రభాకర్, కోర్టు లైజాన్ ఆఫీసర్ నేరేడు వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి కె.వీరన్న లు సహకరించారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు
### స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు క్రిష్ణ ఆదిత్య... ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 9(నినాదం):** జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలనుసజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల పరిశీలకులు, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజలతో కలిసి సంబంధిత నోడల్ అధికారులతో గురువారం ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. ఎన్నికల పరిశీలకులుక్రిష్ణఆదిత్య మాట్లాడుతూ గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎక్కడైనా కోర్టు కేసులు నమోదు అయ్యాయా,రీపోల్ జరిగిందా వంటి అంశాలను పరిశీలించి రిపోర్టు అందించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ సంపూర్ణంగా అందించాలన్నారు. ప్రతి అధికారి ఎన్నికల నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ ప్రక్రియ పర్య వేక్షణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పోలింగ్‌ప్రక్రియ వెబ్ కాస్టింగ్ లేదా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించేలా చూడాలని అన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలాచూడాలన్నారు. బ్యాలెట్ పేపర్‌ముద్రణకు చర్యలు తీసుకోవాలని, అవి ఎట్టి పరిస్థితుల్లో బయటకు పోకుండా కట్టుది ట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్ బృందాలు మరింత విస్తృతంగా విధులు నిర్వహించాలన్నారు. సమీక్షలో కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మొదటివిడతలో 149 ఎంపిటిసి,10 జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ అధికంగా ఉంటుందని, అధికారులు నిబంధనల పట్ల అవగాహన లేనిపక్షంలో విధుల నిర్వహణ కఠినతరం అవుతుందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ హక్కులు, బాధ్యతలు సంపూర్ణంగా తెలిసి ఉండాలని,ప్రతిరూల్ పొజిషన్‌పై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన రిటర్నింగ్‌అధికారులు,పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బందికి2దఫాలుగా శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా అందించామని కలెక్టర్ తెలిపారు. ట్రైనింగ్‌కు హాజరుకాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశా మని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి మండలానికి ఒకటి చొప్పున మొత్తం 20 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు,15 స్టాటిక్ సర్వేసెస్ బృం దాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలి పారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 713 పోలింగ్ లొకేషన్స్‌లలో సీసీ కెమెరాలు,వెబ్ కాస్టింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను పూర్తి స్థాయిలో మానిటరింగ్ చేసేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు.
స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రం, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు అవకాశం ఉన్న భవనాలను పరిశీలించడం జరిగిందని, బ్యాలెట్ పేపర్ ను పకడ్బందీగా ముద్రణ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ప్రచార ఖర్చుల మానిటరింగ్ ప్ర క్రియ నిబంధనల ప్రకారం జరగాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తదుపరి చర్యలు తీసుకునేందుకు వీలుగా కంట్రోల్ రూమ్,అవసరమైన అకౌంటింగ్‌బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు, వీడియో సర్వేలెన్సు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశా మని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య,డిఆర్‌ఓ ఏ.పద్మశ్రీ, జెడ్పి సిఈఓ దీక్షా రైనా,డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, ఆర్టిఓ వెంకట రమణ, సిపిఓ ఏ. శ్రీనివాస్,జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, డివైఎస్ఓ. సునీల్ రెడ్డి,డిసిఓ గంగాధర్,ఎస్సీసి ఎం.రాజేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారి జీ. పుల్లయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విపక్షాలు బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకం
### టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



**కల్వకుర్తి, అక్టోబర్ 9 (నినాదం) :** రాష్ట్రంలో బీసీ లకు న్యాయం చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రజా ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి ప్రత్యేక చట్టం తెచ్చి స్థానిక ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తుంటే విపక్షాలు అడ్డుకుం టున్నాయని టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కడ్తాల్‌మండలం మైసిగండిలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షులు నేనావత్ భీక్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా ముదిరాజ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సబావత్ బిచ్యనాయక్‌లతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 % రిజర్వేషన్ ఇవ్వాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపితే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో చర్చించకుండా బిల్లు పాస్ చేయకుండా 9 షెడ్యూల్ లో చేర్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. రెండుసార్లు అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన బిల్లు రాష్ట్రపతి వద్ద గవర్నర్ వద్ద బిల్లులు పెండింగ్లో పెట్టడానికి బిజెపి నాయకులే కారణమని శ్రీనివాస్ గౌడ్ మండి పడ్డారు. అదే విధంగా గత కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేస్తే అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం దానిని 23 శాతానికి తగ్గించి 11% రిజర్వేషన్ కోత విధించి బీసీలకు అన్యాయం చేసిందన్నారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం బీసీలకు అన్నిరంగాల్లో న్యాయంచేయాలని ప్రయత్నం చేస్తుంటే కొందరు బీసీ వ్యతిరేకులు నోటి కాడి ముద్దను లాక్కునే విధంగా కోర్టుకు వెళ్లి బీసీలకు వ్యతిరేకంగా బీసీ రిజర్వేషన్ వ్యతిరేకంగా పిటిషన్లు వేస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం దానికి కౌంటర్ వేసి బీసీ లకు న్యాయం చేసి ఎన్నికలు నిర్వహించాలని ముందుకు వెళ్తుంటే ప్రతిపక్షం రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ అదే విధంగా బిజెపి పార్టీలు ప్రజా ప్రభుత్వంతో కలిసి హైకోర్టులో బీసీలకు అనుకూలంగా మద్దతుగా నిలిచి బీసీల పట్ల మీ వైఖరి చాటుకోవాలని లేనియెడల బీసీల ద్రోహులు గా బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు మిగిలిపోతాయని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బీసీ లకు అండగా ఉండకపోతే ప్రజల్లో బిజెపి పార్టీ బీసీల వ్యతిరేక పార్టీగా మిగిలిపోతుందని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కార్యక్రమంలో చేకూరి వెంకటేష్, గురిగళ్ళ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ శంకర్, రామకృష్ణ, హిరాసింగ్ నాయక్, రామచంద్రనాయక్, స్టాలిన్ కిషన్ నాయక్, పంత్యా నాయక్, జగన్ గౌడ్,బిక్షపతి, తులసిరామ్ నాయక్, బోణి శంకర్, చాత్య, సుధీర్, సాయి కుమార్, ఆంజనేయులు గౌడ్, శివ, మురళి, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

### పార్థివదేహానికి
# తాటి నివాళులు



**దమ్మపేట, అక్టోబర్ 9(నినాదం):** ములకలపల్లి మండలం నర్సాపురంలో ఇమ్మడి రామకృష్ణ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు గురువారం వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్ర టమంలో నందమూరి సురేష్, మాజీ జడ్పీటీసీ కాంగ్రెస్ జిల్లా నాయకులు బత్తుల అంజి, తాండ్ర ప్రభాకర్ రావు, కొప్పుల రాంబాబు, సురభి రాజేష్, పామర్తి వెంకటేశ్వ రావు, మరీదు నాగు, చిన్నబ్బాయి, లగడపాటి భాస్కర్, గుంట్రు సాయి, పాలకుర్తి సుమిత్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుకు మాజీ ఎమ్మెల్యే మెచ్చా పరామర్శ



**దమ్మపేట, అక్టోబర్ 9(నినాదం):** మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న తుమ్మల చెన్నారావును అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గురువారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో వారి వెంట తుమ్మల లక్ష్మణ్ రావు, మాజీ సర్పంచ్ సున్నం రాము, మండల యూత్ అధ్యక్షుడు మండవ సత్య, రమేష్, ప్రవీణ్, ఏడుకొండలు, బాల శ్రీను, దొడ్డా నాగేశ్వరరావు, శ్రీరామ్ మూర్తి తదితరులు ఉన్నారు.

# తెయూలో మిగిలిన సీట్ల భర్తీ చేయాలి
### వీసీకి వినతి పత్రం సమర్పించిన టిఎన్ఎస్ఎఫ్ నాయకులు



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 9 (నినాదం):** తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో ఉన్న ఎల్ఎల్ బి, ఎల్ఎల్ఎం, బిఎడ్ తదితర మిగిలిపోయిన సిట్లను భర్తీ చేయాలని కోరుతూ తెయూ వీసికి టి ఎన్ ఎస్ ఎఫ్ స్టేట్ సెక్రటరీ అబుల్ బిన్ హందాన్ వినతిపత్రం సమర్పించారు. ఇటీవల కాలంలో సిట్ల భర్తీ ప్రక్రియలో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయాలన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ప్రభుత్వ యూనివర్సిటీలలో 100% సీట్ల భర్తీ చేస్తానని చెప్పడం జరిగిందని, అదే విదంగా గత విద్యా సంవత్సరం సీట్ల భర్తీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఒకవేళ హాస్టల్ వసతి లేకపోయిన కండి షన్‌తో కూడిన అడ్మిషన్ ఇచ్చి యునివర్సిటీ అభివృద్ధిలో భాగంగా మిగిలిపో యిన సీట్లకు స్పాట్ అడ్మిషన్ పెట్టి వెంటనే భర్తీ చేయాలని తెలుగు నాడు విద్యార్థి విభాగం తరపున కోరుతున్నట్లు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో టి ఎన్ ఎస్ ఎఫ్ శివ, లక్ష్మణ్, శ్రావణ్ తదితరులు ఉన్నారు.

### డిగ్రీ విద్యార్థులపై ఫీజుల
# భారాన్ని తగ్గించాలి
### ఫీజులు తగ్గించకపోతే ఆందోళన చేపడుతాం
### పిడిఎస్‌యూ తెలంగాణ
### రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్9 (నినాదం):** కేయూ పరిధిలో డిగ్రీ కోర్సుల మొదటి సెమిస్టర్ విద్యార్థులకు భారీగా పెంచిన వివిధ రకాల ఫీజులను తగ్గించాలని పి డి యస్ యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి వరంగల్,ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలలో డిగ్రీ కోర్సులు 2025-26 ప్రవేశాలు పొందిన ఫస్ట్ ఇయర్ మొదటి సెమిస్టర్ విద్యార్థులకు వివిధ రకాల ఫీజులను ప్రభుత్వం భారీగా పెంచి పేద విద్యార్థులపై భారాన్ని మోపింది అని అన్నారు. ఒక్కో విద్యార్థికి రిజిస్ట్రేషన్ ఫీజు గతంలో 80 ఉండగా ఇప్పుడు 1200 రూపాయలకు పెంచారు. రికగ్నేషన్ ఫీజు గతంలో 400 ఉండగా ఇప్పుడు 800కు, ఐ యు డి ఎఫ్ ఫీజు గతంలో 60 ఉండగా ఇప్పుడు 300కు, ఎస్ డబ్ల్యు ఎఫ్ ఫీజు గతంలో 50 ఉండగా ఇప్పుడు 200కు పెంపుదల చేసి విద్యార్థులపై తీవ్ర భారాన్ని మోపారు. ఒక్క పరీక్ష ఫీజు మాత్రమే 750 గతంలో మాదిరిగానే యథావిదంగా కొనసాగిస్తున్నారు.గతంలో ఒక్కొక్క విద్యార్థి ఆయా అన్ని రకాల ఫీజుల కింద 1340 చెల్లించేవారు.ఇప్పుడు ఏకంగా ఆ ఫీజులు అన్ని కలిపి 3,250 కి పెంపుదల చేశారు.గతం కంటే ఒకేసారి ఒక్కో విద్యార్థిపై 1910 రూపాయలు ఫీజు భారం పడుతుంది. ఒకేసారి ఇంత భారీ మొత్తంలో పెంచిన ఫీజులతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, పేద విద్యార్థులు ఏమాత్రం కట్టలేనటువంటి ఫీజుల భారాన్ని విద్యార్థులపై ప్రభుత్వం మోపడం సరికాదని తక్షణమే ప్రభుత్వం పున:ర ఆలోచించి ఫీజుల భారం తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# 42% బీసీ రిజర్వేషన్ అంత బోగస్
### బీసీలపై కాంగ్రెస్ పార్టీ, రేవంత్ కపట ప్రేమ బట్టబయలు
### ఓడిపోతామనే సీఎం బీసీ డ్రామా మొదలుపెట్టాడు
### ప్రభుత్వ మోసపూరిత జిఓ నెంబర్ 9పై
### హైకోర్టు స్టేతో అయోమయంలో బీసీలు
### బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ, కో ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్9(నినాదం):** సార్వత్రిక ఎన్నికల ముందు 6 గ్యారంటీలు 420 హామీల పేరుతో అలవి కాని బోగస్ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిన నేపథ్యంలో కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పి అప్పటినుండి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ఘోరంగా ఓడిపోతామన్న ఇంటెలిజెన్స్ రిపోర్ట్ తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు భయపడి బీసీ రిజర్వేషన్ ను తెరమీదకు తెచ్చి ఆర్భాటంగా జీవో నెంబర్ 9 ద్వారా రాజ్యాంగానికి విరుద్ధంగా బీసీ రిజర్వేషన్లు చేశారని కాంపెల్లి కనకేష్ పటేల్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి బీసీ లపై చిత్తశుద్ధి లేదని జీవో నెంబర్ 9 పై హైకోర్టు స్టే విధించడం ద్వారా మరోసారి నిరూపితం అయిందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరా బాదరాగా చెల్లని జీవో తెచ్చి తామేదో బీసీ సామాజికవర్గాన్ని ఉద్ధరిస్తున్నట్లు ప్రచారం చేసి చట్టం ముందు బోర్లా పడిందని, తెలంగాణ సమాజం స్థానిక సంస్థల ఎన్నికలు జరగవని ముందే ఊహించిందని, బిసి ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ తప్పుడు జీవో ద్వారా ఎలక్షన్ నిర్వహిస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం ఇప్పటికే 21 నెలలు వృథా చేసిందని, కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే బీసీ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే డ్రామాలు ఆపి ప్రతిపక్ష పార్టీలతో పాటు బీసీ సంఘ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఎలక్షన్లు సజావుగా జరిగేలా ఆలోచన చేయాలని, రిజర్వేషన్ల పేరుతో బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, ప్రజా కోర్టులో శిక్ష తప్పదని స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కాక తప్పదని కాంపెల్లి కనకేష్ పటేల్ అన్నారు.

# బిసిల ఓట్ల కోసమే కాంగ్రెస్ కుయుక్తులు
### న్యాయపరంగా సాధ్యం కాదని తెలిసే ఎలక్షన్ నోటిఫికేషన్
### ప్రజల వద్ద ఓట్లు అడిగే ధైర్యం లేని ప్రభుత్వం కాంగ్రెస్
### ప్రచారం కోసమే సీఎం రేవంత్ రెడ్డి బిసి అస్త్రం
### బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండలం
### ఆర్గనైజేషన్ సెక్రటరీ లావుడ్యా పూర్ణ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్9(నినాదం):** న్యాయపరంగా బీసీ బిల్లు సాధ్యం కాదని తెలిసే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిందని, ప్రజల వద్ద ఓట్లు అడిగే ధైర్యం లేక కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ బిల్లు అంశాన్ని తెరమీదకు తెచ్చిందని, బిసిల ఓట్లు దండుకునేందుకు రిజర్వేషన్ల రాగం ఎత్తుకున్నారని బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండలం ఆర్గనైజేషన్ సెక్రటరీ లావుడ్యా పూర్ణ విమర్శించారు. ఈ సంద ర్భంగా పూర్ణ మాట్లాడుతూ..
బీసీలకు 42% రిజర్వేషన్స్ అమలు జరగాలంటే పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ నందు పొందుపర్చిన తర్వాతే సాధ్యపడుతుందని బీఆర్ఎస్ మొదటి నుంచి కూడా చెబుతున్నదన్నారు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి సర్కార్ అసెంబ్లీలో బిల్లులు ప్రవేశపెట్టిన సందర్భాలలో మద్దతివ్వడం జరిగిందన్నారు. "ఆపరేషన్ సక్సెస్, పేషంట్ డెడ్" అనే చందంగా కాంగ్రెస్ వ్యవహారం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారం కోసమే బీసీ అస్త్రాన్ని ప్రయోగించి ఉపయోగించుకున్నదని చెప్పారు.అమలు కాదని తెలిసి కూడా మోసపూరిత జీఓ తీసుకొచ్చి బీసీలను దగా చేశారన్నారు. బీసీలే కాదు యావత్ తెలంగాణ ప్రజల ఆగ్రహ జ్వాలలో కాంగ్రెస్ కూలిపోవడం ఖాయమన్నారు.

# బిజెపిలో డిష్యూం.. డిష్యూం..
### గౌరవం ఇవ్వట్లేదని సీనియర్ల ఆగ్రహం..
### ఆశావహులకు సమాచారం ఇవ్వకుండానే మీటింగ్ పెట్టారంటూ ఘర్షణ..
### జిల్లా అధ్యక్షుడిపై విరుచుకుపడ్డ నాయకులు..గొడవ పెరగడంతో మధ్యలోనే వెళ్లిపోయిన బైరెడ్డి
### స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం రచ్చ.. రచ్చ..



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్9(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల వేళ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీలో అంతర్గత విభేదాలు భగ్గుమన్నాయి. సీనియర్లను కనీసం గౌరవించకుండా ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని, ఆశావహులకు సైతం కనీస సమాచారం ఇవ్వకుండా మీటింగ్ పెడుతున్నారంటూ కొందరు బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షుడిపై విరుచుకుపడ్డారు. జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్వంచలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి స్థానిక సంస్థల సమావేశం రచ్చ రచ్చ అయ్యింది. ఈ సమావేశం జరుగుతుండగా అక్కడికి చేరుకున్న సీతారాములు నాయక్ తో పాటు ఇల్లందు, పాల్వంచ, పినపాక మండలాలకు చెందిన నాయకులు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో వారిని లోపలికి రావొద్దంటూ జిల్లా అధ్యక్షుడు అనడంతో వివాదం మరింత ముదిరిందని సమాచారం.
బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి తన వర్గానికి మాత్రమే సమాచారం ఇచ్చి, ముఖ్య నాయకులను విస్మరించి ఏకపక్షంగా సమావేశం పెట్టారంటూ పార్టీలో సీనియర్ అభ్యర్థి సీతారాం నాయక్ వర్గంతో సహా ఇతర జిల్లా స్థాయి నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ సమావేశాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో ఇరువర్గాల మధ్య తీవ్రమైన వాగ్వాదం, తోపులాటలు చోటు చేసుకుని కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి అక్కడున్న కొంతమంది నాయకులు సర్ది చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ, గందరగోళం తగ్గలేదు. దీంతో తీవ్ర ఉద్రిక్తత మధ్య జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అక్కడి నుంచి వెళ్లిపోయారు. కాగా సీతారాములు నాయక్ తన వర్గీయులు అతని తీరును పూర్తిగా తప్పుపట్టారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఏకపక్షంగా తన అనుకూల వర్గానికే సీట్లు కేటాయించే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. జిల్లా అధ్యక్షుడి ఏకపక్ష వైఖరిపై బిజెపి పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా బిసి విషయంలో చర్చ జరుగుతుండగా జిల్లాలో మాత్రం బిజెపిలో భగ్గుమన్న విభేదాలపై హాట్ టాపిక్‌గా మారింది. ఇది ఎంతకు దారి తీస్తుందో వేచి చూడాలి...


# రసాయన ఎరువుల వినియోగం తగ్గించండి

**సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి**

**క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలి**

**రైతు సేవా కేంద్రాలను బలోపేతం చేయాలి**

**వ్యవసాయరంగంపై సమీక్షలో సీఎం చంద్రబాబు**



**అమరావతి,అక్టోబర్9(నినాదం):** రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ సాగు వైపు రైతులను ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటు ఆరోగ్యపరమైన, ఆర్థికపరమైన ప్రయోజనాలు రైతులకు వివరించాలని సీఎం సూచించారు. క్షేత్రస్థాయిలో మార్పులు సమర్థవంతంగా అమలు కావాలంటే అక్కడి సిబ్బందికి పూర్తి అవగాహన ఉండేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. భూసారం పెంపు కోసం ఉపయోగించే పోషకాలలో ఉన్న లోపాలను సవరించి, తదుపరి ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.రైతు సేవా కేంద్రాలను రీ ఓరియంటేషన్ చేసేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. రైతులకు సేవలందించేలా రైతు సేవా కేంద్రాలను తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ సేవల విషయంలో ఇవి కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా భూసారం పెంచాలి. ఉత్పాదకత పెంపునకు కృషి చేయాలి. 2026 ఖరీఫ్ సీజన్లో సేంద్రియ సాగు చేసేలా రైతుల్లో అవగాహన పెంచాలి. రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి. ప్రకృతి సేద్యం ద్వారా కలిగే ప్రయోజనాలను అన్నదాతలకు వివరించాలి. పోషకాల విషయంలో లోపాలను సవరించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు తెలిపారు. వ్యవసాయ రంగం అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. రైతుల సంక్షేమం, ఉత్పాదకత పెంపు, సేంద్రియ సాగు ప్రోత్సాహం వంటి అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. రైతు సేవా కేంద్రాలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా అన్ని రకాల ప్రభుత్వ సేవలు, సాంకేతిక సహాయం అందించే కేంద్రాలుగా మారాలని ఆయన సూచించారు. రీ-%ఓరియంటేషన్ ప్రక్రియ ద్వారా ఈ కేంద్రాలను పునర్వ్యవస్థీకరించి, రైతులకు మరింత సులభతరం చేయాలని తెలిపారు. భూసారం పెంపు దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మంచి పోషక విలువలతో పంటల ఉత్పాదకతను పెంచడం ద్వారా రైతుల ఆదాయాన్ని మెరుగుపరచాలని ఆయన అన్నారు.

# ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తాం

**రూ.323 కోట్లతో ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్**

**సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై 14న సమావేశం**

**వ్యర్థాలు కలిసే చోటు పరిశీలించి నిర్ణయం తీసుకుందాం**

**సమస్యలు పరిష్కరించకుండా దాటవేసే మనిషిని కాదు**

**అలాంటి పరిస్థితి వస్తే రాజకీయాలు మానేసి వెళతా**

**ఉప్పాడ మత్స్యకారులకు పవన్ కళ్యాణ్ హామీ**



**కాకినాడ,అక్టోబర్9(నినాదం):** ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తానని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాట ఇచ్చారు. ఇప్పటికే ఉప్పాడ - కొణపాక మధ్య తీర రక్షణ పనులు ప్రారంభించినట్లు చెప్పారు. రూ.323 కోట్లతో ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మించేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని తెలిపారు. ఉప్పాడలో నిర్వహించిన మత్స్యకారుల బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈ నెల 14న సమావేశం ఉందని తెలిపారు. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈనెల 14న సమావేశం నిర్వహిస్తామని, అలానే ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని మత్స్యకారులకు పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. ఇక పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ..' రూ.323 కోట్లతో ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి కేంద్రం సానుకూలంగా ఉంది. ఉప్పాడ-కొణపాక మధ్య తీరరక్షణ పనులు ప్రారంభించాం. పరిశ్రమల వ్యర్థాల శుద్ధిపై మూడు విధాలుగా పరిశీలిస్తాం. పరిశ్రమల వ్యర్థాలు ఎక్కడికి చేరితే అక్కడికి మా టీమ్‌లు వస్తాయి. వ్యర్థాలు ఎక్కడ కలుస్తున్నాయో.. అక్కడికే బోటులో వెళ్లాను. ప్రజలను వంచించాలని నాకు ఎప్పుడూ ఉండదు. ప్రజలకు న్యాయం చేయలేనప్పుడు రాజకీయాలు వదిలేసి వెళ్లిపోతాను. 100 రోజుల సమయం ఇవ్వండి.. కాలుష్యం తగ్గింపుపై ప్రణాళిక రూపొందిస్తాం' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడలోని కలెక్టరేట్ లో ఉప్పాడ ప్రాంతానికి చెందిన మత్స్యకార ప్రతినిధులు, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో మాట్లాడిన పవన్ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు. చేపల వేటపై 7 వేలకు పైగా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వేట లేని సమయంలో మత్స్యకారులకు ఏటా రూ.20 వేలు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్య సంపద తగ్గిపోతోందని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. పరిశ్రమలు వ్యర్థాలను శుద్ధి చేయకుండా వదలడం వల్ల మత్స్యసంపద దెబ్బతింటుందని చెబుతున్నారు. ఈ సమస్యను మనమంతా కలసి పరిష్కరించుకుందామని హామీ ఇచ్చారు.

# రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

**వైద్యారోగ్యశాఖ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు**

**వ్యవసాయశాఖ డైరెక్టర్‌గామనజీర్ జిలానీ సమూన్**

**ఏపీపీఎస్‌సీ సెక్రటరీగా పి.రవి శుభాష్**



**అమరావతి,అక్టోబర్9(నినాదం):** రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మొత్తం 31 మంది అధికారు లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా గురువారం ఆదేశాలు జారీ చేశారు. వీరిలో వివిధ సంస్థల డైరెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు బదిలీ అయిన వారిలో ఉన్నారు. వైద్యారోగ్య, కుటుం బ సంక్షేమ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్ బాబు ,వ్యవసాయశాఖ డైరెక్టర్: మనజీర్ జిలానీ సమూన్, ఏపీపీఎస్సీ సెక్రటరీ: పి.రవి శుభాష్, ఏపీఎస్పీడీసీఎస్ చైర్మన్ అండ్ ఎండీ: శివశంకర్ లోతేటి, ఏపీ పౌరసరఫరాల కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ:ఎస్.ఢిల్లీరావు, ఇంటర్ విద్య డైరెక్టర్: పి.రంజిత్ బాషా, ఏపీ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ: పి.అరుణ్‌బాబు, అడిషనల్ సీసీఎల్ఏ అండ్ సెక్రటరీ: జీవీ మురళి, అడిషనల్ సీసీఎల్ఏ అండ్ జాయింట్ సెక్రటరీగా టీఎస్ చేతన్, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్,ఎండీ:బి.నవ్య ఏపి ఎయిర్ పోర్టు డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండి: సివి ప్రవీణ్ ఆదిత్య,ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, ఎక్స్ అఫీషియో డిప్యూటీ జనరల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ: కె ఎస్ విశ్వనాథన్,సివిల్ సప్లైస్ అండ్ ఎక్స్ అఫిషియో డిప్యూటీ సెక్రెటరీ (వినియోగదారుల వ్యవహారాలు) : ఆర్ గోవిందరావు, ఏపి స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్ కాస్ట్ సెక్రటరీ: వీస్ చిన్న రాముడు, ఏపి ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్: జి సూర్యసాయి ప్రవీణ్ చంద్, బాపట్ల జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్: భావనా, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ: ఎన్ విష్ణు చేతన్,వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ: ఎస్ఎస్ సోబికా,ఏపీ మారిటైమ్ బోర్డు, సీఈవో, ఏపీ మ్యారిటైం బోర్డు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్తి అదనపు బాధ్యతలు: అభిషేక్ కుమార్,కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్: నూరుల్ కమర్, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ : రాహుల్ మీనా,కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్: అపూర్వ భరత్ శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ : మంత్రి మౌర్య భరద్వాజ్, హౌసింగ్ డిపార్ట్మెంట్ డిప్యూటీ సెక్రెటరీ : సహదిత్ వెంకట్ త్రివినాగ్,ఏపీ డైయిరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ, ఏపీ అమూల్ ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్: మురళీధర్ కొమ్మిశెట్టి (అబెరేషన్ అధికారి),ఏపీ లెథర్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వీసీ ఎండీ: ప్రసన్న వెంకటేష్,యువజన సర్వీసులు,ఎండి ఏపీ స్పోర్ట్స్ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ కమీషనర్ భరణి (ఐఎఫ్ఎస్ అధికారి), అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్: తిరుమణి శ్రీపూజిత నియమితులయ్యారు.

# పేదలకు వైద్యం అందకుండా కుట్రలు

**ప్రైవేట్‌కు మెడికల్ కాలేజీల అప్పగింత**

**తమ హయాంలో పేదల కోసం 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు**

**నర్సీపట్నంలో మెడికల్ కాలేజీ నిర్మాణాల పరిశీలన**

**కూటమి ప్రభుత్వంపై ఘాటు విమర్శలు**

**అనకాపల్లి,అక్టోబర్9(నినాదం):** పేదలకు వైద్య విద్యను దూరం చేసే కుట్రలు ప్రభుత్వం చేస్తోందని మాజీ సిఎం, వైకాపా అధినేత జగన్ ఆరోపించారు. తన హయాంలో 17 మెడికల్ కాలేజీలు ప్రారంభిస్తే వాటిని ప్రైవేట్ పరం చేస్తున్నారని దుయ్యబట్టారు. పేదల కోసం మేం ఆలోచన చేస్తే పెద్దల కోసం చంద్రబాబు ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. దీంతో పేదలు వైద్యానికి దూరం అవుతారని అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై జగన్ ఘాటుగా వ్యాఖ్యా నించారు. గురువారం నర్సీపట్నం మెడికల్ కాలే జీని సందర్శించిన ఆయన, ప్రభుత్వం చేపడుతున్న ప్రైవేటీకరణను కుట్రగా వర్ణించారు. పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరంగా మార్చడం ద్వారా వారిని అన్యాయానికి లోనుచే స్తారని జగన్ ఆరోపించా రు. తమ పాలనలో ప్రతి జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయ బడిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రైవేట్ ఆస్పత్రులు ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడం వల్ల పేదవారికి వైద్యం అందించడం అసాధ్యమవుతుందని, అందుకే ప్రభు త్వ వైద్య కళాశాలలు అందుబాటులోకి తెచ్చినట్లని పేర్కొ న్నారు. నర్సీపట్నంలో 52 ఎకరాల్లో మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టడం, కోవిడ్ సంక్షోభంలో రూ.500 కోట్లు ఖర్చు చేసి, ఈ మెడికల్ కాలేజీ పూర్తయిన తర్వాత 600 బెడ్లతో పేదలకు ఉచిత వైద్యం అందించనున్నట్టు జగన్ అన్నారు. అయితే, ప్రైవేట్ పరంగా మార్చడం వల్ల పేదవారికి వైద్యం ఎలా అందుతుందన్న ప్రశ్నను జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీలలో ఏడు కాలేజీలు పూర్తయ్యా యని.. అందులో 5 కాలేజీలలో 2023-24 సీట్ల తో క్లాసులు ప్రారంభమయ్యాయని ఆయన అన్నా రు. విజయనగరం, పాడేరు మెడికల్ కాలేజీల క్లాసులు కూడా మొదలైనట్లు జగన్ పేర్కొన్నారు. ఐతే అమరావతిలో లక్ష ఎకరాల భూమి, రోడ్లు, డ్రైనేజ్, కరెంట్, నీళ్లు కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్నా, మెడికల్ కాలేజీలకు 5,000 కోట్లు ఖర్చు చేయలేదని, వాటిని ప్రైవేట్ పరంగా మార్చడం పేదవారికి అన్యాయం చేస్తున్నదని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ ఆధునిక మెడికల్ కాలేజీలు పేదలకు ఉచిత వైద్యం, మెడిసిన్ చదవ డానికి అవకాశాలు అందించే దేవాలయాలు, వాటిని ప్రైవేట్ పరంగా మారుస్తూ రాజకీయ లాభాల కోసం వినియోగించడం తట్టుకోలేమని ఆయన అన్నారు. జగన్ వెంట బొత్స సత్యనారా యణ, గుడివాడ అమర్నాథ్, విడదల రజని తదితరులు ఉన్నారు.

# ఆంక్షలు బేఖాతర్

**జగన్ కాన్వాయ్‌లో భారీగా జనం రాక**

**అడుగడుగునా జనంతో మమేకం**

**స్టీల్ ప్లాంట్ కార్మికులకు భరోసా**

**అనకాపల్లి, అక్టోబర్ 9(నినాదం):** మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అనకాపల్లి జిల్లా పర్యటన నేపథ్యంలో జాతీయ రహదారిపై జనం గుమిగూడొద్దని పోలీసులు ఆంక్షలు విధించినా అందుకు విరుద్ధంగా వైకాపా శ్రేణులు భారీగా చేరారు. అయితే, రోడ్డు మార్గంలో వెళ్తున్న జగన్‌ను కలిసేందుకు ప్రజలు, వైకాపా కార్యకర్తలు రోడ్లపైకి చేరుకున్నారు. పోలీసులు విధించిన ఆంక్షలను జగన్ లెక్కచేయకుండా మార్గమధ్యంలో అక్కడక్కడా ఆగుతూ ప్రజల నుంచి వినతులు తీసుకున్నారు. దీంతో కిలోవిరీటర్ల మేర



ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలు చోట్ల అంబులెన్సులు సైతం వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. విశాఖపట్నంలో జగన్ రోడ్ షో జనసందోహం మధ్య కొనసాగింది. తాడేపల్లిలోని తన నివాసం నుంచి విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఆయన విశాఖ ఎయిర్ పోర్ట్ నుంచి నర్సీపట్నం రోడ్డు మార్గాన బయల్దేరారు.. పోలీసులు షరతుల మధ్య జగన్ టూర్ పై ఉత్కంఠ కొనసాగగా, పోలీసులు నిర్దేశించిన పెందుర్తి., అనకాపల్లి మీదుగా మెడికల్ కాలేజ్ దగ్గరకు చేరుకున్నారు. కాకాని నగర్ దగ్గర వైఎస్ జగన్‌ను వైజాగ్ స్టీల్ ఎ÷%-%లాంట్ కార్మికులు కలిశారు.. ఈ సందర్భంగా తమ సమస్యలపై జగన్‌కు వినతి పత్రం అందజేశారు. స్టీల్ ప్లాంట్ కార్మికులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని జగన్ భరోసా ఇచ్చారు.. 10 నిముషాలకు పైగా కార్మిక సంఘాల నాయకులతో మాట్లాడారు. ఆ తర్వాత రోడ్ షోలో జగన్ ను కలిశారు న్యాయవాదులు.. తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు.. అండగా ఉంటానని లాయర్లకు హామీ ఇచ్చారు.. మరోవైపు, వైఎస్ జగన్‌ను కలిసేందుకు బల్క్ డ్రగ్ పార్క్ బాధితులు.. నక్కపల్లి మండలానికి చెందిన 16 గ్రామాల మత్స్యకారులు రాగా.. జి.భీమవరం వద్ద పోలీసులు అడ్డుకున్నారని వైసీపీ నేతలు చెబుతున్నారు.. జగన్‌ను కలిసేందుకు అనుమతి లేదని పోలీసుల అంటుండగా.. కలిసి తీరుతామని పట్టుబట్టారు మత్స్యకారులు. అయితే, వైఎస్ జగన్ రోడ్డు షోకు పెద్ద ఎత్తున తరలివచ్చారు వైసీపీ శ్రేణులు.. ఓవైపు పోలీసులు ఆంక్షలు ఉన్నా.. వాటిని లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో వచ్చి జగన్‌కు స్వాగతం పలికారు.. ఇక, వారికి అభివాదం చేస్తూరోడ్‌లో ముందుకు సాగారు.

HINDUJA HOUSING FINANCE

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com,
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/ హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) ల పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | **1. శ్రీ అప్పల విడిఎస్ఎస్ అంజన్ (రుణగ్రహీత), 2. శ్రీ అప్పల వైష్ణవ్ రామ్ కుమార్ (సహ-రుణగ్రహీత), 3. శ్రీ అప్పల నరసింహం (సహ-రుణగ్రహీత), 4. శ్రీమతి అప్పల సీతా లక్ష్మి (సహ-రుణగ్రహీత),** అందరి నివాసం: 25-6-29, గంజం వారి వీధి, కాకినాడ, కాకినాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్, ఇండియా -533001. **రుణ ఖాతా నెంలు. AP/RJM/KKND/A000000194.** | 18-06-2025 రూ. 14,87,260/- | 08-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మం॥, కాకినాడ ఎస్ఆర్ఓ, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, కాకినాడ సిటీ లో ఉన్న 137.96 చ॥గ॥ల స్థలంతో కవర్ చేయబడి రెండు బిటములతో ఆర్‌సిసి రూఫ్ టెర్రస్ ఇంటిని కలిగి ఉన్న గ్రౌండ్, 1వ అంతస్తు డి.నెం. 25-6-29, అసెస్‌మెంట్ నెం. 1060043693తో సమీప డి.నెం. 25-6-29 లోని టిఎస్ నెం. 415, మున్సిపల్ నెం. 6/1456, బ్లాక్ నెం. 25, రెవెన్యూ వార్డు నెం. 15 గల యావదాస్తి. సరిహద్దులు: 1వ బిటం: 114.05 చ॥గ॥ల స్థలంలోని భవనము సరిహద్దులు: తూర్పు: 56 అడుగులు, కొంతవరకు బిటం నెం. 2, కొంతవరకు ఉపాధ్యాయులు సోమేశ్వర రావ్ కు చెందిన ఇల్లు, పడమర: 56 అడుగులు, చిట్టూరి సురేష్ కు చెందిన ఆస్తి, ఉత్తర: 18.4 అడుగులు, వింజమూరిభాస్కర రావ్‌కు చెందిన ఇల్లు, దక్షిణం: 18.4 అడుగులు, గంజం వారి వీధి (రోడ్డు). 2వ బిటం: 23.91 చ॥గ॥ల స్థలంలోని భవనము సరిహద్దులు: తూర్పు: 17 అడుగులు, వింజమూరి భాస్కరరావ్‌కు చెందిన ఇల్లు, పడమర: 17 అడుగులు, బిటం నెం. 1, ఉత్తరం: 12.8 అడుగులు, వింజమూరి భాస్కర రావ్ కు చెందిన ఇల్లు, దక్షిణం: 12.8 అడుగులు, ఉపాధ్యాయుల సోమేశ్వర రావ్ కు చెందిన ఇల్లు. పైన పేర్కొన్న రెండు బిటంల మొత్తం 137.96 చ॥గ॥ల స్థలం, సాధారణ మార్గాలు, నీటి మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులతో కూడిన ఇల్లు. | | |
| 2 | **1. శ్రీ హరిజన నాగరాజు తండ్రి హెచ్. పెద్ద ఓబులేసు (రుణగ్రహీత), 2. శ్రీమతి హరిజన నాగ లక్ష్మి భర్త హెచ్. నాగరాజు (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 4-91, సానప, ఆత్మకూర్ (మం॥), అనంతపూర్ జిల్లా-515751. **రుణ ఖాతా నెంలు. AP/ANP/ANPR/A000000155.** | 20-06-2025 రూ. 5,96,208/- | 08-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** అనంతపూర్ జిల్లా ఫీల్డ్ పరిధి, సనప గ్రామపొలం మరియు పంచాయతీ, ఆత్మకూర్ మం॥, ఆర్‌డి అనంతపూర్ వద్ద సర్వే నెం. 110 పైకి లో ఎ. 0.03.3, 162.14 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 4-91 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 34, దక్షిణం: రాస్తా, తూర్పు: ప్లాట్ నెం. 38, పడమర: ప్లాట్ నెం. 36. | | |
| 3 | **1. శ్రీ కొప్పెర్ల వెంకటేశ్వర్లు తండ్రి కె. చిన్న వెంకటయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి కొప్పెర్ల అంకమ్మ భర్త కె. చిన్న వెంకటయ్య (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 3-152ఎ, చిన్నకంబలూర్, రుద్రవరం (మం॥), కర్నూలు జిల్లా-518594. **రుణ ఖాతా నెంలు. AP/KUR/KURL/A000001044.** | 20-06-2025 రూ. 4,10,883/- | 09-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఎస్‌డిఓ. నంద్యాల జిల్లా, ఎస్ఆర్ఓ సిరివెళ్ల, రుద్రవరం మం॥, చిన్నకంబులూరు గ్రా॥ మరియు గ్రామపంచాయతీలో ఉన్న సర్వే నెం. 483/3, 147.58 చ॥గ॥ల ఖాళీ స్థలం విస్తీర్ణములోని ఇంటి నెం. 3-152ఎ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: చీతల పుల్లమ్మ ఇల్లు, దక్షిణం: ఉట్టిగోవిందమ్మ ఇల్లు, తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: కె. రాణమ్మ మరియు చిన్న పుల్లయ్య ఇల్లు. రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 4793/2024, తేది: 27.05.2024, ఎస్ఆర్ఓ సిరివెళ్ల. | | |
| 4 | **1. శ్రీ మాల ప్రపుల్ల కుమార్ తండ్రి ఎం. హుసైనప్ప (రుణగ్రహీత), 2. శ్రీమతి మాల మునెమ్మ భర్త శ్రీ ప్రపుల్ల కుమార్ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 1-14, మాసాపేట, మిద్తూర్, కర్నూలు జిల్లా-518452. **రుణ ఖాతా నెంలు. AP/KUR/KURL/A000001041.** | 20-06-2025 రూ. 14,95,110/- | 08-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఎస్‌డిఓ. నంద్యాల జిల్లా, ఎస్ఆర్ఓ. నందికొట్కూర్, మిద్తూర్ మం॥, మాసాపేట గ్రా॥ మరియు గ్రామపంచాయతీలోని సర్వే నెం. 47, 233.33 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 1-140 యావదాస్తి. సరిహద్దులు: గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 8807/2024, ఇంటి విస్తీర్ణము: 900 చ॥అ॥లు. ఉత్తరం: కురువ వెంకట స్వామి ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: పర్వీన్ ఇల్లు, పడమర: కొట్ట నాగరాజు ఇల్లు. | | |
| 5 | **1. శ్రీ మైలపల్లి జయ (రుణగ్రహీత), 2. శ్రీ మల్లపల్లి ధనేష్ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: 16-29-1-1/1ఎ, అనసూయమూర్తి కాలనీ, రేచెర్లపేట, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533005. **రుణ ఖాతా నెంలు. AP/RAJ/KNDA/A000000017.** | 18-06-2025 రూ. 5,80,680/- | 08-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, కాకినాడ, సూర్యారావుపేట, హెచ్/ఓ. రేచర్లపేట ఏరియా, వార్డ్ నెం. 6, బ్లాక్ నెం. 3, టి.ఎస్. నెం. 829 లో 73.33 చ॥గ॥ల స్థలంలో 36.66 చ॥గ॥లు లేదా 30.65 చ॥మీ॥ల స్థలం, ఆర్‌సిసి టెర్రస్ మరియు ఎసిసి టిన్ షీట్ షెడ్ తో పాటు గడ్డితో కప్పబడిన ఇంటి భవనం పశ్చిమ వైపున గల డి.నెం. 16-29-1/1ఎ, అసెస్‌మెంట్ నెం. 1060023337 యావదాస్తి. సరిహద్దులు: స్థలం కొలతలు: బిటం నెం. 2: తూర్పు నుండి పడమర, ఉత్తరం నుండి దక్షిణం: 15 అడుగులు, మొత్తం: 36.66 చ॥గ॥లు లేదా 30.65 చ॥మీ॥లు. సరిహద్దులు: 1వ బిటం: 36.66 చ॥గ॥లు లేదా 30.65 చ॥మీ॥ల విస్తీర్ణం. సరిహద్దులు: తూర్పు: 22 అడుగులు: ఎ వాటా, పడమర: 22 అడుగులు: దాసరి లక్ష్మికి చెందిన ఇల్లు, ఉత్తరం: 15 అడుగుల రోడ్డు, దక్షిణం: 15 అడుగులు: తెలుగు చిట్టెమ్మకి చెందిన ఇల్లు. | | |
| 6 | **1. శ్రీ మంద్ల శ్రీనివాసులు తండ్రి శ్రీ గురప్ప (రుణగ్రహీత), 2. శ్రీమతి శ్రీరంగము చిన్నమ్మ భర్త శ్రీనివాసులు (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 5-45, నక్కలదిన్నె, ముత్తలూరు, కర్నూలు జిల్లా - 518543. **రుణ ఖాతా నెంలు. AP/KUR/KURL/A000001038.** | 20-06-2025 రూ. 7,57,688/- | 09-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** నంద్యాల జిల్లా, ఆళ్ళగడ్డ ఎస్ఆర్ఓ మరియు ఎస్‌డిఓ, రుద్రవరం మం॥, ముత్తలూరు గ్రామపంచాయతీ మరియు నక్కలదిన్నె గ్రా॥లోని సర్వే నెం. 677/2, 27.97 చ॥గ॥ల విస్తీర్ణములోని ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మాండ్ల మస్తాన్ ఇల్లు, దక్షిణం: మాండ్ల వెంకటేశ్వర్లు స్థలం, తూర్పు: పల్లె లింగారెడ్డి ఇల్లు, పడమర: 2వ షెడ్యూల్‌లోని గృహము ఇంటి నెం. 5-45. రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 2740/2022, తేది: 28.05.2022, ఎస్ఆర్ఓ ఆళ్ళగడ్డ, నంద్యాల జిల్లా, ఆళ్ళగడ్డ ఎస్ఆర్ఓ మరియు ఎస్‌డిఓ, రుద్రవరం మం॥, ముత్తలూరు గ్రామపంచాయతీ మరియు నక్కలదిన్నె గ్రా॥లోని సర్వే నెం. 677/2, 107.59 చ॥గ॥లు, 578.76 చ॥అ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 5-45 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మాండ్ల మస్తాన్ ఇల్లు, దక్షిణం: పంచాయతీ రోడ్డు, తూర్పు: 1వ షెడ్యూల్‌లోని స్థలం మరియు ఇతరుల స్థలం, పడమర: బండ్ల బాల గుర్రప్ప ఇల్లు. రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 2740/2022, తేది: 28.05.2022, ఎస్ఆర్ఓ ఆళ్ళగడ్డ. | | |
| 7 | **1. శ్రీ మొల్ల అలి అక్బర్ తండ్రి ఎం. మహబూబ్ మియా (రుణగ్రహీత), 2. శ్రీమతి మొల్ల మహబూబ్ బీ భర్త ఎం. అలి అక్బర్ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 3-138-3, బ్రాహ్మణకొట్కూర్, కర్నూలు జిల్లా - 518432. **రుణ ఖాతా నెంలు. AP/KUR/KURL/A000000775.** | 20-06-2025 రూ. 9,29,498/- | 04-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** కర్నూలు, నందికొట్కూర్ ఎస్ఆర్ఓ మరియు ఆర్ఓ, బ్రాహ్మణకొట్కూర్ గ్రా॥ మరియు జిపి, వార్డు నెం. 3, సర్వే నెం. 51/1, 92.44 చ॥గ॥7ల విస్తీర్ణములోని ఇంటి నెం. 3-138 (పాతది), ఇంటి నెం. 3-154 కొత్తది, అసెస్‌మెంట్ నెం. 504 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మొల్ల నూర్ బాష ఇల్లు, దక్షిణం: హుస్సేన్ బాష ఇల్లు, తూర్పు: సంధు రాస్తా, పడమర: 156 చ॥అ॥ల ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా గల శ్యామలమ్మ ఇల్లు. | | |
| 8 | **1. శ్రీ అరుగుల్ల సద్గుణ (రుణగ్రహీత), 2. శ్రీమతి గుండెంపల్లి పద్మ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: 1-1, అజెన్సీ లక్ష్మీపూర్, కృష్ణదేవిపురం గ్రా॥, గోలుకొండ మం॥, ఆంధ్రప్రదేశ్ - 531084. **రుణ ఖాతా నెంలు. AP/VKP/NRPT/A000000209.** | 23-06-2025 రూ. 13,41,508/- | 06-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** అనకాపల్లి జిల్లా, సబ్ రిజిస్ట్రార్ నర్సీపట్నం, గోలుకొండ మం॥, కృష్ణదేవిపేట గ్రా॥ వద్ద సర్వే నెం. 104/1తో కవర్‌చేయబడి ఎలక్ట్రిసిటీ సర్వీస్ నెం. 2343, 314.6 చ॥గ॥లు లేదా 263.4 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములోని 314.6 చ॥గ॥లు లేదా 263.4 చ॥మీ॥ల ఫ్లింత్ ఏరియా, నివాస గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లింత్ ఏరియా 1200 చ॥అ॥లు (లేదా) 111.48 చ॥మీ॥లు, గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తులోని ఆర్‌సిసి నివాస డి.నెం. 1-20, అసెస్‌మెంట్ నెం. 20 యావదాస్తి. ప్రస్తుతం ఆస్తి సరిహద్దులు: తూర్పు: గుండుంపల్లి లక్ష్మి స్థలం, దక్షిణం: చుక్కాల సత్యనారాయణ స్థలం, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: దాసరి సర్వేశ్వర్ రావ్ ఆర్‌సిసి ఇల్లు, కొలతలు: తూర్పు: 57.6 అడుగులు లేదా 17.53 మీటర్లు, దక్షిణం: 49.3 అడుగులు లేదా 15.02 మీటర్లు, పడమర: 57.6 అడుగులు లేదా 17.53 మీటర్లు, ఉత్తరం: 49.3 అడుగులు లేదా 15.02 మీటర్లు. | | |
| 9 | **1. శ్రీమతి మిరియాల లక్ష్మి (రుణగ్రహీత), 2. శ్రీ మిరియాల విష్ణు చక్రం (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: 2-79, మార్లావ, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533437. **రుణ ఖాతా నెంలు. AP/RJM/KKND/A000000334.** | 18-06-2025 రూ. 12,24,039/- | 08-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం ఎస్ఆర్ఓ, మార్లవ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, సర్వే నెం. 87 (సర్వే నివేదిక ప్రకారం) 150 చ॥గ॥లు లేదా 126 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములోని ఇంటి డి.నెం. 2-77 యావదాస్తి. సరిహద్దులు తూర్పు: 55 అడుగులు, వేమన వీర్రాజు కు చెందిన సిసి గోడ, పడమర: 55 అడుగులు, రాజ వీధి, ఉత్తరం: 22 1/2 అడుగులు, రాజవీధి, దక్షిణం: 26 అడుగులు, వి. సామమూర్తి కు చెందిన గోడ, పైన పేర్కొన్న సరిహద్దులలో 150 చ॥గ॥లు లేదా 126 చ॥మీ॥ల స్థలం, సాధారణ మార్గాలు, జలమార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులతో కూడిన ఇల్లు మొ॥గు॥. | | |
| 10 | **1. శ్రీ ముల్ల సాకీఫ్ తండ్రి ఎం. యూసుఫ్ (రుణగ్రహీత), 2. శ్రీమతి ముల్ల ముంతాజ్ భర్త ఎం. యూసుఫ్ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 11-217, మూలపేట, సిరివెళ్ల, కర్నూలు జిల్లా - 518563. **రుణ ఖాతా నెంలు. AP/KUR/KURL/A000001006.** | 20-06-2025 రూ. 9,50,113/- | 09-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** కర్నూలు జిల్లా, సిరివెళ్ల ఎస్ఆర్ఓ మరియు ఎస్‌డిఓ, సిరివెళ్ల మం॥, సిరివెళ్ల గ్రా॥ మరియు జిపిలోని సర్వే నెం. 417/25లో 80 చ॥గ॥ల విస్తీర్ణములోని వార్డు నెం. 11, ఇంటి నెం. 11-217-2 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: దాత స్థలం, దక్షిణం: ముల్ల ఖాజా మొయిద్దీన్ ఇల్లు, తూర్పు: 4 గజాల రోడ్డు, పడమర: ముల్ల ఖలీద్ ఇల్లు. | | |
| 11 | **1. శ్రీ పఠాన్ ఆయుబ్ ఖాన్ తండ్రి పి. బషుఖాన్ (రుణగ్రహీత), 2. శ్రీమతి పఠాన్ మహబి భర్త పఠాన్ ఆయుబ్ ఖాన్ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 1-181-సి, ముబారక్‌పేట, సిరివెళ్ల (గ్రా॥ & మం॥), కర్నూలు జిల్లా - 518563. **రుణ ఖాతా నెంలు. AP/KUR/KURL/A000000900.** | 21-06-2025 రూ. 10,39,529/- | 09-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఆర్ఓ కర్నూలు, సిరివెళ్ల ఎస్ఆర్ఓ, నంద్యాల జిల్లా, సిరివెళ్ల (గ్రా॥ & మం॥), ముబారక్‌పేట, వార్డు నెం. 1, సర్వే నెం. 384/3లో 96.8 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 1-2028-1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: గఫ్ఫర్ ఇల్లు, దక్షిణం: షేక్ మహబూబ్ బాష ఇల్లు, తూర్పు: 3 గజాల వెడల్పు రాస్తా, పడమర: వై. గుర్రప్ప భూమి. | | |
| 12 | **1. శ్రీ పింజారి అబ్దుల్ అలి తండ్రి పి. మస్తాన్ వల్లి (రుణగ్రహీత), 2. శ్రీమతి పింజారి మలాన్ బి భర్త పి. బాబు మియా (సహ-రుణగ్రహీత), 3. శ్రీ పంజారి ఆదం అలి తండ్రి పి. మస్తాన్ వలి (సహ-రుణగ్రహీత),** అందరి నివాసం: ఇంటి నెం. 34-94-16, క్రాటిబాగ్, కర్నూలు టౌన్ & జిల్లా - 518001. **రుణ ఖాతా నెంలు. AP/KUR/KURL/A000000825.** | 20-06-2025 రూ. 28,35,604/- | 04-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఆర్ఓ కర్నూలు, ఎస్ఆర్ఓ కర్నూలు, కెఎంసి కర్నూలు జిల్లాలోని వార్డు నెం. 34, సర్వే నెం. 16, 41.66 చ॥గ॥7ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 16లోని ఇంటి నెం. 34/94-16, అసెస్‌మెంట్ నెం. 1016059064 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 21, దక్షిణం: రోడ్డు (రెక్టిఫికేషన్ ప్రకారం 12' రోడ్డు), తూర్పు: ప్లాట్ నెం. 15, పడమర: ప్లాట్ నెం. 17. | | |
| 13 | **1. శ్రీ షేక్ జమాల్ వలి తండ్రి ఎస్. జమాల్ (రుణగ్రహీత), 2. శ్రీ షేక్ జమాల్ తండ్రి ఎస్. హసన్ సాహెబ్ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 1-107, గుత్తి రోడ్, రైల్వే కాలనీ, డోన్, కర్నూలు జిల్లా -518222. **3. శ్రీమతి షేక్ చాదంగుల రేష్మ కేరాఫ్ ఎస్. జమాల్ వలి (సహ-రుణగ్రహీత),** నివాసం: ఇంటి నెం. 4-235-ఎ, వనం తోపు వీధి, సుల్లూరుపేట, నెల్లూరు జిల్లా - 524121. **రుణ ఖాతా నెంలు. AP/KUR/NDKT/A000000012.** | 21-06-2025 రూ. 13,48,658/- | 09-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఆర్ఓ కర్నూలు, ఎస్ఆర్ఓ డోన్, కర్నూలు జిల్లా, ట్రాలిమాన్ మద్దిలేటి వీధి, డోన్ గ్రా॥ మరియు నగరపంచాయతీ వద్ద సర్వే నెం. 517/బి1సి1లో 72 చ॥గ॥ల విస్తీర్ణములోని అసెస్‌మెంట్ నెం. 1125004232, డి.నెం. 1-107 గల భూమి మరియు భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రాస్తా, దక్షిణం: రాస్తా, తూర్పు: పింజారి పొట్టి బాష ఇల్లు, పడమర: సలీమ్ బాష ఇల్లు. | | |
| 14 | **1. శ్రీమతి షేక్ రజియ (రుణగ్రహీత), 2. శ్రీ కొత్తపల్లి అశోక్ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: 2-325, స్వస్తత సాల, చిడిగ, కాకినాడ రూరల్, ఆంధ్రప్రదేశ్ - 533006. **రుణ ఖాతా నెంలు. AP/RJM/KKND/A000000178.** | 18-06-2025 రూ. 32,12,208/- | 09-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** గతంలో తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ ఎస్ఆర్ఓ, గంగనపల్లి గ్రామం మరియు గ్రామపంచాయతీ లోని జిరాయిత్ మాగాణి పాత సర్వే నెం. 13/7, రివిజన్ సర్వే నెం. 13/7సిలో 166.66 చ॥గ॥లు లేదా 139.34 చ॥మీ॥ల స్థలంతో పాటు ఆర్‌సిసి రూఫ్ టెర్రస్ గృహము క్రింద ప్లాట్ నెం. 3, ఎ. 0.20 సెంట్ల భూమిని ఇళ్ల స్థలాలుగా విభజించిన ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సర్వే నెం. 13/6లోని 50 అడుగుల భూమి, పడమర: ప్లాట్ నెంలు. 1,2 లోని 50 అడుగుల స్థలం, ఉత్తరం: ప్లాట్ నెం. 4లోని 30 అడుగుల స్థలం, దక్షిణం: 30 అడుగుల రోడ్డు. విస్తీర్ణం: పైన పేర్కొన్న సరిహద్దులలో 166.66 చ॥గ॥లు లేదా 139.34 చ॥అ॥ల స్థలం విస్తీర్ణముతో పాటు ఆర్‌సిసి రూఫ్ టెర్రస్ ఇల్లు. | | |
| 15 | **1. శ్రీ కసిరెడ్డి ప్రభాకరరావ్ (రుణగ్రహీత), 2. శ్రీ కసిరెడ్డి అప్పలనాయుడు (సహ-రుణగ్రహీత), 3. శ్రీమతి కసిరెడ్డి భార్గవి (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: 5-75, మెయిన్ రోడ్, అనంతవరం, పద్మనాభం, ఆంధ్రప్రదేశ్ - 531219. **రుణ ఖాతా నెంలు. AP/VKP/VJNR/A000000309.** | 19-06-2025 రూ. 10,03,162/- | 07-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** విశాఖపట్నం జిల్లా, ఎస్ఆర్ఓ భీమునిపట్నం పరిమితులు, పద్మనాభం మండలం, అనంతవరం గ్రామ పంచాయతీ మరియు రెవెన్యూ, అనంతవరం, గ్రామం పరిధిలోని గ్రామకంఠం సర్వే నెం. 126, డోర్ నెం. 4-642, అసెస్‌మెంట్ నెం. 642, ఆర్‌సిసి స్లాబ్ గృహము విస్తీర్ణము 227.11 చ॥గ॥లు మరియు 916.4 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా కలిగిన ఆస్తి యావదాస్తి. స్థలం సరిహద్దులు: తూర్పు: లోకవరపు రామారావు యొక్క ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, దక్షిణం: లోకవరపు దేవి యొక్క ఖాళీ స్థలం, పడమర: లోకవరపు దేవి వ్యవసాయ భూమి, ఉత్తరం: కసిరెడ్డి ప్యాసేజ్‌లోని 8 అడుగుల వెడల్పు రాస్తా. | | |
| 16 | **1. శ్రీమతి సరస్వతుల ఉమా కుమారి (రుణగ్రహీత), 2. శ్రీ సరస్వతుల జనరార్దన రాజు (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: డోర్ నెం. 5/239/సి, ఎ టి ఎం ఎదురుగా, పాలకొండ రోడ్డు, రాజాం, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532127. **రుణ ఖాతా నెంలు. AP/VKP/VSKP/A000000267.** | 19-06-2025 రూ. 11,92,353/- | 07-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** విజయనగరం జిల్లా, విజయనగరం 1వ బిట్టు, తోటపాలెం, నాయుడు కాలనీ వద్ద సర్వే నెం. 89/10 భాగము, ప్లాట్ నెం. 77, డోర్ నెం. 8-30/1 ఆవరణములో మొత్తం 300 చ॥గ॥లలో 30 చ॥గ॥ల భూమిలో విభజించబడని మరియు పేర్కొనబడని వాటాతో కలిపి శ్రీ వెంకట పద్మ విహార్ గా పిలువబడే భవనములోని 1వ అంతస్తులోని 950 చ॥అ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. ఎఫ్-1 యావదాస్తి. భూమి సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 84, దక్షిణం: ప్లాట్ నెం. 78, పడమర: లేఅవుట్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.76. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, పడమ: ఫ్లాట్ నెం. ఎఫ్2 & ఎఫ్3, ఉత్తరం: ఖాళీ ప్రదేశం. | | |
| 17 | **1. శ్రీ తగ్గులె నాగరాజు తండ్రి టి. అంగినయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి తగ్గులె వీరవర్ధ భర్త తగ్గులె నాగరాజు (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 2-39, పొట్లపాడు గ్రా॥, దేవనకొండ మం॥, పెద్దమ్మవ్వ దేవాలయం దగ్గర, కర్నూలు జిల్లా - 518350. **రుణ ఖాతా నెంలు. AP/KUR/KURL/A000000906.** | 17-06-2025 రూ. 7,93,763/- | 09-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఆర్ఓ కర్నూలు, కర్నూలు, ఎస్ఆర్ఓ పత్తికొండ, దేవనకొండ మం॥, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 6482/2023, పెద్దమ్మవ్వ దేవాలయం దగ్గర, పోట్లపాడు గ్రా॥, జిల్లా, సర్వే నెం. 75లో 69.44 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 2/39 (అసెస్‌మెంట్ నెం. 13) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: బోయ గోవిందు ఇల్లు, దక్షిణం: రాస్తా, తూర్పు: రాస్తా, పడమర: రాస్తా. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 10.10.2025, సం/- (అధీకృత అధికారి) - హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సంపాదకీయం

## సంక్షేమ హాస్టళ్ల తీరు మారేదెప్పుడు?

సంక్షేమ హాస్టళ్లు ప్రాణాలు తీస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో పిల్లలు ఇటీవలి కాలంలో మృత్యు ఒడికి చేరారు. ఇందుకు రకరకాల కారణాలు ఉన్నాయి. అయితే అన్ని కారణాలు ఒకే విధంగా ఉన్నాయి. ఇందులో సర్కార్ వారి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. విద్యారంగం, సంక్షేమ హాస్టళ్ల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల్లో నిర్లక్ష్యం తాండవిస్తోంది. ఓట్ల పథకాలపై ఉన్న శ్రద్ధ హాస్టళ్లపై లేదు. పాఠశాలల అభివృద్ధిపై లేదు. వైద్యరంగం అభివృద్ధిపై లేదు. సర్కార్ వారి మాటలు నమ్మి పిల్లలను హాస్టళ్లకు పంపిన తల్లిదండ్రులు క్షోభకు గురవుతున్నారు. సాంఘిక, ఆర్థిక అసమానతల కారణంగా చదువులు అర్థాంతరంగా ఆగిపోకూడదన్న సంకల్పంతో గురుకులాలు, వసతి గృహాలు ఏర్పాటయ్యాయి. ఆరోగ్యకరమైన, గౌరవ ప్రదమైన, స్వేచ్ఛాయుత పరిస్థితుల్లో ఎదిగే అవకాశాలను, సౌకర్యాలను పిల్లలకు అందిస్తూ ఉన్నత విద్యావంతులను చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అణగారిన వర్గాల విద్య, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సామాజిక అన్యాయం, దోపిడీల నుంచి వారిని రక్షించాల్సి ఉంది. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానాలతో విద్య అంగడి సరుకుగా మారిపోయింది. రాజ్యాంగం నిర్దేశించిన కర్తవ్యాల అమలు ఊసేలేదు. సరళీకరణ విధానాలతో కుటుంబాలు గడవడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో పేద, అణగారిన వర్గాలకు చెందిన లక్షల మందికిపైగా పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లే ఆధారమవుతున్నాయి. వీటికి సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడం, డైట్ ఛార్జీలు చెల్లించకపోవడం ఆనవాయితీగా మారిపోయింది. మెనూ అమలు ఊసేలేదు. పౌష్టికాహారం అందకపోవడం, తాగునీటి కాలుష్యం, అపరిశుభ్రత తదితర కారణాల వల్ల తరచూ అతిసార, విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులకు గురవడం సర్వసాధారణమైపోయింది. విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనలు సైతం వెలుగుచూస్తున్నాయి. తెలంగాణలో ఘనత వహించిన కెసిఆర్ పాలనలో హాస్టళ్లు ఘనంగా వెలిగాయని, ఇప్పుడు హాస్టళ్లలో మరణ మృదంగం మోగుతోందని ఇటీవలి కాలంలో కెటిఆర్ బృందం ఘోషించింది. మరి పదేళ్లలో హాస్టళ్లు బాగుంటే..బాగుచేసి ఉంటే ఇప్పుడే ఎందుకు ఈ అధ్వాన్న పరిస్థితి వచ్చిందో నాటి బిఆర్ఎస్ పాలకులు చెప్పలేకపోయారు. పదేళ్ల అధికారం మత్తులో అంతా బాగుందని ప్రచారం చేసుకున్నారు. బంగారు పళ్లెంలో పిల్లలు భోంచేస్తున్నారని బిల్డప్ ఇచ్చారు. ఇక ఇప్పుడ రేవంత సర్కార్ కూడా అంతకు మించి అన్నట్లుగా వ్యవహరిస్తోంది. రకరకాల స్కూళ్ల పేరుతో ఊదరగొడుతోంది. స్కూళ్లనే అభివృద్ధి చేసి,పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేసి,హాస్టళ్లను తగ్గించాలన్న ప్రణాళిక ఉన్నట్లు చెప్పారు. కానీ అలా జరగలేదు. స్కూళ్లలోనే హాస్టల్ వసతులు కల్పించి, పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేస్తామన్న ఆలోచన బాగానే ఉన్నా అదీ కార్యరూపం దాల్చలేదు. కస్మోటిక్ ఛార్జీలు పెంచామని చెప్పారు. కానీ ఏ హాస్టల్‌లో ఏ మేరకు సౌకర్యాలు ఉన్నాయో గుర్తించడం లేదు. అందరి సంక్షేమమే తమ లక్ష్యమంటూ ఊదరగొడుతున్న ప్రభుత్వాలు అధికారం అనుభవించడం కోసం నానా కబుర్లు చెప్పి కాలం గడిపేస్తున్నారు. చంద్రబాబు సమీక్షించని రంగం లేదు. అలాగే అడుగు ముందుకు పడిన దాఖలాలు కూడా లేవు. దీంతో హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటున్న చిన్నారుల ఆలనా పాలనా పట్టించుకునే వారే లేకుండా పోయారుజ ఏళ్ల తరబడి కలుషిత నీరు తాగుతున్నా, మెనూ ప్రకారం ఆహారం అందకపోయినా, హైకోర్టు చీవాట్లు పెట్టినా పరిస్థితుల్లో మార్పేమీ రావడం లేదు. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇటీవల ఓ గిరిజన హాస్టల్‌లో ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. మంత్రులు వెళ్లి పరామర్శించారు. హాస్టళ్లను తనిఖీ చేశారు. కానీ మార్పు లేదు. పార్వతీపురం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కలుషిత నీరు తాగడం వల్లే 9, 10 తరగతులు చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారు. 5వ తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువుతున్న 611 మంది బాలికల్లో 140 మంది పచ్చకామెర్లకు గురై జిల్లా కేంద్ర, విశాఖ కెజిహెచ్‌లలో చికిత్స పొందుతున్నారు.విద్యార్థులకు తగినన్ని మరుగుదొడ్లు, బాత్రూమ్‌లు లేకపోతే ఎలా? అవసాన దశలో ఉన్న హాస్టల్ భవనాలు కూలిపోతే విద్యార్థులేం కావాలి? మన ఇంట్లో పిల్లల్ని నేలపై పడుకో బెడతామా? ఏటా ప్రభుత్వం కేటాయించే కోట్ల రూపాయలు ఏమవుతున్నాయి? అన్నదానికి సమాధానం లేదు.పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు లేదనడానికి కురుపాం హాస్టల్ దుస్థితే నిదర్శనం. ఆర్ఓ సిస్టమ్ పాడై, పరిశుభ్రమైన తాగునీరు అందుబాట్లో లేకపోవడమే విద్యార్థినుల ప్రాణాంతక పచ్చకామెర్లకు ప్రధాన కారణం. పిల్లలు ఇళ్ల వద్ద చనిపోతే ప్రభుత్వానిది బాధ్యతెలా అవుతుందని, నష్టపరిహారం ఎలా ఇస్తామని పార్వతీపురం జిల్లాకే చెందిన రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి వ్యాఖ్యానించారు. కనీస మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యం వల్లే వారు హాస్టళ్లలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారన్న విషయాన్ని పట్టించుకోక పోవడం సమంజసమా? బాధితులు, గిరిజనులు డిమాండ్ చేసిన విధంగా? మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించడంతోపాటు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. పిల్లలకు, వృద్ధులకు హాస్టళ్లు ఉన్నాయని, పశువులకు కూడా హాస్టళ్లు ఏర్పాటు చేస్తామని ఇటీవల సిఎం చ చంద్రబాబు ప్రకటించారు. పిల్లల హాస్టళ్లను మెరుగుచేయకుండా పశువులకు హాస్టల్ అనడం సమంజస మేనా? ఆర్థిక, సామాజిక అంతరాలకు అతీతంగా నవతరాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగితేనే ఇటువంటి పరిస్థితులను అధిగమించగలం. ఆ దిశగా ప్రజలంతా సంఘటితంగా ఒత్తిడి తేవాలి. ప్రభుత్వాలు కూడా ఇంకా ఎంతోకాలం మభ్య పెట్టే పనులు మానుకోవాలి. స్కూళ్లను బలోపేతం చేసే యత్నాలు ముమ్మరం చేయాలి. నిధులు కేటాయించాలి. అప్పుడే భావితరం ఆరోగ్యవంతంగా చదువుకుని సమాజంలోకి అడుగపెట్టగలదు.

# ముంబైలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్ మోడీ స్వాగతం

**-ఇరుదేశాల సంబంధాలు బలోపేతంపై స్టార్మర్ వ్యాఖ్యలు**

**-భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని కితాబు**






**ముంబై,అక్టోబర్9(నినాదం):** రెండు రోజుల పర్యటనలో భాగంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో గురు వారం ముంబయిలో ప్రధాని మోదీ-స్టార్మర్ భేటీ అయ్యారు. ఈ సమావేశం కోసం రాజ్‌భవన్‌కు వచ్చిన యూకే ప్రధానిని మోదీ స్వాగతించారు. దీనికి సంబంధించిన చిత్రాలను విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. రెండు దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం కలసికట్టుగా అని రాసుకొచ్చారు. జులైలో భారత్-బ్రిటన్ మధ్య 'స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం' (ఎఫ్‌టీఏ) కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో ఇరుదేశాల ఉత్పత్తులకు పరస్పర మార్కెట్ ప్రవేశం సులభతరం అవుతుందని అప్పట్లో ఇరుదేశాలు ప్రకటించాయి. ఈ ఒప్పందం నేపథ్యంలోనే 125 మంది ప్రతినిధుల బృందంతో స్టార్మర్ భారత్‌కు వచ్చారు. 2028 నాటికి ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతున్న భారత్‌తో బ్రిటన్ ఒప్పందం.. పురోభివృద్ధికి లాంచ్‌పాడ్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఐరోపా సమాఖ్య(ఈయూ) నుంచి తాము వైదొలిగిన తర్వాత భారత్‌తో కుదిరిన ఒప్పందం కీలకమైందన్నారు. బ్రిటన్ ఎగుమతి చేస్తున్న ఉత్పత్తులపై భారత్ సగటు టారిఫ్ 15శాతం నుంచి 3 శాతానికి తగ్గనుందని యూకే ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. ద్వైపాక్షిక బంధాలను మరింత విస్తృతం చేయడంపై తాజాగా మోదీ-స్టార్మర్ చర్చలు జరుపుతున్నారు. ముంబయిలోని రాజ్‌భవన్‌లో ఇరు దేశాధినేతలు సమావేశం జరిపారు. అనంతరం సంయుక్త మీడి యా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టార్మర్ మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను ప్రశంసించారు. ఈ ప్రయాణంలో తాము భాగస్వామిగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. 2028 నాటికి మూడో ఆర్థికశక్తిగా ఎదగాలని లక్ష్యం పెట్టుకున్న ప్రధాని మోదీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చిన తర్వాత ఈ పరిస్థితులను చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునేందుకు వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ ప్రయాణంలో మేము భాగం కావాలనుకుంటున్నాం. వికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తోందన్న నమ్మకం ఉంది' అని కీర్ స్టార్మర్ ప్రశంసించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతో ఇటీవల భారత్‌పై ట్రంప్ విరుచుకుపడిన సంగతి తెలిసిందే. రష్యా, భారత్..వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశమున్నదని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు భారత్ ధీటుగా బదులిచ్చింది. తాజాగా యూకే ప్రధాని కూడా ట్రంప్ వ్యాఖ్యలను పరోక్షంగా ఉద్దేశిస్తూ కౌంటర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. భారత్-యూకే మధ్య ఖరారైన వాణిజ్య ఒప్పందం గురించి కీర్ స్టార్మర్ ప్రస్తావించారు. ఇరు దేశాల సంబంధాల్లో ఇదో ఓ చారిత్రక మైలురాయి అని అభివర్ణించారు. అంతేగాక, నాణ్యమైన ఉన్నత విద్యకు ఈ రోజుల్లో డిమాండ్ పెరుగుతోందని, అందుకే భారత్‌లో మరిన్ని బ్రిటిష్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సాంకేతికత, సృజనాత్మకత, కృత్రిమమేధలో భారత్, యూకేల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని తెలిపారు.

# ప్రజల పాటలో సజీవి ...

**( 10 అక్టోబర్ తొలి తరం తెలంగాణ ప్రజా వాగ్గేయకారుడు సుద్దాల హనుమంతు వర్ధంతి సందర్భంగా )**



లక్ష్యాన్నే పదునైన ఆయుధంగా మలచుకొని, నిత్యచైతన్యాన్ని ఇంధనంగా మార్చుకొని ఎన్నెన్నో ఉద్విగ్న భరితమైన అగ్ని కణాల వంటి పాటలను వెలకట్టలేని నిధులుగా అందించిన కవి యోధుడు సుద్దాల హనుమంతు. పాడుకోవడానికి అనువుగా ఉండే పాటల్ని రాసి ప్రజలతో పాడించి ప్రజాస్వామ్య భావజాలాన్ని వారి హృదయాలలో నాట్లుగా వేసిన ధీశాలి. కవై, కళాకారుడై, జానపద నిర్దేశకుడవడం వల్ల హనుమంతులోని విలక్షణత, ఎదిరింపు, తెగింపు ఆయన నైజం కనుక ఆయన కలం ఒలికిన, గళం పలికిన ప్రతిపాటా అన్యాయంపై, దోపిడీలపై తిరుగుబాటు బావుటా ఎగరేసింది. హేతువాదిగా తన మార్గాన్ని మలచుకొని విభిన్న తలను తన సాహిత్యంలో కనబరిచారు. సరళమైన నిత్య వ్యవహారిక పదాలు ఆయనకు నేస్తాలు కనుకే ఆ పాటలు ప్రజల గుండెలపై గంతులేశాయి. తాను ఏదో కావాలన్న తత్త్వం కన్నా అన్యాయం మాసిపోయి సమానత్వ సమాజానికి పోరు తొవ్వి నీళ్ళు పోసి పచ్చని మొక్కను ఎదిగించి పూలు పూయించాలన్నదే ఆయన తపన. చైతన్య గీతాలు, బుర్రకథ, గొల్ల సుద్దులు, పిట్టల దొర, యక్షగానం వంటి కళా రూపాలతో ప్రజల్లో ఆలోచనల ధైర్యాగ్నిని పుట్టించిన పాటల బడబాగ్ని హనుమంతు. పాటను రాయడమే కాదు రాగంతో ఆకట్టుకునేలా పాడడం, అభినయించడం ఆయనకే సొంతమైన ప్రత్యేకత. మనిషి మనుగడకు ఆధారమవ్వాల్సిన మట్టిని ఆ మనుష్యులకు దూరం చేసి వారి మీదే పెత్తనం చేస్తూ బానిసలుగా మార్చుకొని వారితో గొడ్డు చాకిరీ చేయించి ఆకలి అని అడిగినందుకు మోకాళ్లు, మోచేతుల్ని చితగొట్టి తాళ్లతో కట్టేసి గుండాలతో లాల్ ఖానాకు గొరగొరా ఈడ్చుకెళ్లి ఒక పెద్ద బండను వీపుపై ఎక్కించి ఎర్రటి ఎండలో సాయంత్రం వరకు నిలిచోబెట్టి రాయి క్రిందపడితే చింత బరికెలతో దెబ్బలు కొట్టిన నిజాం జవాన్ల అమానవీయ తీరుపై నిరసన గళం వినిపించిన హనుమంతు ఇంత గంజి పొయ్యిమన్నందుకే ఇంత పాపమా అని సూటిగా, ధీటుగా ప్రశ్నించారు. 7వ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ తీసుకొచ్చిన గస్తే నిషాన్ తిర్వాన్ వంటి నిర్బంధ చట్టాలు, పల్లెల్లో ఎక్కడ చూసినా వెట్టిచాకిరితో దౌర్జన్యాలు, పండిన పంటలపై 4 రకాల శిస్తుల వసూలు, పంటలు పండకపోయినా కౌలు బాకీ వసూలు చేసే దోపిడీ, భూమి సాగుపై ప్రాంసరీ నోటు రాసి తీసుకున్న డబ్బుపై వసూలు చేసే వడ్డీ దోపిడీ, ధాన్యం కొనుగోలులో దొర గడీలో కొలత కుండ మార్చి మరో కుండ పెట్టి కొలిచి రైతును నిట్టనిలువుగా చేసే నాగుదోపిడి... దున్నడానికి దుక్కెడు భూమి లేక, తినడానికి బువ్వ, ఉండటానికి గుడిసె లేక ఆకలో అని ప్రజలంటుంటే... జుట్టు పన్ను, పెండ్లి పన్ను, సమర్త పన్ను, రోలు పన్ను, రోకటి పన్ను అంటూ ప్రజల్ని పన్నులతో చిత్రహింసలు పెడుతూ వెట్టి చాకిరీలోకి నెట్టేస్తుంటే.. ఒకరో ఇద్దరో కాదు తెలంగాణలోని మాల, మాదిగ, మంగళి, కుమ్మరి, కమ్మర, కంసలి, గొల్ల, బైండ్ల, సాలె, పంబాల, తుంబళ్ళ, ఎరుకల, చాకలి, బ్యాగరి, వడ్రంగి, నీరుడు, ఏర్పులజోగు, పోతరాజు, కోమిటి, బ్రాహ్మణ వంటి దాదాపు 24 కులాలు వెట్టిలో బతుకులు తెల్లార్చుకుంటుంటే.. దొరా కాళ్లు మొక్కుతూ నీ బాంచను.. ఒలిశన్ని రోజులాయె ఇంత గంజి తాగి అని జవాను పాదాలపై పడిన ఎండిన డొక్కలను నిర్లక్ష్యంగా తన్ని ఆరే బద్మాష్ అరంజాదే నక్రకర్తా అంటూ వెట్టి కోసం వీధుల్లో ఈడ్చుకుంటూ వెళ్తున్న అకృత్యంపై ఎర్రబడి పాటై ప్రశ్నించి నిలదీసిన ధైర్యవంతుడు హనుమంతు. పాటను ఈటెగా మలిచి బక్కచిక్కిన దేహాలకు చైతన్యాన్ని ప్రేరకంగా అందించి ధిక్కార స్వరాన్ని వినిపించిన అతను ప్రజాక్షేత్ర యోధుడు. బానిస ప్రజా విముక్తికై, సమ సమాజ స్థాపనకై , భూమికై, భుక్తికై, స్వాతంత్ర్య సముపార్జనకై విజయ ఢంకాగా మారి తెలంగాణ సాయుధ పోరాట మహోద్యమానికి బాటలు వేసిన పాట సుద్దాలది. రైతులు పస్తులుండే దశ నుంచి ప్రశ్నించే దశకు, రైతు కూలీలు నిరంకుశ వ్యవస్థపై తిరగబడడానికి ఆయన పాట బాసటగా నిలిచింది. ప్రజలతో మమేకమై వారికి అండగా నిలుస్తూ జీవన శైలికి మార్పులను సంతరించి పెట్టిన ఆయనే ఒక గొప్ప సృజనశీలి.

ఎన్నో ఆశలతో చమటోడ్చి
దున్నుకున్న బంజరు భూమి
కన్నుగుట్టి మాయలు బన్ని
తన్ని గుంజుకునే భూస్వామి
అన్నా నీవు కన్న కలలు
అన్ని వ్యర్థమాయె గదో వ్యవసాయ కూలీ

అంటూ భూస్వామ్యంలో దొరల ఆగడాలను, వ్యవసాయ కూలీల పరిస్థితిని హనుమంతు చెప్పారు. రణభేరి మ్రోగింది తెలుగోడా, ఈ నిజాం ఎవడురా లెమ్ము తెలుగు వీరుడా రణమ్ము చేయ లెమ్మురా అని సమర శంఖం ఊదుతారు. నిజాముతో ప్రతి బజారులో మా ధ్వజం ఎర్రనిది ఎగరేస్తాం అని నిర్భయంగా చెప్పారు. ఆత్మ విశ్వాసం నిండుగా, మెండుగా కలిగిన యోధునిగా హన్మంతు ఈ పాటలో కనిపిస్తారు. పల్లెల్లో బీద పిల్లలు చాలీచాలని జీతం తీసుకుంటూ యజమానుల వేధింపులను భరిస్తూ బడికి దూరమై బ్రతుకు భారం చేసుకుని కుములుతున్న పరిస్థితిపై ఆయన కట్టిన పల్లెటూరి పిల్లగాడా పాట ఓ కన్నీటి మూట.

చాలిచాలని చింపులంగి
సగము ఖాళీ చల్లగాలి
గోనె చింపు కొప్పెర కొట్టావా
ఓ పాలబుగ్గల జీతగాడ
దానికి చిల్లులెన్నో లెక్కపెట్టావా
నీకు జీతం నెలకు కుంచెం
తాలుపరిపిడి కల్తిగ్రాసం

కొలువగా సేరు తక్కువ వచ్చిందా ఓ పాలబుగ్గల జీతగాడ తలచుకుంటే దుఃఖ మొచ్చిందా అని జీతగాని జీవితం వెలుగులేనిదన్న నగ్న సత్యాన్ని చెబుతూ నీకు చేతి కర్రే తోడయ్యిందా అని హనుమంతు చెప్పలేనంత ఆవేదన చెందారు. దొడ్డికీవే దొరవైపోయావా అంటూ పాలబుగ్గల జీతగాడి కోసం బాధపడ్డారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలనే ఆలోచనల్ని బలంగా రేకెత్తింపజేశారు. అర్థాకలి బాధలు తీరాలంటారు. ప్రజా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం సాధిస్తాం... వేయ్ వేయ్ వేయ్‌రా దెబ్బకు దెబ్బ వేయ్‌వేయ్.. వెట్టి చాకిరి విధానమో రైతన్నా ఎంత చెప్పినా తీరదో కూలన్నా... జోహార్లు జోహార్లు జోహార్లు అమర వీరులారా మీకు జోహార్లు... అవునంటావా ఇది కాదంటావా మరి ఏమంటావో... పెత్తనమా దొరత నమా... మంటలు మంటలు దేశమంతటా ఆకలి మంటలు... వారెవ్వా వహ్వారెవ్వా కన్నుల్లో ధగధగ, కడుపుల్లో భుగభుగ... ఇలాంటి ఎన్నెన్నో ఆణిము త్యాల లాంటి పాటల్ని ఊటెల్లా ప్రయోగించిన ఉద్యమశీలి హనుమంతు.

-డా. తిరునగరి శ్రీనివాస్
9441464764

# రుణాలు అందించడంలో బ్యాంకర్ల సేవలు భేష్

రాష్ట్ర లావ్యాప్తంగా రుణాల మంజూరులో టీజీబీ ముందంజలో ఉందని తెలుస్తుంది. 32 శాతం రుణా లతో వ్యాపారుల పక్షపాతిగా పేరు తెచ్చుకుందిఆర్థిక స్వావలంబన దిశగా వ్యాపారులకు చిరు వ్యాపారులకు రుణాలు ఇచ్చి వారి ఆర్థిక ప్రగతికి ఉపకరించే కేంద్రప్రభుత్వ పథకం 'ప్రధానమంత్రి ముద్ర యోజన' బ్యాంకర్ల సహాయ సహకారాలతో ప్రజల మన్ననలు పొందుతోంది. అన్ని జిల్లాలోని బ్యాంకులు ముందుకు వచ్చి సకాలంలో రుణాలు మంజూరు చేస్తే వ్యాపారుల ఆర్థిక ప్రగతికి మరింతగా తోడ్పాటు అందేది. కొన్ని బ్యాంకులు మొక్కుబడిగా రుణాలు మంజూరు చేస్తుండటంతో ప్రభుత్వ పథకం లక్ష్యం జిల్లాలో సంపూర్ణం కావడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.వడ్డీ వ్యాపారుల చేతుల్లో చిక్కుకొని బతుకులు బుగ్గిపాలు చేసుకుంటున్న చిరువ్యాపారులకు ఆర్థికంగా తోడ్పాడు టునందించే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 'ప్రధాన మంత్రి ముద్ర యోజన' పథకాన్ని ప్రారంభించింది. సేవారంగం, ఉత్పత్తి రంగాలకు చెందిన వ్యాపారస్తులకు అవసరమైన రుణాలు అందించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం. ఇందులో భాగంగా చిరు వ్యాపారులు సమీపంలోని బ్యాంకుల్లోనే ఎలాంటి పూచీకత్తు లేకుండా రుణం పొందే వెసులుబాటు కల్పించింది. అయితే కొన్ని జిల్లాల్లో మాత్రం ఈ పథకం ఆశించిన స్థాయిలో లక్ష్యం చేరడం లేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. పలువురు బ్యాంకర్లు అర్హులైన వ్యాపారులకు రుణాలు పంపిణీ చేయడంలో అనవసరమైన మెలికలు పెడుతున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**మూడు విభాగాల్లో రుణాలు మంజూరు..**
ముద్ర యోజన కింద శిశు, కిషోర్, తరుణ్ విభాగాల్లో రైతులకు రుణాలు అందించాల్సి ఉంది. వీటిలో శిశు పథకం కింద 50వేల రూపాయలు, కిషోర్ పథకంలో ఐదు లక్షల రూపాయలు, తరుణ్‌లో భాగంగా పది లక్షల రూపాయల వరకు రుణాలు మంజూరు చేస్తారు. ఆయా విభాగాల్లో అర్హతగల వ్యాపారులు వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు పొంది వ్యాపారాలను అభివృద్ధి చేసుకునేందుకు వెసులుబాటు ఉంది. అయితే కొన్నిచోట్ల బ్యాంకర్లు నిర్ణయించిన మేరకు పూర్తిస్థాయిలో రుణం మంజూరు చేయడం లేదని తెలుస్తోంది. శిశు పథకం కింద రూ. 50వేలు రుణం ఇవ్వాల్సి ఉండగా కొన్ని బ్యాంకులు మాత్రం రూ. 25వేల నుంచి 30వేల వరకే ఇస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే కిషోర్, తరుణ్ పథకాల్లోనూ అదే పద్ధతి అవలంభిస్తున్నట్లు సమాచారం. కొన్ని జిల్లలాలో అన్ని రకాల బ్యాంకుల శాఖలు 28 వరకు ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం లో ఆయా బ్యాంకులు వ్యక్తిగతంగా గరిష్టంగా 12 శాతం మేర మాత్రమే రుణాలు మంజూరు చేశాయి. దీనికి 'సిబిల్' స్కోర్ ప్రధాన సమస్యగా మారినట్లు తెలుస్తోంది. గతంలో బ్యాంకుల్లో రుణాలు పొందిన వ్యాపా రులు సకాలంలో నెలవారీ వాయిదాలు సకాలంలో చెల్లించకపోవడంతో చాలామంది వ్యాపారుల సిబిల్ స్కోరు పడిపోయినట్లు తెలుస్తోంది. దీంతో ఆయా వ్యాపారులకు తిరిగి రుణాలు మంజూరు చేసేందుకు కొన్ని బ్యాంకులు కొంతమేర వెనుకంజ వేస్తున్నట్లు సమాచారం.

**రుణాల మంజూరులో టీజీబీ ముందంజ...**
ముద్ర యోజన పథకం కింద వివిధ రంగాలకు చెందిన వ్యాపారుల కు రుణాలు మంజూరు చేయడంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టీజీబీ) ముందంజలో ఉంది. రుణాల విషయంలో వ్యాపారులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్న ఏకైక బ్యాంకుగా టీజీబీ పేరు ప్రఖ్యాతు లను సొంతం చేసుకుంది. టీజీబీ బ్యాంకుకు బ్రాంచి కార్యాలయాలు అధికంగా ఉండటంతో ఎక్కడికక్కడే వ్యాపారులకు సేవలు అందుబాట్లులో ఉంటున్నాయి. గత ఆర్థిక సంవత్సరం జిల్లాలోని అన్ని బ్యాంకుల శాఖలతో పోల్చితే టీజీబీ 32.67 శాతం రుణాల మంజూరు చేసిందని తెలుస్తుంది కొన్ని జిల్లాల్లో వ్యాపారులకు కోట్ల రుణాలు మంజూరు చేసిన టీజీబీ అగ్రస్థానంలో నిలిచింది.

**అవగాహనలేమి కూడా కారణం...**
చిరు వ్యాపారులకు సకాలంలో సులువుగా రుణాలు అందించే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ముద్ర యోజనపై సరైన అవగాహనలేక వ్యాపా రుల నుంచి ఆశించినమేర స్పందన రావడంలేదని తెలుస్తోంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న పథకాలపై ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండటంలేదని తెలుస్తోం ది. చిరువ్యాపారులను ఆదుకొనే ముద్ర యోజనపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తే మరింత ప్రయోజన కారిగా మారే అవకాశం ఉంది.

-కామిడి సతీష్ రెడ్డి
జయశంకర్ భూపాల్ పల్లి 9848445134

# భారతదేశంలో నిరుద్యోగ సమస్య నివారణ చర్యలు




ఒక దేశ వర్తమానం భవిష్యత్తు జీవనాన్ని ప్రభావితం చేసే దురదృష్టకరమైన సమస్యలలో ప్రధానమైన సమస్య నిరుద్యోగ సమస్య. పలు అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ సమస్య తీవ్ర రూపం దాల్చి అనేక సరికొత్త సమస్యలను సృష్టిస్తుంది. నిరుద్యోగం అనేది సమస్యల కే సమస్య మన యువకులకు తీవ్రమైన ఆర్థిక సమస్యలను సృష్టిస్తుంది. విద్యావంతులైన యువకులను పొందవలసిన సౌకర్యాలు పొందలేనిదే వారిలో పెరుగుతున్న అసంతృప్తి వారు త్వరితగతన ఇతర పనులలోకి మారడానికి దారి తీసింది అని మాజీ రాష్ట్రపతి వి వి గిరి పేర్కొన్నారు. నిరుద్యోగుల అపార మానవ వనరులను నిరుపయోగంగా ఉండడం వల్ల ఆర్థిక అభివృద్ధి కూడా కుంటూ పడుతున్నాయి. అంటే నిరుద్యోగం అనేది ఒక సాంఘిక ఆర్థిక సమస్య కాబట్టి దీనిని పరిష్కారం కనుక్కోవలసిన అవసరం ప్రస్తుతం ఎంతైనా ఉంది. పనిచేసే వయసులో అంటే 15 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల మధ్య వయసు కలిగి పని చేయగలిగే సామర్థ్యం పని చేయాలని కోరిక ఉన్న వ్యక్తులకు మార్కెట్లో నెలకొన్న వేతన రేట్ల వద్ద పని లభించని పరిస్థితిని నిరుద్యోగ సమస్య అంటారు. 15 సంవత్సరాలు తక్కువగా ఉండి పిల్లల్లో 50 సంవత్సరాలు ఉండే వృద్ధుల్లో పని చేసే సామర్థ్యం కోరిక ఉన్నప్పటికీ ఆ స్థితిని నిరుద్యోగత అనిపించుకోదు. నిరుద్యోగ సమస్య అన్ని దేశాల్లోనూ అన్ని కాలాలను ఒకే విధంగా ఉండదు. అభివృద్ధి చెందిన దేశాల్లో నిరుద్యోగ సమస్య ఒక విధంగాను అభివృద్ధి చెందుతున్న దేశాలలో మరొక విధంగా ఉంటుంది. అలాగే ఒక దేశంలో కాలక్రమమైన నిరుద్యోగ సమస్య స్వభావాలు రూపాలు మారవచ్చు. కాబట్టి ఆర్థికవేత్తలు నిరుద్యోగతను వివిధ రకాలుగా విభజించారు. అభివృద్ధి చెందిన దేశాలలో నిరుద్యోగిత నిస్వచ్ఛంద నిరుద్యోగిత అని చక్రియ నిరుద్యోగత అని పిలుస్తారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వ్యవస్థ పరమైన నిరుద్యోగిత ప్రత్యన్న నిరుద్యోగత అని అల్ప నిరుద్యోగత అనిసంబంధ నిరుద్యోగితఅని రకరకాలుగా పిలుస్తున్నారు. నిరుద్యోత ని స్వచ్ఛంద నిరుద్యోగత అని 2. సంగ్రుప్త నిరుద్యోగత 3. చక్రియ నిరుద్యోగత4. వ్యవస్థాపరమైన నిరుద్యోగత అని పిలుస్తున్నారు. ప్రచ్ఛన్న నిరుద్యోగత అని అల్ప నిరుద్యోగత అని రుతు సంబంధ నిరుద్యోగత అని విద్యావంతులలో నిరుద్యోగితను రకరకాలుగా విభజించారు. **భారత దేశంలో నిరుద్యోగిత అంచనాలు పోకడలు:** భారతదేశంలో ప్రణాళికా సంఘం ఏర్పడే వరకు నిరుద్యోగతపు సంబంధించిన గణాంకాలను తెలియజేసే సరియైన సమాచారం లేదు. ప్రణాళికలను ప్రారంభించిన తర్వాత వివిధ సంస్థలు వ్యక్తులు అనేక రకాలైన పద్ధతులలో నిరుద్యోగులను అంచనా వేశారు. వాటిలో ముఖ్యమైనది జాతీయ నమూనా సర్వే వ్యవస్థ (నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్) నిరుద్యోగతను పరిశీలించడానికి నియమించిన నిపుణుల బృందం సలహా మేరకు జాతీయ నమూనా సర్వే వ్యవస్థ మన దేశ పరిస్థితులకు అనుగుణంగా నిరుద్యోగతను మూడు విభాగాలుగా విభజించింది. అది ఒకటి సాధారణ స్థితి నిరుద్యోగత, రెండు వారం వారి స్థితి నిరుద్యోగత మూడు రోజువారి స్థితి నిరుద్యోగిత తదితర నిరుద్యోగత భారతదేశంలో ఉన్నాయి. జాతీయ నమూనా సర్వే వ్యవస్థ పంచవర్ష ప్రణాళిక క్రమంగా జులై 2004 జూన్ నుండి 2005 సంవత్సరంలో నిర్వహించిన 61వ రౌండ్ అంచనాల ప్రకారం ఉద్యోగ కల్పన 1993బి 1994బి 1999బి2,000 లో సంవత్సరాల మధ్య కంటే 1999 టు 2004బి 2005 సంవత్సరాల మధ్య ఎక్కువ రేట్లు పెరిగినట్టు తెలుస్తుంది. అయినప్పటికీ శ్రామిక శక్తి ఎక్కువగా ఉండటం వల్ల నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగింది.

**భారతదేశంలో నిరుద్యోగ సమస్య...**
**కారణాలు:** నిరుద్యోగ సమస్యకు అనేక సాంఘిక ఆర్థిక వ్యవస్థాపరమైన కారణాలు ఉన్నాయి. వాటిలో ఒకటి జనాభా పెరుగుదల భారతదేశంలో జనాభా విస్ఫుటనం కారణంగా జనాభాతో పాటు శ్రామికుల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. 2021 జనాభా లెక్కల ప్రకారం మొత్తం 1910 మిలియన్ జనాభాలో 15 సంవత్సరాల నుండి 64 సంవత్సరాల మధ్య ఉండే శ్రామికుల సంఖ్య 781 మిలియన్లు. ఇంత భారీ సంఖ్యలో ఉండే జనాభా సమస్యకు ఉపాధి కల్పించడం చాలా దుర్లభమైన పని. గ్రామీణ ప్రాంతాల్లో 1983 నుంచి 93 మధ్య 1.75 శాతంగా ఉన్న ఉపాధి పెరుగుదల రేటు 1993 టు 2000 సంవత్సరం మధ్య 0.66 శాతానికి క్షీణించింది. అలాగే పట్టణ ప్రాంతంలో కూడా 83 నుండి 93 మధ్య 3.27 శాతానికి దిగజారింది. 2. వ్యవసాయ రంగంపై అతిగా ఆధార పడడం కూడా నిరుద్యోగ సమస్యకు ఒక కారణం 3. విద్యా విధానం4. మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతులు వల్ల కూడా నిరుద్యోగ సమస్య తీవ్రమైంది. 5. భారతదేశంలో ఆర్థిక అభివృద్ధిపై కూడా నిరుద్యోగ సమస్య ప్రధాన భూమిక పోషిస్తుంది 6. భారతదేశంలో శిక్షణ వసతుల కొరత కూడా నిరుద్యోగ సమస్యకు ప్రధాన కారణాలయ్యాయి.

**భారతదేశంలో నిరుద్యోగ సమస్యకు ప్రభుత్వ నివారణ చర్యలు:**
నిరుద్యోగ సమస్య స్వభావాన్ని తీవ్రతను వాటి కారణాలను విశ్లేషించిన అనంతరం నిరుద్యోగ సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలను ప్రభుత్వం విధిగా చేపడుతుంది అందులో మొట్టమొదటిది 1. వ్యవసాయ పునర్వ్యవస్థీక రణ 2. శ్రమ సాంద్రమైన ఉత్పత్తి పద్ధతులను అవలంబించడం వలన 3. వేగవంతమైన పారిశ్రామిక అభివృద్ధిని పెంచడం వలన నిరుద్యోగ సమస్యను నిర్మూలించవచ్చు 4. భారతదేశంలో నిరుద్యోగానికి ప్రధాన సమస్య జనాభా విపరీతంగా పెరగడం. ఈ జనాభా నియంత్రణ ద్వారా నిరుద్యోగ సమస్యను నిర్మూలించవచ్చు.5. విద్యా విధానాన్ని పునర్వ్యవస్థీక రించడం భారతదేశంలోని విద్యా విధానాన్ని పునర్వ్యవస్థీక రించడం వల్ల నిరుద్యోగ సమస్యకు కొంతనైనా ఉపశ మనం లభించేటట్లు చేయవచ్చు. విద్యావిధానాన్ని నవీన విద్యతో మిళితం చేసి నిరుద్యోగ సమస్యను ఎడ్యుకేషన్ ద్వారా పూర్తిగా నిర్మూలించవచ్చు.6. నిరుద్యోగ సమస్యకు విరుగుడు వికేంద్రీకరణ 7. అబ్దుల్ కలాం నమూనా ఆచరణ మన మాజీ రాష్ట్రపతి ఆచార్య అబ్దుల్ కలాం ఆర్థిక అభివృద్ధికి ముఖ్యంగా గ్రామీణ అభివృద్ధికి నమూనాను ప్రతిపాదించాడు. దీని ప్రకారం పట్టణాల్లో ఉండే అన్ని సౌకర్యాలను గ్రామీణ ప్రాంతాలలో కూడా సమకూరుస్తే నిరుద్యోగ సమస్య కొంతవరకైనా తగ్గుతుందనేవి ఈ యొక్క కలం నమూనా. ఉద్దేశం 8.ప్రత్యక్ష చర్యలు నిరుద్యోగ సమస్యకు పరోక్ష చర్యలు అన్ని వర్గాల వారికి ప్రయోజనకరంగా ఉండవు. ఇవి మార్కెట్ వ్యవస్థలో పరిధికి వచ్చే వర్గాలకు మాత్రమే మేలు చేయవచ్చు. మార్కెట్ పరిధిలోనికి రాని కొంతమంది అట్టడుగు వర్గాల వారికి ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం ఉపాధి హామీ వంటి కొన్ని ప్రత్యక్ష చర్యల ద్వారా నిరుద్యోగ సమస్యలను కొంతైనా నిర్మూలించవచ్చు. మన తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలనకు చర్యలను చేపట్టడంతో ప్రస్తుతం నిరుద్యోగ సమస్య కొంతవరకు అయినా తగ్గుతుందనడంలో అతిశయోక్తి లేదు.

-బిపందిరి శ్రీనివాసులు : ఎంఏ ( జాగ్రఫీ) బీఈడీ,
ఎంసీజే (జర్నలిజం) పిజిడిసిజే (జర్నలిజం),
ఉస్మానియా యూనివర్సిటీ

## శ్రీలంక నేవీ అదుపులో 30మంది తమిళ జాలర్లు

**-తమ జలాల్లోకి ప్రవేశించడంతో అదుపులోకి తీసుకున్న నేవీ**

**కొలంబొ,అక్టోబర్9(నినాదం):** అంతర్జాతీయ జల్లాల్లో వేటాడారనే అరోపణలతో శ్రీలంక నేవీ 30 మంది తమిళనాడు మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు గురువారం తెలిపారు. నాలుగు ట్రాలర్లను స్వాధీనం చేసుకున్నారని అన్నారు. తర్వాత వారిని అధికారికంగా అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. తమిళనాడు మత్స్యశాఖ సమాచారం ప్రకారం.. బుధవారం ఉదయం రామేశ్వరం జెట్టీ నుండి 339 పడవలకు టోకెన్లు జారీ అయ్యాయి. తంగచిమడం, రామేశ్వరం మరియు ఇతర ప్రాంతాల నుడి మత్స్యకారులు సముద్రంలోకి ప్రవేశించారు. రాత్రి 8.00 గంటల ప్రాంతంలో, పాక్ సరిహద్దు వెంబడి నిఘా విధుల్లో ఉన్న శ్రీలంక నేవీ సిబ్బంది మత్స్యకారులను అదుపులోకి తీసుకుని, వారి పడవలను, వారు పట్టిన చేపలను స్వాధీనం చేసుకున్నారు. వారందరినీ శ్రీలంక నావల్ పోర్ట్‌కు తీసుకువెళ్లి, తర్వాత అరెస్ట్ చేశారు.ఈ అరెస్టులను మత్స్యకారుల నేత జేసు రాజా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే శ్రీలంక ప్రభుత్వంతో మాట్లాడి వారి విడుదలను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. ఇది మత్స్యకారుల మనుగడ, జీవనోపాధికి సంబంధించిన ప్రశ్న అని, మౌన ప్రేక్షకుల్లా వ్యవహరించడం సరికాదని కేంద్రాన్ని నిలదీశారు. శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, ఓడలతో సహా వారిని వెనక్కి తీసుకురావాలని మరో మత్స్యకార నేత అన్నారు.

## ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందం

**-ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేశాయని ట్రంప్ వెల్లడి**

**-ట్రంప్ చొరవను స్వాగతించిన ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,అక్టోబర్9(నినాదం):**
గాజాలో యుద్ధం ముగించేందుకు ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందానికి అంగీకరించాయని, ఒప్పందం పై ఇరుపక్షాలు సంతకం చేశాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ట్రంప్ శాంతి ప్రణాళికకు సంబంధించి మొదటి దశ ఒప్పందాన్ని స్వాగతించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు బలమైన నాయకత్వానికి ఇది అద్దంప డుతోందన్నారు. బందీలను విడుదల చేయడం, గాజా ప్రజలకు మెరుగైన మానవతా సాయం అందేలా చూడటం వల్ల శాశ్వత శాంతికి బాటలు పడతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. సుదీర్ఘకా లంగా కొనసాగుతున్న ఇజ్రాయెల్- హమాస్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఆనీనిజీటె ఃుసబీపూ) 21 సూత్రాల శాంతి ఫార్ములాను సూచించిన సంగతి తెలిసిందే. దానిని భారత్, రష్యా, చైనా సహా పలు దేశాలు ఆహ్వానించాయి. తాజాగా ఆ దిశగా తొలి అడుగుపడిందని అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. గాజా మొదటి దశ శాంతి ఒప్పందానికి ఇజ్రాయెల్, హమాస్‌లు అంగీకరించినందుకు గర్వంగా ఉంది. ఈ నిర్ణయంతో హమాస్ చేతిలో బందీగా ఉన్నవా రంతా త్వరలోనే విడుదల అవుతారు. ఇజ్రాయెల్ తన బలగాలను వెనక్కి తీసుకుంటుందని ప్రకటిం చారు. అలాగే సోమవారం బందీలు విడుదల కావొచ్చని చెప్పారు. అలాగే ఈ విషయంపై ఫోన్ కాల్‌లో ట్రంప్ మాట్లాడుతుంటే బందీల కుటుం బాలు ఆసక్తిగా వింటున్నట్లు ఉన్న ఒక వీడియోను వైట్‌హౌస్ పోస్ట్ చేసింది. శాంతి ఒప్పందాన్ని హమాస్ సైతం ధ్రువీకరించింది. గాజాలో యుద్ధానికి ముగింపు పలికేందుకు ఈ ఒప్పందం దోహదం చేస్తుందని పేర్కొంది. ఆక్రమిత ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ దళాల పూర్తి ఉపసంహరణ, మానవత సాయానికి అనుమతి, ఖైదీల మార్పిడి చోటుచేసుకోనుందని వెల్లడించింది. ఈ ఒప్పందం వేళ.. రష్యా స్పందించింది. ట్రంప్ అత్యున్నత ప్రతిపాదనలను చేసినట్లు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ అభివర్ణించారు. ఒప్పందంలో నిబంధ నలకు అందరూ కట్టుబడి ఉండాలని, గాజాలోకి అన్నిరకాల నిత్యావసరాల సరఫరాలను కొనసాగిం చాలని ఐరాస పేర్కొంది. ఈ పరిణామాల వేళ అమెరికా అధ్యక్షుడు 'పీస్ ప్రెసిడెంట్' అని వైట్‌హౌస్ అభివర్ణించింది. ఆయన చేతిలో ఒక ÷ల్ పట్టుకొని నడిచివస్తోన్న ఫొటోను షేర్ చేసింది. ఇదిలాఉంటే.. తనకు నోబెల్ శాంతి బహుమతిపై ఉన్న ఆశలను ట్రంప్ మరోసారి వ్యక్తంచేశారు. శాంతి బహుమతి విజేతను నార్వేజియన్ నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించనున్న నేపథ్యంలో దానిగురించి శ్వేతసౌధంలో రిపోర్టర్లతో మాట్లాడారు. నోబెల్ సంగతి తనకు తెలియదని, అయితే ఏడు యుద్ధాలు ఆపానని, ఎనిమిదో యుద్ధాన్ని కూడా ఆపబోతున్నట్లు చెప్పారు.

## న్యాయవ్యవస్థలో బిసిలు రావాల్సి ఉంది

బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరమని కాంగ్రెస్ నేత, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 'హైకోర్టు తీర్పుతో చాలా నిరాశ చెందాం. బీసీ రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసింది. కేంద్రం సహకరించకపోయినా, గవర్నర్ పట్టించుకోకపోయినా, ప్రతిపక్షాలు కలిసి రాకపోయినా సీఎం రేవంత్ రెడ్డి ఒంటరి పోరాటం చేశారు. కులగణనతో పాటు డెడికేటెడ్ కమిషన్ వేసి బీసీల లెక్క తేల్చాము. బీసీల నోటికాడి బువ్వ అందకుండా పోయింది.. అయినా మేం నిరాశ చెందం.. పోరాటం కొనసాగుతుంది. తప్పకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి పెడుతాం. బీసీలు ఎవరూ అధైర్యపడొద్దు.. సీఎం రేవంత్ నాయకత్వంలో తప్పనిసరిగా రిజర్వేషన్లు సాధించుకుందాం' అని అన్నారు. హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సీఎంతో సమావేశం కానున్నారు. స్థానిక ఎన్నికలపై హైకోర్టు స్టే నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు. న్యాయనిపుణులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహించనున్నారు. నోటిఫికేషన్ స్టేపై సుప్రీం కోర్టుకు వెళ్లే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. హైకోర్ట్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. బీసీ సంఘాల నేతలు, కార్యకర్తలు రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. 'వుయ్ వాంట్ జస్టిస్', 'బీసీ వ్యతిరేకుల్లారా ఖబడ్దార్' అంటూ నినాదాలు చేశారు. మరోవైపు బీసీ రిజర్వేషన్ల అంశంపై హై కోర్టు స్టే విధించిన నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో పోటీ చేయనున్న కాంగ్రెస్ అభ్యర్థులు అయోమయంలో ఉన్నారు. పీసీసీ ఆదేశాలతో పలువురు స్థానిక నేతలు నామినేషన్ దాఖలు చేశారు. హైకోర్టు స్టే ఇవ్వడంతో ఎన్నికలు జరుగుతాయా? లేదా? అన్న ఆందోళనలో ఉన్నారు.

## నోటికాడ ముద్ద లాగేసుకున్నారు

బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రంలోగా స్పందించక పోతే తెలంగాణ బంద్‌కు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియను రెండు వారాల పాటు ఆపడమనేది దురదృష్టకరం. ఎందుకంటే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎన్నికలను ఆపొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రెండు వారాల పాటు ఎన్నికలను వాయిదా వేయడం తాము తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 56 శాతం బీసీ ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తుంది. బీసీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారు. నోటికాడి అన్నం ముద్దను లాక్కున్నారు. నిన్నటి నుంచి విచారణ జరిపిన కోర్టు.. మరో రెండు రోజులు సమయం తీసుకుని ఇంకా విస్తృతంగా విచారణ చేపట్టాల్సి ఉండేదన్నారు. ఎందుకు ఆదరబాదరగా స్టే విధించాల్సి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం అని ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. ఈరోజు సాయంత్రంలోగా ప్రభుత్వం స్పందన ఏంటో చూస్తాం. తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చి రాష్ట్రాన్ని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. బీసీల్లో ఏంతో చైతన్యం వచ్చింది.. ఊరురా స్పందన తెలుపుతాం. సీఎం ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. సాయంత్రంలోగా ప్రకటించాలి. లేదంటే పెద్ద ఎత్తున బంద్ నిర్వహిస్తాం. దేశాన్ని కదిలించేలా బంద్ ఉంటుంది. ఏం తమాషాగా ఉందా..? బీసీలంటే అంత చులకనగా ఉందా..? ముఖ్యమంత్రి పదవులు రావు మంత్రి పదవులు రావు.. లేక లేక సర్పంచ్ అవకాశం వస్తే వాటిని కూడా లాగేసుకోవడం సరికాదు. ఈ సమాజంలో బీసీల సత్తా ఏంటో చూపిస్తాం. స్టే విధించడం చాలా దురదృష్టకరం. రేపట్నుంచి రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు.

## ఆరు గ్యారంటీల తరహాలోనే 42శాతం డ్రామాలు

వచ్చిన కాంగ్రెస్.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయన్నారు. 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢల్లీలో కొట్లాడాల్సిన సీఎం రేవంత్‌రెడ్డి.. గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేశారు తప్పా.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం, 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్ట బద్ధత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంత్‌రెడ్డి తెలివిగా దాన్ని పక్క దోవ పట్టించారని.. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెర తీశారని.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేశారన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మీ డ్రామాలు ఆపాలని.. బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42శాతం పెంపు విషయమై ఢల్లీలో కొట్లాడాలని చెప్పారు. పార్లమెంట్‌లో చట్టం చేయించి, షెడ్యూల్ 9లో చేర్చాలని.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ పోరాటంలో అఖిల పక్షాలను భాగస్వామ్యం చేయాలని చెప్పారు. ఢల్లీవేదికగా యుద్ధ భేరి మోగించాలని.. ద్యమ పార్టీగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల కోసం గొంతెత్తుతుందని.. ఢల్లీని నిలదీస్తుందన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం

భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హ్యామ్ రోడ్ల నిర్మాణ పక్రియలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. రోడ్ల రూపకల్పనలో ట్రాఫిక్ సర్వేలను పరిగణనలోకి తీసుకోవాలని, రోడ్లు ఎక్కువగా ఉపయోగించే ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. హ్యామ్ ప్రాజెక్ట్ మొదటి దశకు సంబంధించిన టెండర్లను అతి త్వరలో పిలవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్మాణం పారదర్శకంగా, నాణ్యతతో కూడిన విధంగా జరగాలని ఆయన పేర్కొన్నారు. అధికారులు, శాఖ ఇంజనీర్లు, ప్రాజెక్ట్ కన్సల్టెంట్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దశల వారీగా హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) రోడ్ల నిర్మాణం చేపడతామని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. మొదటి దశలో రూ.10,986 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు కోమటిరెడ్డి చెప్పారు. మొదటి దశ రోడ్ల నిర్మాణానికి వచ్చే నెలలో టెండర్లు పిలుస్తామన్నారు. మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రెండు వరుసల హ్యామ్ రోడ్లు.. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి నాలుగు వరుసల రోడ్ల నిర్మాణం చేస్తామని వివరించారు.

## 42శాతం రిజర్వేషన్ల కోసం గట్టిగా యత్నించాం

కానీ ప్రజలు అమాయకులు కాదు, బీసీ సంఘాల నాయకులు అంతకంటే అమాయకులు కాదు. ఎంపిరికల్ డాటా లేకుండా రిజర్వేషన్ ఇవ్వలేమని కోర్టు అప్పటికే చెప్పింది. అందుకే మేము శాస్త్రీయంగా సిపెక్ సర్వే నిర్వహించాం. దానిని బిల్లు రూపంలోకి తెచ్చాం. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తపడ్డాం అని స్పష్టం చేశారు. మేము అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు గవర్నర్ వద్ద పెండిరగ్‌లో ఉంది. తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును ఆపింది ఎవరు? బీజేపీ ప్రభుత్వం కదా? వాళ్లే బీసీలకు న్యాయం అడ్డుకుంటున్నారు. బీఆర్ఎస్ 50 శాతం స్లాబ్ దాటకుండా చట్టం చేసిందంటే అదే నిరూపణ. బీసీల నోటికాడి ముద్దను రెండు పార్టీలు లాక్కున్నాయని భట్టి విమర్శించారు. గవర్నర్ బిల్లును మూడు నెలలు ఆపి ఉంచినా, నిర్ణయం తీసుకోకపోతే అది చట్టంగా మారినట్టే. అందుకే మేము జీఓ 9 జారీ చేశాం. సర్వేలో పాల్గొనని పార్టీలు ఇవాళ మాపై విమర్శలు చేస్తూ తగుదనమా అంటున్నాయి. మిమ్మల్ని ప్రజలు క్షమించరు. న్యాయస్థానాల్లో, రాజకీయంగా కూడా 42 శాతం రిజర్వేషన్ కోసం మా పోరాటం కొనసాగుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మేము బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నాలు చేసినప్పుడు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎక్కడ ఉండేవి? అప్పట్లో మాతో రాలేదు, ఇప్పుడు రండి అంటున్నారని అంటూ ఆయన ఎద్దేవా చేశారు.

# స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

**మొదటిపేజీ తరువాయి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై స్టే ఇచ్చింది. రిజర్వేషన్ల అంశంపై విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. నాలుగు బీసీ రిజర్వేషన్లపై రెండురోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గురువారమే స్థానిక సంస్థల ఎన్నికల కోసం నోటిఫికేషన్ విలువడిరది. నోటిఫికేషన్‌పై సైతం హైకోర్టు స్టే విధించింది. దాంతో ఎన్నికల పక్రియ నిలిచిపోనున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 9ని జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ బుట్టెంబారి మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఆర్ కృష్ణయ్య, వీ హన్మంతరావుతో పాటు పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. ఆయా అన్ని పిటిషన్లను సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ ప్రారంభించింది. తాజాగా రిజర్వేషన్ల అంశంపై గురువారం సైతం వాదనలు కొనసాగాయి. ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడిరదని కోర్టుకు చెప్పారు. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారని.. అది తప్పని ఏజీ చెప్పారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పత్రులను ఏజీ ధర్మాసనం ఎదుట ఉంచారు. నోటిఫికేషన్ వచ్చాక న్యాయస్థానాల జోక్యం ఉండదని.. నోటిఫికేషన్ వచ్చాక జోక్యం చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. అయితే, రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని పిటిషనర్లు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండువారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లు, ప్రభుత్వానికి నాలుగు వారాలు సమయం ఇచ్చింది. మళ్లీ నాలుగు వారాల తర్వాత రిజర్వేషన్ల అంశంపై విచారణ జరుగనున్నది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి.ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.

### గవర్నర్ సంతకం చేయకుంటే చట్టం అయినట్లే

**హైదరాబాద్, నినాదం:**

గవర్నర్ బిల్లును పాస్ చేయకుంటే చట్టంగా మారినట్టేనని అడ్వకేట్ జనర్ సుదర్శన్ రెడ్డి ధర్మాసనం ముందు వాదించారు. ఇందుకు తమిళనాడు ఉదాహరణను ఆయన చూపారు. బీసీ కుల గణనపై అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని.. స్వాతంత్ర్యం తర్వాత సమగ్ర కులగణన సర్వే తెలంగాణలోనే జరిగిందని చెప్పారు. ఈ సర్వేపై ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయలేదని.. బీసీ జనభా 57.6 శాతం ఉన్నారంటే ఎవరూ కాదనడం లేదని.. 57.6 శాతం జనాభా ఉన్నా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఏజీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుందని, రాజకీయ వెనుకబాటుతనం ఉందని అసెంబ్లీ గుర్తించి తీర్మానం చేసిందని.. గ్రామీణ, పట్టణ సంస్థల్లో బీసీలకు 42 శాతం ఇవ్వాలని అసెంబ్లీ నిర్ణయం తీసుకుందన్నారు. గడువులోగా గవర్నర్ ఆమోదించకపోతే చట్టంగా భావించాల్సి ఉంటుందని.. తమిళనాడు ప్రభుత్వం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నోటిపై చేయాల్సిన అవసరం లేదని కోర్టుకు తెలిపారు. అసెంబ్లీ చేసిన చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉందని.. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉందన్నారు. ఇది రాష్ట్ర ప్రజల కోరిక అని.. దాన్ని అసెంబ్లీ ఆమోదించిందన్నారు. శాస్త్రీయ పద్ధతిలో కులగణన సర్వే జరిగిందని.. సర్వేలో అన్ని కులాల లెక్కలు తేలాయన్నారు. బీసీ సబ్ కేటగిరిల వారీగా వివరాలు సర్వేలో తేలాయన్నారు. సర్వేలో అగ్రవర్ణాల లెక్కలు బయటకు వచ్చాయన్నారు. బీసీల్లో రాజకీయ వెనుకబాటుతనం ఉందని గుర్తించే.. అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు. అసెంబ్లీ చేసిన చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉంది. ఇది రాష్ట్ర ప్రజల కోరిక. దాన్ని అసెంబ్లీ ఆమోదించింది.శాస్త్రీయ పద్ధతిలో కుల గణన సర్వే జరిగింది. సర్వేలో అన్ని కులాల లెక్కలు తెలిశాయి. బీసీల్లోని సబ్ కేటగిరీల వారీగా వివరాలు సర్వేలో తేలాయి. అగ్రవర్ణాల లెక్కలు కూడా బయటకు వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిరది. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారు. అది తప్పని ఏజీ పేర్కొన్నారు. నోటిఫికేషన్ ప్రతులను ధర్మాసనం ముందుంచారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత న్యాయస్థానాల జోక్యం ఉండబోదని వాదించారు. ఈ అంశాన్ని సుప్రీం కోర్టు కూడా స్పష్టం చేసినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు.మరో న్యాయవాది రవివర్మ తన వాదనలు వినిపిస్తూ... రాజ్యాంగంలో రిజర్వేషన్లపై ఎక్కడా 50శాతం సీలింగ్ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిపి 85 శాతం జనాభా ఉన్నారని, 85 శాతం జనాభాకు 42 శాతంతో కలిపి 67 శాతమే రిజర్వేషన్లు ఇస్తున్నామని వివరించారు. 15 శాతం జనాభాకు 33 శాతం ఓపెన్‌గానే ఉందన్నారు. వాదనలు విన్న ధర్మాసనం ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9పై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.



# స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం

**హైదరాబాద్, నినాదం:**

బీసీ రిజర్వేషన్లపై స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్‌చందర్ రావు ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్‌లకు బీజేపీ మద్దతు పలుకుతోందని స్పష్టం చేశారు. బీసీల అంశాని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటోందని విమర్శించారు. గవర్నర్‌కి పంపిన తర్వాత బిల్లు కోసం 3 నెలల సమయం ఉంది.. ఎందుకు తొందర పడుతునారని సూచించారు. బిల్లు ఆమోదానికి 3 నెలల సమయం ఉండగా ఎందుకు బిల్లు తెచ్చారో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉందని రామ్‌చందర్ రావు నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు కాబట్టే.. ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుందని మాట్లాడుతారు తప్ప.. కనీసం రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ నేతలు మైండ్ అప్లై చేశారా.. అని ఎద్దేవా చేశారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ఇచ్చిన బాధ్యత మీది. ఆర్డినెన్సు తెచ్చింది మీరు.. బిల్లు తెచ్చింది మీరు.. కానీ బీజేపీని అంటునారని రామ్‌చందర్ మండిపడ్డారు. మీరిచ్చిన హామీని మీరు అమలు చేయకుండా బిజెపిపై విమర్శలు ఎలా చేస్తారని అన్నారు.

### రాజకీయ ప్రయోజనాలకోసం పాకులాట

**న్యూఢిల్లీ, నినాదం:**

కాంగ్రెస్ పార్టీ బీసీలను రాజకీయంగా వాడుకుంటోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీసీలకు న్యాయం చేయాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ లేదని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం దురదృష్టకరమని పేర్కొన్నారు. రేవంత్ సర్కార్ చేతకాని తనం కారణంగానే.. ఈ తీర్పు వెలువడిరదని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. అందుకే ముందగానే ప్లాన్ 'బీ'ని సిద్ధం చేసుకుని ఇవాళ హైకోర్టులో తూతూమంత్రంగా వాదనలు వినిపించిందని కిషన్ రెడ్డి విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే.. సుప్రీంకోర్టు రిజర్వేషన్లపై 50? క్యాప్‌ను నిర్దేశిరచిందని గుర్తు చేశారు. ఈ విషయం తెలిసినా.. రాజ్యాంగపరమైన నిబంధనలపై కనీస అవగాహన లేకుండా రేవంత్ సర్కారు వ్యవహరించిందని పేర్కొన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బీసీలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్

**జివో ఇస్తే నిలవదని తెలిసీ స్థానిక ఎన్నికల స్టంట్**

**42శాతం రిజర్వేషన్లకు ఎలా చట్ట బద్ధత వస్తుందో తెలియదా**

**ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలి**

**మాజీమంత్రి గంగుల కమలకార్ డిమాండ్**

హైదరాబాద్, :

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మరోసారి మోసం చేసిందని మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో కలసి ఆయన మాట్లాడారు. బీసీల రిజర్వేషన్ జీఓ ద్వారా సాధ్యం కాదని, రాజ్యాంగ సవరణ జరిగితేనే ఫలితం ఉంటుందని ప్రతి అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టంగా చెప్పామని పేర్కొన్నారు. ఈ విషయంలో తమిళనాడు వెళ్లి కూడా అధ్యయనం చేసి వచ్చి వివరించామన్నారు. బీసీలను అవమానం చేసేలా ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. జీఓ న్యాయస్థానంలో నిలబడదని సీఎం, మంత్రులు, అందరికీ తెలుసని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలు జరపాల్సిందేనని డిమాండ్ చేశారు.బీహార్, మహారాష్ట్ర ప్రభుత్వాలు చేసిన తప్పిదాలు చేయవద్దని కోరారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాకే బీసీ రిజర్వేషన్లు పెంచుతామన్న రేవంత్ రెడ్డి జీవో ఎందుకు ఇచ్చారు. 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పిస్తామని జీఓ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. బీసీలు ఏం చేస్తారు లే అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెల్లని జీవో ఇచ్చిందని ఆరోపించారు. 1992లో తమిళనాడు సీఎం జయలలిత, ఎమ్మెల్యేలను ఢల్లీ తీసుకెళ్లి బీసీ రిజర్వేషన్ల కోసం భీష్మించి కూర్చోవడంతో కేంద్రం దిగివచ్చి రాజ్యాంగ సవరణ చేయడం వల్ల తమిళనాడులో బీసీలకు రిజర్వేషన్లు పెరిగాయని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్ల కోసం రేపే ఢల్లీవెళ్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు.42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది హెచ్చరించారు.ఎన్నికలకు తొందర లేదు, రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే నిర్వహించాలన్నారు.చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి ఢల్లీకి కదలాలని, రిజర్వేషన్ల అంశం తేలే వరకు హైదరాబాద్ రావద్దని సూచించారు. 56 సార్లు సొంత పనుల కోసం ఢల్లీ వెళ్లిన సీఎం బీసీల కోసం ఒక్కసారి ఢల్లీ వెళ్లి పోరాడాలని సూచించారు. రాహుల్ గాంధీని ఖుషీ చేసేందుకు, పదవులు కాపాడుకునేందుకు కాంగ్రెస్ నేతలు స్టంట్ చేస్తున్నారని మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు.రాష్ట్రపతిని కలవకుండానే ఢల్లీలో ధర్నా చేసి హంగామా చేశారని ఆరోపించారు.చట్టం పక్రియ పూర్తి కాకముందే జీవోఎలా తెస్తారని ప్రశ్నించారు.బీహార్‌లో ఓటర్లను మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.రాహుల్ గాంధీ కోసం తెలంగాణలో బీసీలను బలి పెట్టి రోడ్లపైకి తీసుకొచ్చారని ఆరోపించారు.స్టే వస్తుందని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెప్తూ వచ్చారు.హైకోర్టులో కేసు వేసింది కాంగ్రెస్ నేతలేనని పేర్కొన్నారు. ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డెడ్ అనేలా కాంగ్రెస్ వ్యవహరించిందని రవిచంద్ర, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారం కోసం బీసీ రిజర్వేషన్లను ఉపయోగించుకుందని విమర్శించారు. అమలు కాదని తెలిసి కూడా మోసపూరిత జీవో తీసుకొచ్చి ఆగం చేశారని మండిపడ్డారు. బీసీల ఆగ్రహ జ్వాలలో కాంగ్రెస్ కూలిపోవడం ఖాయమని పేర్కొన్నారు. బీసీల నోట్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మన్ను కొట్టిందని,అంబేద్కర్ రాజ్యాంగం తమకు పట్టదు అన్నట్లుగా ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని అన్నారు.

## సర్కార్ నడవట్లేదు.. సర్కస్ నడుపుతున్నారు

**హైదరాబాద్,అక్టోబర్9(నినాదం):**

రాష్ట్రంలో సర్కారు నడపట్లేదు.. సర్కస్ నడుపుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. బస్ భవన్ వద్ద నిరసనలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉదయం మా పార్టీ నేతలను గృహ నిర్బంధం చేశారు.. తర్వాత వెళ్లవచ్చన్నారు. ఇక్కడికి వచ్చాక మళ్లీ అరెస్టు చేస్తున్నారు. ఏం చేస్తున్నారో అర్థం కావట్లేదు. ఉచిత బస్సు పథకం పెట్టి ఆర్టీసీని నష్టాల్లోకి నెట్టారు. ఆ నష్టాలను భరించాల్సింది ప్రభుత్వమే. మహిళలకు ఉచిత బస్సు కల్పించి.. పురుషులకు రెట్టింపు వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో కుటుంబంపై టికెట్ ధరల భారం పెరిగింది. ఆర్టీసీ బస్సు పాసుల ధరలు 25 శాతం పెంచారు. మెట్రో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీని తరిమేశారు. మెట్రో, ఆర్టీసీ లేకుండా మొత్తం ప్రైవేటుపరం చేసే కుట్ర జరుగుతోందని కేటీఆర్ అన్నారు. అనంతరం బస్ భవన్‌లో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి భారత రాష్ట్ర సమితి నేతలు వినతిపత్రం అందజేశారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు తదితరులు వెళ్లారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు గులాబీ నేతలను గృహనిర్బంధం చేసారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే వివేకానంద గౌడ్, శంభీర్ పూర్ రాజు, సాయిబాబా తదితరులను కూడా గృహనిర్బంధం చేశారు. ఇక మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని చలో బస్ బవన్ కార్యక్రమానికి బయలుదేరుతున్న సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు అడ్డుకొని గృహనిర్బంధం చేశారు. అంతేకాకుండా... బీఆర్ఎస్ బస్ భవన్ పిలుపు నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బస్ భవన్ వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

### 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

బీసీల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను వాళ్లు గమనిస్తున్నారని చెప్పారు. బీసీలకు మేలు చేయడాన్ని భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు హైకోర్టులో ఇంప్లీడ్ కాలేదన్నారు. ఈ పార్టీల నేతలు చరిత్రహీనులుగా మిగిలిపోతారని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో మరోమారు చర్చించి ముందుకు వెళతామని అన్నారు.

# భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోంది


**మొదటిపేజీ తరువాయి**

భారత్ సగటు టారిఫ్ 15శాతం నుంచి 3 శాతానికి తగ్గనుందని యూకే ప్రభుత్వం వెల్లడిరచిన సంగతి తెలిసిందే. ద్వైపాక్షిక బంధాలను మరింత విస్తృతం చేయడంపై తాజాగా మోదీ`స్టార్మర్ చర్చలు జరుపుతున్నారు. ముంబయిలోని రాజ్‌భవన్‌లో ఇరు దేశాధినేతలు సమావేశం జరిపారు. అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టార్మర్ మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను ప్రశంసించారు. ఈ ప్రయాణంలో తామూ భాగస్వామిగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. 2028 నాటికి మూడో ఆర్థికశక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రధాని మోదీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ ప్రయాణంలో మేమూ భాగం కావాలనుకుంటున్నాం. వికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తోందన్న నమ్మకం ఉంది' అని కీర్ స్టార్మర్ ప్రశంసించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతో ఇటీవల భారత్‌పై ట్రంప్ విరుచుకుపడిన సంగతి తెలిసిందే. రష్యా, భారత్..వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశముందని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలకు భారత్ దీటుగా బదులిచ్చింది. తాజాగా యూకే ప్రధాని కూడా ట్రంప్ వ్యాఖ్యలను పరోక్షంగా ఉద్దేశిస్తూ కౌంటర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. భారత్`యూకే మధ్య ఖరారైన వాణిజ్య ఒప్పందం గురించి కూడా కీర్ స్టార్మర్ ప్రస్తావించారు. ఇరు దేశాల సంబంధాల్లో ఆ డీల్ ఓ చారిత్రక మైలురాయి అని అభివర్ణించారు. అంతేగాక, నాణ్యమైన ఉన్నత విద్యకు ఈ రోజుల్లో డిమాండ్ పెరుగుతోందని, అందుకే భారత్‌లో మరిన్ని బ్రిటిష్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సాంకేతికత, సృజనాత్మకత, కృత్రిమమేధలో భారత్, యూకేల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని తెలిపారు.

### ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందం

**న్యూఢిల్లీ, నినాదం:**

గాజాలో యుద్ధం ముగించేందుకు ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందానికి అంగీకరించాయని, ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేశాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడిరచారు. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ట్రంప్ శాంతి ప్రణాళికకు సంబంధించి మొదటి దశ ఒప్పందాన్ని స్వాగతించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు బలమైన నాయకత్వానికి ఇది అద్దంపడుతోందన్నారు. బందీలను విడుదల చేయడం, గాజా ప్రజలకు మెరుగైన మానవతా సాయం అందేలా చూడటం వల్ల శాశ్వత శాంతికి బాటలు పడతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఇజ్రాయెల్`హమాస్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 21 సూత్రాల శాంతి ఫార్ములాను సూచించిన సంగతి తెలిసిందే. దానిని భారత్, రష్యా, చైనా సహా పలు దేశాలు ఆహ్వానించాయి. తాజాగా ఆ దిశగా తొలి అడుగుపడిరదని అధ్యక్షుడు ట్రంప్ వెల్లడిరచారు.



గాజా మొదటి దశ శాంతి ఒప్పందానికి ఇజ్రాయెల్, హమాస్‌లు అంగీకరించినందుకు గర్వంగా ఉంది. ఈ నిర్ణయంతో హమాస్ చేతిలో బందీగా ఉన్నవారంతా త్వరలోనే విడుదల అవుతారు. ఇజ్రాయెల్ తన బలగాలను వెనక్కి తీసుకుంటుందని ప్రకటించారు. అలాగే సోమవారం బందీలు విడుదల కావొచ్చని చెప్పారు. అలాగే ఈ విషయంపై ఫోన్ కాల్‌లో ట్రంప్ మాట్లాడుతుంటే బందీల కుటుంబాలు ఆసక్తిగా వింటున్నట్లు ఉన్న ఒక వీడియోను వైట్‌హౌస్ పోస్ట్ చేసింది. శాంతి ఒప్పందాన్ని హమాస్ సైతం ధ్రువీకరించింది. గాజాలో యుద్ధానికి ముగింపు పలికేందుకు ఈ ఒప్పందం దోహదం చేస్తుందని పేర్కొంది. ఆక్రమిత ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ దళాల పూర్తి ఉపసంహరణ, మానవత సాయానికి అనుమతి, ఖైదీల మార్పిడి చోటుచేసుకోనుందని వెల్లడిరచింది. ఈ ఒప్పందం వేళ.. రష్యా స్పందించింది. ట్రంప్ అత్యున్నత ప్రతిపాదనలను చేసినట్లు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ అభివర్ణించారు. ఒప్పందంలో నిబంధనలకు అందరూ కట్టుబడి ఉండాలని, గాజాలోకి అన్నిరకాల నిత్యావసరాల సరఫరాలను కొనసాగించాలని ఐరాస పేర్కొంది. ఈ పరిణామాల వేళ అమెరికా అధ్యక్షుడు 'పీస్ ప్రెసిడెంట్' అని వైట్‌హౌస్ అభివర్ణించింది. ఆయన చేతిలో ఒక [illegible]ల్ పట్టుకొని నడిచివస్తోన్న ఫొటోను షేర్ చేసింది. ఇదిలాఉంటే.. తనకు నోబెల్ శాంతి బహుమతిపై ఉన్న ఆశలను ట్రంప్ మరోసారి వ్యక్తంచేశారు. శాంతి బహుమతి విజేతను నార్వేజియన్ నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించనున్న నేపథ్యంలో దానిగురించి శ్వేతసౌధంలో రిపోర్టర్లతో మాట్లాడారు. నోబెల్ సంగతి తనకు తెలియదని, అయితే ఏడు యుద్ధాలు ఆపానని, ఎనిమిదో యుద్ధాన్ని కూడా ఆపబోతున్నట్లు చెప్పారు.

## మైనంపల్లి హనుమంతరావు నివాసంలో ఐటీ మంత్రి



అల్వాల్, అక్టోబర్ 9 (నినాదం): మైనంపల్లి హనుమంతరావు నివాసంలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు మంత్రి శ్రీధర్ బాబు మైనంపల్లి నివాసం వచ్చిన సందర్భంగా అల్వాల్ డివిజన్ మహిళా నాయకులు భవిత, గాయత్రి, శశికళ, మంత్రిని కలిశారు

## అరెస్టులతో ఉద్యమాలు పోరాటాలను ఆపలేరు



**జీఎంసీ మాజీ మేయర్ మేకల కావ్య**

**జవహర్ నగర్ అక్టోబర్ 9 (నినాదం):** ఆర్టీసీ చార్జీలను పెంచి ప్రజల పై భారం మోపడం దారుణమని అరెస్టులతో పోరాటాలను ఆపలేరని మాజీ మేకల కావ్య అన్నారు. తెలంగాణలో ఆర్టీసీ చార్జీల పెంపునకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో బి ఆర్ఎస్ నాయకులు సమాయత్తం అయ్యారు. పోలీసులు నాయకులు బయలకు రాకుండా ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మేకల కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజలెవరు సంతోషంగా లేరని మహిళలకు ఫ్రీ బస్సు అంటూ ఆర్టీసీ చార్జీలు పెంచడం ఏమిటని ప్రశ్నించారు. ఉద్యమకారుల ఫోరం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాసరెడ్డి బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల మదిరాజ్ పార్టీ నాయకులను జవహర్ నగర్ పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

## కొంపల్లి ఊర చెరువు సుందరీకరణ, దూల్లపల్లి బిటి రోడ్డు మంజూరు

**రాష్ట్ర డిప్యూటీ ఇఎన్ సి.నర్సింహా రెడ్డి.**
**ఎస్ఈ వెంకటేశ్వర్లను కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్.**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 9 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కొంపల్లి ఊర చెరువు సుందరీకరణకు దూలపల్లి బీటీ రోడ్డు నిర్మాణం కోసం కావాల్సిన నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర డిప్యూటీ ఈఎన్సి నరసింహారెడ్డి ఎస్ఈ వెంకటేశ్వర్లు కలిసి వినతి పత్రం అందజేశారు. అందుకు స్పందించిన అధికారులు కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఊర చెరువు సుందరీకరణ, దూల్లపల్లి ఎన్ టి ఆర్ విగ్రహం నుండి ఇండస్ట్రియల్ ఏరియా వరకు బీటీ రోడ్డు కోసం నిధులు మంజూరైనాయి. విషయం తెలుసుకున్న కూన శ్రీశైలం గౌడ్ వినతిని పరిగణలోకి తీసుకొని కావలసిన నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గురువారం ప్రత్యేకంగా వెళ్లి ఆ అధికారులను కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సమావేశంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ పాల్గొన్నారు.

## నార్త్ అమెరికాలో స్పీకర్ బృందం



**వికారాబాద్, అక్టోబర్ 9(నినాదం):** నార్త్ అమెరికా ఖండంలోని బార్బడోస్ దేశ రాజధాని బ్రిడ్జి టౌన్ లో జరుగుతున్న 68 వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సీపీఏ కాన్ఫరెన్స్ లో పాల్గొంటున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనపరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్, బండా ప్రకాష్ ముదిరాజ్, లెజిస్లేచర్ సెక్రెటరీ డా. వి నరసింహా చార్యులు, అధికారులు. మొదటిరోజు జరిగిన రిజిస్ట్రేషన్ మరియు పరిచయ కార్యక్రమంలో భారతదేశ లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ శ్రీ హరివంశ నారాయణ సింగ్, రాష్ట్రాల స్పీకర్లు, చైర్మన్లతో కలిసి పాల్గొన్న తెలంగాణ శాసన బృందం.

## మౌలిక వసతుల కల్పనలో రాజీపడే ప్రసక్తేలేదు

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** మౌలిక వసతుల కల్పనలో రాజీపడే ప్రసక్తేలేదని, ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని దానికి అనుగుణంగా పనులు చేపడుతామని పీఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ అన్నారు. గురువారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి విలేజ్ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గోపన్ పల్లి విలేజ్ వాసులు మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతులు కలిపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. అదేవిధంగా గోపన్ పల్లి విలేజ్ లో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను పూర్తి చేయాలని కోరారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ త్వరలోనే గోపన్ పల్లి విలేజ్ లో పర్యటించి రోడ్డు పనులను ప్రారంభిస్తామన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కారంతోపాటు, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళల మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌతమ్ గౌడ్, దాత్రి నాథ్ గౌడ్, యాదగిరి గౌడ్, అనిల్, నర్సింహ, శ్రీరామ్ రెడ్డి, నర్సింగరావు, సత్యనారాయణ, జితేందర్, రాజేందర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తొగుట గడ్డపై గులాబీ జెండా రెపరెపలాడిస్తాం

**బీఆర్ఎస్ అధ్యక్షులు మండల జీడిపల్లి రాంరెడ్డి**

**సిద్దిపేట(దుబ్బాక) నినాదం:** తొగుట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి గులాబీ జెండా రెపరెప లాడించడానికి బి ఆర్ ఎస్ శ్రేణులు కృషి చేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు... స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు రాంపూర్ లోని ఫంక్షన్ హాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తొగుట మండలంలో గత రెండు పర్యాయాలు జడ్పీటీసీతో పాటు మండల పరిషత్ పీఠం ను బి ఆర్ ఎస్ పార్టీ దక్కించుకోవడం జరిగిందన్నారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలతో పాటు 420 హామీలను తుంగలో తొక్కి ప్రజలకు డోఖా చేసిందని ఆయన విమర్శించారు. ఓటేసిన పాపానికి యూరియా కొరతతో రైతులను అరిగోస పెట్టిందని ఎన్నికల్లో కాంగ్రెస్ ను చిత్తు చిత్తుగా ఓడించి కసి తీర్చుకోవాలన్నారు. రు. స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రెఫరెండమవుతుందని, సాధారణ ఎన్నికల్లో కేసీఆర్ సీఎం కావడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఖరుడు కట్టిన కార్యకర్తల మూలంగానే అధికారంలో లేకున్నా బీఆర్ఎస్ పార్టీ భలంగా ఉందని, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల కోసం పార్టీలో పోటీ తీవ్రంగా ఉందని, పదుల సంఖ్యలో పోటీపడుతున్నారన్నారు. పోటీలో ఉండే అభ్యర్థుల వివరాలను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఖరారు చేయడం జరుగుతుందన్నారు. జప్తిలింగారెడ్డిపల్లి ఎంపీటీసీ స్థానం నుండి బీఆర్ఎస్ పార్టీ పక్షాన లింగాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తగరం అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్లు కె హరికృష్ణారెడ్డి, కుర్మ యాదగిరి, నాయకులు బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, చిలువేరి మల్లారెడ్డి, బోధనం కనకయ్య, దోమల కొమురయ్య, బక్క కనకయ్యలతో పాటు మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన కాదు.. ప్రజలను మోసం చేసే పాలన

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 9 (నినాదం) :** పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిర్వహించ తలపెట్టిన "ఛలో బస్ భవన్" కార్యక్రమంలో భాగంగా గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం నుంచి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బయల్దేరి వెళ్తుండగా పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ తీరుపై, నిరసనలను అణచివేసేందుకు ప్రభుత్వ చర్యలపై మీడియా ముఖంగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజుల్లో అరు గ్యారెంటీలను అమలుచేస్తామంటూ ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 700 రోజులైనా ఎటువంటి హామీలను నెరవేర్చలేకపోయిందని ఎద్దేవా చేశారు. ఇది ప్రజా పాలన కాదు, ప్రజా కంటక పాలన, ప్రజలను ధోకా చేసే పాలన అని విమర్శించారు. పోలీసుల నిర్బంధాలతో ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలను అడ్డుకోవచ్చు గానీ ప్రజల్లోని ఆవేశాన్ని, కోపాన్ని ఆపలేరని హితవు పలికారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంటూనే, మరో పక్క బస్సు చార్జీలను పెంచడం చూస్తుంటే ఒక చేత్తో ఇస్తూనే మరో చేత్తో లాక్కోవడం కాదా అని ప్రశ్నించారు. అసలు మిమ్మల్ని ఫ్రీ బస్ పెట్టమన్నది ఎవరు, బస్సు చార్జీలను పెంచమన్నది ఎవరు, బస్సు ఛార్జీల పెంపుపై సీఎం సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అసమర్థ, అరాచక పాలన కొనసాగుతుందని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేయడం ధ్యేయంగా పెట్టుకున్నదని విమర్శించారు. రైతులకు యూరియా సరఫరాలో ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. నాడు కేసీఆర్ పాలన సమయంలో రైతులు ఆటోలో యూరియా బస్తాలే ఇంటికి వచ్చేవని కేసీఆర్ పాలన ను గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. రైతులు పండించిన వడ్లను కొనలేని దుస్థితిలో ప్రభుత్వం ఉన్నదని రైతాంగం తో మహిళలు, నిరుద్యోగ యువత, విద్యార్థులతో పాటు అన్నీ వర్గాల ప్రజలను పచ్చి బట్టతో గొంతు కోసేలా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని దుయ్యబట్టారు. దేశంలోనే ఘోరంగా విఫలమైన ప్రభుత్వం ఏదైనా ఉందంటే, అది కేవలం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని వాపోయారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే గట్టి బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే వివరించారు.

# దేశానికి సేవ చేయడం అంటే ప్రజలకు సేవ చేసినట్టే

**ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**
**ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కేంబ్రిడ్జ్ ఆడిటోరియంలో ప్రధాన మంత్రి జన్మదిన వేడుకలు, విశిష్ఠ వ్యక్తులకు ఘనంగా సన్మానాలు**
**హాజరైన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**





**మేడ్చల్ మల్కాజిగిరి (ప్రతినిధి,అక్టోబర్9,(నినాదం):** దేశం, సమాజం పట్ల అచంచలమైన నిబద్ధతతో సేవలందించి దేశానికి, రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవం తెచ్చిన విశిష్ఠ వ్యక్తులను సన్మానించడం ద్వారా వారికి గౌరవం తెలియజేయడం మనందరికీ ప్రేరణగా నిలుస్తుందని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా చేపట్టిన సేవా పక్షం 2025లో భాగంగా, నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కేంబ్రిడ్జ్ ఆడిటోరియంలో నిర్వహించిన విశిష్ఠ వ్యక్తుల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీతలు చింతల వెంకటరెడ్డి, అలంపూర్ సాయిబాబా గౌడ్, చింతకింది మల్లేశం, అర్జున అవార్డు గ్రహీత అనూప్ కుమార్ యమ, లెఫ్టినెంట్ కల్నల్ డా. ఎన్. శేషగిరి రావు, రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ కొండపల్లి సాయి సుమన్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి తోట మురళీ కృష్ణ, ఆర్థోపెడిక్ సర్జన్ దశరథ రామిరెడ్డి, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. బి. రవిశంకర్, ఫస్ట్ ఫీమేల్ ఫ్లూటిస్ట్ జయప్రద రామమూర్తి, ఆధ్యాత్మిక వేత్త డా. అనంతలక్ష్మీ, బాస్కెట్‌బాల్ కోచ్ బి. హరికృష్ణ ప్రసాద్ గార్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ దేశానికి, సమాజానికి అంకితభావంతో సేవలందించిన వారిని గుర్తించి గౌరవించడం ఎంతో సంతోషకరం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రతి రంగానికి కొత్త గుర్తింపు లభిస్తోంది. విద్య, వైద్య, క్రీడా, పారిశ్రామిక, సినీ రంగాల్లో కృషి చేసిన వారిని పద్మ అవార్డులు, అర్జున అవార్డులు వంటి జాతీయ సత్కారాలతో గౌరవించడం మోదీ ప్రభుత్వ ప్రత్యేకత, అని తెలిపారు. సేవా పక్షం కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 28,000 మంది రక్తదానానికి నమోదు చేసుకోగా, వారిలో 26,000 మంది రక్తదానం చేశారు. వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో దేశాన్ని నంబర్ వన్‌గా నిలపడం మోదీ ప్రభుత్వ లక్ష్యం. నూతన విద్యా విధానం ద్వారా భారత విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. భవిష్యత్తులో భారత్ ప్రపంచానికి బ్రాండ్ అంబాసిడర్‌గా నిలుస్తుందనే నమ్మకం కలిగింది, అని మల్క కొమరయ్య పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ సమాజానికి సేవ చేసిన వ్యక్తులను గుర్తించి సన్మానించడం మోదీ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. రాజకీయాలు అంటే కేవలం ఎన్నికలపరమైన కార్యక్రమాలు కాదు. దేశ సేవ, ప్రజా సేవకూ రాజకీయ నేతలు అంకితభావంతో ఉండాలి. మానవసేవే మాధవసేవ. దేశానికి సేవ చేయడమే ప్రజలకు సేవ చేసినట్టే. ఈ సత్కార కార్యక్రమం నిర్వహించిన సేవా పక్షం రాష్ట్ర కన్వీనర్ మల్క కొమరయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు, అని అన్నారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేంద్ర గౌడ్ మాట్లాడుతూ సేవా పక్షం కార్యక్రమం ద్వారా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరచిన వారిని సన్మానించడం ఎంతో ఆనందదాయకం. సన్మాన గ్రహీతలకు అభినందనలు తెలుపుతున్నాను,అని అన్నారు.

## బీసీ రిజర్వేషన్ల హామీ బూటకం

**రామాగౌడ్ ధ్వజం**



**చేవెళ్ల అక్టోబర్ 9 (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ కేవలం ప్రజలను మోసగించే నాటకమని భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) చేవెళ్ల మండల ఉపాధ్యక్షుడు రామాగౌడ్ విమర్శించారు. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే ప్రభుత్వం ఇలాంటి ప్రకటనలు చేస్తోందని ఆయన ఆరోపించారు, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక 22 నెలలు గడిచినా పంచాయతీ పాలన కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పాలనాపరమైన వైఫల్యాలను దాచిపెట్టేందుకే రిజర్వేషన్ హామీల రూపంలో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. బీసీలకు నిజమైన న్యాయం చేయాలంటే ఎన్నికలు తక్షణ మే నిర్వహించి, రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్లు అమలు చేయాలని రామాగౌడ్ డిమాండ్ చేశారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ బలహీనపడుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతోందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.

## కాంగ్రెస్ అంటేనే మోసం : రోహిత్ రెడ్డి



**వికారాబాద్, అక్టోబర్ 9(నినాదం) :** కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసమని ప్రజలకు తెలిసే విధంగా కాంగ్రెస్ బాకీ కార్డుతో ఇంటింటికీ ఇంటింటికీ తిరిగి ఏ వర్గానికి ఎంత బాకీ పడ్డారో కాంగ్రెస్ బాకీ కార్డులను పంచి, ప్రజలకు తెలియజేయాలని పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. గురువారం తాండూర్ లో కాంగ్రెస్ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ ఇంటింటికీ తిరిగి ఏ వర్గానికి ఎంత బాకీ పడ్డారో కాంగ్రెస్ బాకీ కార్డులను పంచి, ప్రజలకు తెలియజేయాలని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఇచ్చి, అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే అన్ని హామీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి 22 నెలలు గడుస్తున్నా ఒక్క పథకమూ సక్రమంగా నెరవేర్చకుండా, వాటి ఊసే ఎత్తకుండా ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. అడ్డగోలు హామీలతో, అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, కాంగ్రెస్ ఒక్కొక్కరికి ఎంత బాకీ ఉందో చెప్పడానికి ఈ కాంగ్రెస్ బాకీ కార్డు బ్రహ్మాస్త్రంలా పని చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్లి చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. తాండూర్ నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాలు పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో ఆయా మండలాల బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన పెద్దేముల్ మండల కాంగ్రెస్ నాయకులు



**వికారాబాద్, అక్టోబర్ 9(నినాదం ):** తాండూర్ మాజీ ఎమ్మెల్యే ఫైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దేముల్ మండలం ఎర్రగడ్డ తాండా కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ళ తరబడి కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికి పార్టీ అధికారం వచ్చాక కష్టపడిన వారిని విస్మరించిందని అన్నారు. ఈ నేపథ్యంలోనే పార్టీ మారుతున్నట్లు చెప్పారు. ఎస్టీలను బీఆర్ఎస్ పార్టీ ఆదుకున్నదని తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత మాజీ సీఎం కేసిఆర్ కే దక్కుతుందని వారు నమ్ముతున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో ముందు నుంచి ఉన్న నాయకులకు, కార్యకర్తలకు ప్రాధాన్యం లేదని చెప్పారు. పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులకు, కార్యకర్తలకు పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రాధాన్యం లభించడం లేదని. కష్టపడి పని చేసిన కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో విలువలేదని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన వారిలో నారాయణ, శంకర్, గోపాల్, గోపాల్ చవాన్, మోహన్ సింగ్, జగన్, లక్ష్మణ్, రాము తదితరులు ఉన్నారు. వాటిలో చేరిన వారికి ఫైలెట్ రోహిత్ రెడ్డి బిఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానించారు.

## పేదల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు కృషి అభినందనీయం

**మారి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం**



**జవహర్ నగర్, అక్టోబర్ 9 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బస్తీల పేదల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్క స్వచ్ఛంద సంస్థ నిరంతరం కృషి చేయాలని భారత గ్రామ నవనిర్మాణ సంస్థ (మారి) పిలుపునిచ్చింది. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందమూరి నగర్, శాంతినగర్ ,అయ్యప్ప సొసైటీ, వైయస్సార్ నగర్, బస్తీలలో ప్రాథమిక సౌకర్యాల గురించి అవగాహన కల్పిస్తూ గురువారం భారత గ్రామ నవనిర్మాణ సంస్థ(మారి) ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అభివృద్ధికి సంబంధించిన విషయాలపై పరిష్కారాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మారి సభ్యులు మాట్లాడుతూ జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో పేద ప్రజలు ఎక్కువగా నివసిస్తున్నారని వారికి కనీస సౌకర్యాలు , ఆహారం దుస్తులు గూడు తదితర ప్రాథమిక సౌకర్యాల కల్పనలకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భారత గ్రామ నవనిర్మాణ సంస్థ ప్రజల కొరకు ముఖ్యంగా స్లం ఏరియాలో ఉన్నటువంటి పేద ప్రజల అభ్యున్నతి కొరకు నిరంతరం పాటుపడుతుందని పేద ప్రజల ఆరోగ్య రక్షణ సర్వతోముఖాభివృద్ధి మా ముందున్న లక్ష్యం అని తెలిపారు. పేదలకు తమ స్వచ్ఛంద సంస్థ నుండి హితోదికంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం ప్రతి కాలనీలోని ప్రజలను కలుసుకొని వారి సమస్యల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సుచరిత, కార్తీక్, అశోక్, దేవి సుంకరి, అనిలా, ఆమ్రపాలి, అభినవ్, జ్యోతి, శ్రీలత ,బస్తీ పెద్దలు యాదగిరి, విజయ్, జావీద్, బస్తీ ప్రజల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్పొరేటర్లు ముందుస్తు అరెస్టులు



**అల్వాల్, అక్టోబర్ 9 (నినాదం):** పెంచిన ఆర్టీసీ బస్ ఛార్జీలు తగ్గించాలని టిఆర్ఎస్ చలో బస్ భవన్ కార్యక్రమం చేపట్టింది. టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన చలో బస్సు భవన్ నిలుపు నేపథ్యంలో గురువారం ఉదయం 6 గంటలకు అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ను కార్యకర్తలను అరెస్టు చేసి అల్వాల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్పొరేటర్లు మాట్లాడుతూ మహిళలను చూడకుండా ఉదయం అరెస్టు చేసి 12 గంటల వరకు పోలీస్ స్టేషన్ లోనే ఉంచడం సూచనీయమని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన 22 నెలలలో నాలుగు సార్లు బస్సు చార్జీలు పెంచి ప్రజలకు తీవ్ర ఇబ్బంది గురి చేస్తున్నారన్నారు. పేదల ప్రభుత్వం అన్న కాంగ్రెస్ ఇలా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ కిషోర్ గౌడ్, విజయ్ శేఖర్, జావిద్ మహేష్, సాజిద్ ,జామ మహేందర్ ,ఢిల్లీ పరమేష్ ,చరణ్ గిరి ,తదితరులు ఉన్నారు

# పర్యావరణ పరిరక్షణలో మేము సైతం

**మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో**
**మొక్కలు నాటిన గీతం అధ్యాపకులు, విద్యార్థులు**





**పటాన్ చెరు. అక్టోబర్ 9(నినాదం) :** పర్యావరణ స్థిరత్వం, దానిపై అవగాహన, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందిలో సంఘటిత భావాన్ని ప్రోత్సహించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని మహిళా సాధికారత విభాగం (డబ్ల్యూఈసీ) గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించింది. పచ్చదనం, పరిశుభ్రత, మరింత స్థిరమైన ప్రాంగణ వాతావరణాన్ని పెంపొందించడంలో గీతం కుటుంబ సభ్యులంతా సమిష్టి బాధ్యత తీసుకునేలా ప్రేరేపించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. గీతం ప్రాంగణంలోని ఎంపిక చేసిన ప్రాంతాలలో మొక్కలు నాటడంలో అంతా ఉత్సాహంగా పాల్గొని, పర్యావరణ పరిరక్షణలో గీతం నిరంతర నిబద్ధతను పునరుద్ఘాటించారు. మహిళా సాధికారత విభాగం చైర్ పర్సన్ ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, పర్యావరణ స్పృహను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు పర్యావరణ సమతుల్యతకు దోహదపడటమే కాకుండా విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న వారందరిలో సోదర భావం, సమిష్టి కృషి, తమదనే భావనను పెంపొందిస్తాయన్నారు. రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, సీనియర్ అధ్యాపకురాలు ప్రొఫెసర్ ఎం.అక్కలక్ష్మి, క్రీడా విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నారాయణరావు, ఎస్టేట్ అధికారి ఎం.సతీష్ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, అందరినీ ఉత్సాహపరిచారు. మహిళా సాధికారత విభాగం సభ్యులు, పలువురు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మొక్కలు నాటడంలో చురుకుగా పాల్గొన్నారు. వారి సమిష్టి కృషి, ఐక్యతా స్ఫూర్తి, ఉమ్మడి ఉద్దేశ్యాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబించడమే గాక, గీతం సంస్కృతి, సామాజిక బాధ్యతలను మరోమారు వెల్లడించింది.

## రైతులు కోనూరు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఏపీఎం లక్ష్మీ నరసమ్మ**

**సిద్దిపేట(దుబ్బాక)నినాదం:** రైతులు కొనుగోలు కేంద్రంలో సృజన చేసుకోవాలని ఏపీఎం లక్ష్మీ నరసమ్మ అన్నారు. గురువారం మిరుదొడ్డి అంబర్పేట భూంపల్లి మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వారి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. ప్రభుత్వ నిర్ణయించిన ధరకు రైతు ఖాతాలో 24 గంటల్లో రైతు ఖాతాలో డబ్బులు జమ చేయడం తెలిపారు రైతులు దళాలను ఆశ్రయించకుండా గ్రామాల్లో నిర్వహించిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ఏ గ్రేడు 2389రూ, బి గ్రేడు 23 69 రూపాయలు నిర్ణయించడం జరిగిందన్నారు. రైతులు దళాలను ఆశ్రయించకుండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు బాలరాజు ఈశ్వరమ్మ వరలక్ష్మి జ్యోతి ప్రభాకర్ తో పాటు వివిధ గ్రామాల వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి**



**కరీంనగర్, అక్టోబర్ 9 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘాల తో ఒప్పందం ప్రకారం పెండింగ్ బిల్లు లు విడుదల చేయాలని డి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి డిమాండ్ చేశారు.గురువారం కరీంనగర్ జిల్లా కమిటీ ఏర్పాటు చేసిన డిటిఎఫ్ సమావేశంలో మాట్లాడుతూ, ప్రభుత్వం జేఏసీ నేతలకు జరిగిన చర్చల సందర్భంగా జరిగిన ఒప్పందం ప్రకారం ప్రతీ నెల ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లుల చెల్లింపులకై రూపాయలు 700 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఏ నెల కూడా చెప్పిన మేరకు బిల్లులు విడుదల చేయలేదని కావున పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న 5 డి. ఏ లు లు విడుదల చేసి ,జూలై 1,2023 నుండి పి ఆర్ సి అమలుచేయాలని, హెల్త్ కార్డులపై ఓపి తో సహా అన్ని రకాల నగదు రహిత వైద్యం అందించాలని ఆర్థిక భారం పడని 317 జీవో బాధితుల సమస్యల పరిష్కారం పెండింగులో ఉన్న ఇతర సమస్యలను పరిష్కరించాలని ,జీవో 25 అమలుతో ఇటు ప్రాథమిక ,అటు ఉన్నత పాఠశాలల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. జీవో 25 ను సవరించి ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతి కి ఒక ఉపాధ్యాయుడిని , అదే విధంగా ఉన్నత పాఠశాలలో గంపగుత్తగా సంఖ్య ఆధారంగా కాకుండా మీడియం ను సెక్షన్లు కూడా పరిగణలోకి తీసుకొని స్కూల్ అసిస్టెంట్ల ను కేటాయించాలని కోరారు. పదోన్నతుల అనంతరం ఎస్ జి టి పోస్ట్ ఖాళీలు అయినందున డీ ఎస్ సి ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కరీంనగర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలో జరిగిన ఉపాధ్యాయుల సర్దుబాటు లోని అక్రమాలను సవరించి కొత్త సర్దుబాటు ఉత్తర్వులు జారీచేయాలని కోరారు.డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డిగారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత డిటిఎస్ గా మన పైన ఉందన్నారు.ఈ సమావేశంలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు నారాయణరెడ్డి ,పూర్వ రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి, జిల్లా ఉపాధ్యక్షులు ఏ. దామోదర్,టి. తిరుపతి, జిల్లా కార్యదర్శులు ఏ.శ్రీనివాస్, ఆర్ .శంకర్, బి.రమేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తూముల తిరుపతి, కె.రాజమౌళి, చకినాల దేవేందర్, వి.రామ్ కిరణ్,యం. సదానందం జిల్లా ఆడిట్ కమిటీ బాధ్యులు యు.శంకర్, ఆర్.శ్రీనివాస్, ఎస్ సంపతి ,శివ కుమార్ లు పాల్గొన్నారు.



## కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసిన నాయకుడు ప్రహ్లాద్

**ఘనంగా ప్రహ్లాద్ శ్రద్ధాంజలి వేడుకలు**

**జమ్మికుంట, అక్టోబర్ 9 (నినాదం):** ఎలాంటి రాజకీయ వత్తిళ్లకు తలోగ్గకుండా మున్సిపల్ ఉద్యోగుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేసి ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తింపు పొందడానికి కృషిచేసి టీఎన్జీవో ఎస్ యూనియన్ అనుబంధ సంస్థ గా గుర్తింపు చేసిన యూనియన్ వ్యవస్థపాక నేత ప్రహలాద్ మరణించిన సందర్బంగా జమ్మికుంట పురపాలక సంఘ కార్యలయం నందు వారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి గటించి నివాళులు అర్పించిన సిబ్బంది కార్మికులు. ఇట్టి సభలో మున్సిపల్ మేనేజర్జి రాజిరెడ్డి మునిసిపల్ మేనేజర్ ప్రహలద్ సేవలు ప్రతి మునిసిపల్ ఉద్యోగి మరువకూడదని వారి కృషి వల్లనే మునిసిపల్ ఉద్యోగులకు యూనియన్ అనే ఒక ప్లాట్ ఫామ్ లభించిందని, ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ట్రెజరీ ద్వారా జీతాలు పొందు తున్నారని, తమ హక్కులు సాధించుకో గలుగుతున్నామని వారి ఆత్మకు, శాంతి కలగాలని, ప్రగాఢ సంతాపం తెలిపినారు.ఈ కార్యకమములో వికాస్ ఏఈ, జెయవో రాజ శేఖర్ రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, శ్రీనివాస్, సానిటరి ఇన్స్పెక్టర్ మహేష్, బిసి లు, వార్డ్ ఆఫీసీసర్స్, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ప్రారంభించిన సుడా చైర్మన్

**చివరి లబ్ధి దారుడి వరకు ఇందిరమ్మ ఇండ్లిస్తాం**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, అక్టోబర్ 9(నినాదం):** రేకుర్తి బుడిగె జంగాల కాలనీలో పలువురు ఇందిరమ్మ ఇండ్ల లబ్దారుల ఇండ్లకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇల్లిస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూమి ఉన్న చివరి లబ్దిదారుని వరకు ఇండ్లు మంజూరు చేస్తుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.కరీంనగర్ నియోజకవర్గంలో ఆలస్యమైనందున అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ఇంకా పూర్తి కాలేదని మిగిలిన అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.భూమి పూజ చేసుకున్న లబ్ధిదారులు తూర్పులా పోచవ్వ,పర్వతం స్వప్న,కళ్లెం అంజవ్వ, చింతల లక్ష్మి.ఈ కార్యక్రమంలో అస్తపురం రమేష్, పర్వతం మల్లేశం, అస్తపురం తిరుమల,మ్యాక శ్రీనివాస్,దుబ్బుల రాజయ్య, లింగంపల్లి లచ్చాయ్యా తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ జిల్లా కేంద్రంగా వాకర్ ఇంటర్నేషనల్ 304 ఏర్పాటు

**కరీంనగర్, అక్టోబర్ 9(నినాదం):** పార్వతీపురంలో జరిగిన వాకర్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ లో వాకర్ ఇంటర్నేషనల్ సమావేశంలో 304 కరీంనగర్ జిల్లా కేంద్రంగా 9 జిల్లాలతో నూతన జిల్లా ఏర్పాటు చేయడం జరిగింది. కొత్తగా ఏర్పడ్డ, 304 డిస్టిక్ గవర్నర్ గా అన్నమనేని సుధాకర్ రావు డిస్టిక్ గవర్నర్ ఎలెక్ట్ గా గుడిపాటి రమణారెడ్డి డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీగా గొట్టుముక్కల రవీందర్ నియమించడం జరిగింది.ఎన్నుకో బడిన కార్యవర్గాన్ని గురువారం రోజున ఉదయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం కరీంనగర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి,కన్నం శ్రీనివాస్ కెముసారం తిరుపతి, వల్లాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు మాట్లాడుతూ, నడవండి, నడిపించండి ఆరోగ్యమే మహాభాగ్యం. మానవసేవే మాధవసేవ అనే నినాదంతో జిల్లాలోని వాకర్ సంఘాలను బలోపేతం చేస్తూ, కొత్తగా వాకర్ సంఘాల ఏర్పాటు కోసం కృషి చేస్తూ, 304 జిల్లాను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. అలాగే తమను సన్మానించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం వాకర్ అసోసియేషన్ కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వాకర్స్ సభ్యులు కిషన్ రావు, చాడ రవీందర్ రెడ్డి, సుమన్, పోలీస్ సత్తన్న, ఆడెపు కమలాకర్, శ్రీధర్ రెడ్డి, పెద్ది శ్రీనివాస్,కలర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దేశపూర్వకంగానే బీసీలకు మోసం

**జివి. రామకృష్ణరావు**

**జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు**



**కరీంనగర్, అక్టోబర్ 9(నినాదం):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బాధ్యత వహించి రాజీనామా చేయాలి. వెనుకబడిన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఎంఎస్. నం.9ను గౌరవనీయ న్యాయస్థానం కొట్టి వేయడం రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా బీసీ వర్గాల సమాజానికి తీవ్ర నిరాశ కలిగించిందని జిల్లా బిఆర్ ఎస్ అధ్యక్షులు జివి రామకృష్ణ రావు అన్నారు.ఒక ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి ఈ జి.ఓ. చట్టపరంగా నిలబడదని, రాజ్యాంగపరమైన ఆధారం లేదని పూర్తిగా తెలిసే తెలుసుకుని కూడా ఉద్దేశపూర్వకంగా జారీ చేశారు. ముందుగానే ఈ ఆదేశాన్ని కోర్టు కొట్టివేస్తుందని తెలిసినా, ప్రజల్లో నమ్మకం కలిగించేందుకు నాటకం ఆడారు.అన్నారు. కోర్టులో విచారణ జరుగుతున్న రోజునే మంత్రి వర్గ సభ్యులను హైకోర్టు, సుప్రీంకోర్టులకు పంపిస్తూ, తాను జిఓ.కు అనుకూలంగా తీర్పు రావాలనే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రజల్లో తప్పుడు భావన సృష్టించారు. ఇది ప్రజలతో చేసిన మోసం మాత్రమే కాదు, బీసీ వర్గాల ఆశలతో నిర్దయమైన ఆట కూడా, తెలంగాణ సమాజం ఆయన ఈ రాజకీయ మాయచాటువులను ఎప్పటికీ క్షమించదు. గౌరవనీయ న్యాయస్థానంపై ఎలాంటి నింద వేయరాదు, ఎందుకంటే వారు చట్టం. రాజ్యాంగం ప్రకారం నిర్ణయం ఇచ్చారు.అని ఒక ప్రకటన లో తెలిపారు.

## తపాలా సేవలకు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు

**శుభాకాంక్షలు తెలిపిన ఆల్ఫోర్స్ విద్యార్థులు**



**కరీంనగర్, అక్టోబర్ 9(నినాదం):** తపాల సేవలు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాయని ఈ సేవల ద్వారా ఎన్నో అవసరాలు తీరుతాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేడకగా నిర్వహించినటువంటి ప్రపంచ తపాల దినోత్సవ వేడుకలకు ఆత్మీయ అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎంతో పురాతన కాలం నుండి తపాల సేవలు కొనసాగుతున్నాయని చాలామందికి అనేక లాభాలు జరుగుతున్నాయని చెప్పారు. ఆధారంగా భావిస్తారని ఈ సేవల ద్వారా ఎన్నో అవసరాలు తీరుతుంది అని చెప్పడంలో ఎటువంటి సంశయం లేదని చెప్పారు.ప్రపంచాన్ని సామాజిక ఆర్థిక అభివృద్ధి పాత్రలో గొప్పగా వ్యవహరిస్తుందని, ప్రజలకు వారి జీవితంలో తపాల సేవలో అందించే సేవలను చక్కగా తెలియపరిచారుప్రపంచవ్యాప్తంగా జరుపుకునేటువంటి ఈ వేడుక ద్వారా ప్రతి ఒక్కరు తపాలా ఉద్యోగులను గౌరవించి అనుసరిస్తున్న విధానాన్ని గౌరవించాలని కోరారు.వేడుకల సందర్భంగా కొత్తపల్లిలోని తపాలా కార్యాలయాన్ని సందర్శించి సబ్ పోస్ట్ మాస్టర్ సంపత్ కుమార్, పర్యవేక్షకులకు, పోస్టల్ సిబ్బందికి జ్ఞాపికలను ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## వ్యవసాయ బావిలో నెమలి

**రక్షించి అడవిలో వదిలేసిన అటవీశాఖ అధికారులు**

**వేములవాడ, అక్టోబర్ 09 (నినాదం):** ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడిన నెమలిని అటవీశాఖ అధికారులు రక్షించి అడవిలో వదిలి వేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం లింగంపల్లి గ్రామంలోని వెంకటేష్ అనే రైతు గురువారం ఉదయం బావి వద్దకు వెళ్లగా నెమలి పడి ఉండడాన్ని గమనించాడు. వెంటనే అటవీశాఖ అధికారులు సమాచారం అందించాడు. విషయం తెలుసుకున్న అధికారులు అక్కడికి చేరుకొని తాళ్ల సాయంతో బావిలో దిగి నెమలిని బయటకు తీసి అనంతరం స్వేచ్ఛగా అడవిలో వదిలేశారు. జాతీయ పక్షి నెమలికి స్వేచ్ఛ లభించేలా సకాలంలో అధికారులకు సమాచారం అందించిన వెంకటేష్ ను అటవీశాఖ అధికారులతో పాటు గ్రామస్తులు అభినందించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి




**జమ్మికుంట, అక్టోబర్ 9 (నినాదం):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ తో కలిసి జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది హాజరు రిజిస్టర్ ను,ఫార్మసీ రూమ్ ను,లేబర్ రూమ్ ను రికార్డులను పరిశీలించడం జరిగింది,తనిఖీ లో భాగంగా ఆరోగ్యశాఖ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అందులోఎన్ సి డి క్లినిక్స్ ను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్ సి డి పరీక్షలు హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్ ,ఓరల్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలని టీబి వ్యాధి నిర్ధారణ కొరకు ఏ సి ఎఫ్ క్యాంపుల ను పెట్టి, స్పూటం శాంపిల్స్ సేకరించాలనీ. అవసరం అనుకున్న వారికి ఎక్రే తీయించాలనీ తెలిపారు.ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం శుక్ర వారం తప్పనిసరిగా నిర్వహించాలని అందులో మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని మహిళలందరూ పాల్గొనేలా చూడాలని, .జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శుక్రవారం సభ లో మహిళలందరూ పాల్గొనేలా ప్రోత్సహించాలని, 5.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధుల మీద తీసుకోవాల్సిన జాగ్రత్తలు డ్రైడే మీద ప్రజలకు అవగాహన కల్పించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.బీపీ,షుగర్ మందులు ప్రైవేటుగా వాడేవారిని ప్రభుత్వం అందించే మందులనే వాడే విధంగా ప్రోత్సహించాలని తద్వారా వారిని ఆర్థిక భారం నుంచి తప్పించవచ్చు అని ప్రభుత్వ మందులు సమర్ధవంతంగా పనిచేస్తాయని, అబ కార్డ్స్ ను ఇంప్రూవ్ చేయాలని ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకునేలా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, వైద్యాధికారి డాక్టర్ వరుణ, ఫార్మసిస్ట్ రాజ శ్రీధర్ రావు, నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్,ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న రేవంత్ ప్రభుత్వం

**బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొట్టే మురళి కృష్ణ**



**కరీంనగర్, అక్టోబర్ 9(నినాదం):** రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొట్టే మురళీకృష్ణ మండి పడ్డారు. గురువారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ కి ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యే అవకాశం ఉందని, ప్రజా వ్యతిరేకత ఎక్కువగా ఉండడంతో రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో కాంగ్రెస్ సర్కార్ పనిచేయడం లేదని , కేవలం కోర్టుల్లో హడావిడి చేస్తూ, అసలు అంశాన్ని పక్కదోవ పట్టించే రాజకీయాలను కాంగ్రెస్ చేస్తుందని ఆయన ఫైర్ అయ్యారు.స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో గందరగోళ పరిస్థితులను సృష్టించిన కాంగ్రెస్ పార్టీ ముందు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల గందరగోళంపై కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ విషయంలో ప్రజల్ని నమ్మించి మోసం చేసేందుకే కోర్టుల వద్ద మంత్రులు హడావిడి చేస్తున్నారని, నిన్న హైకోర్టు వద్ద మంత్రుల హడావుడి సినిమా హైడ్రామను తలపించిందనీ ఆయన విమర్శించారు. స్థానిక సంస్థలను నిర్వహించాలనే ఆలోచన కాంగ్రెస్కు లేదని, పార్టీ పరంగా ఎన్నికల ప్రక్రియను ఇంతవరకు ప్రారంభించనిచని విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జులు నాయకులకే ఎన్నికల నిర్వహణపై అనుమానాలు ఉన్నాయన్నారు. ఎన్నికలు జరగవని వారి పార్టీ క్యాడర్కు కాంగ్రెస్ నాయకులే చెప్తున్నారని, కోర్టులో కేసులు వేయించింది కాంగ్రెస్ పార్టీ ఫీజులు చెల్లించింది కాంగ్రెస్ నాయకులే నని ఆయన ఆరోపించారు.



## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**కలెక్టర్ ఎం. హరిత**

**వేములవాడ, అక్టోబర్ 9(నినాదం):** ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాజన్న సిరిసిల్ల కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. జిల్లాలోని బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని విభాగాలు, వార్డులను పరిశీలించి, సిబ్బంది హాజరు వివరాలు, రిజిస్టర్, ఫార్మసీ తదితర అంశాలపై ఆరా తీశారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వైద్యం కోసం ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో అందించే సేవలపై అవగాహన కల్పించాలని, ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు.



# ఆవోపా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం






**సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం**

**విద్యార్థుల తలరాతలు మార్చేది అధ్యాపకులే**

**ఆవోపా మండల అధ్యక్షుడు ఆకినపల్లి శ్రీనివాస్**

**జమ్మికుంట, అక్టోబర్ 9 (నినాదం):** అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మికుంట ఆవోపా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. జమ్మికుంట పట్టణంలోని గీతా మందిర్ ఫంక్షన్ హాల్ లో ఆవోపా అధ్యక్షుడు ఆకినపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా వాసవి మాత చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం పలువురు ఉపాధ్యాయులను ఆవోపా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని తల్లిదండ్రుల తర్వాత అత్యంత విలువైన స్థానం గురువులకే దక్కుతుందని వారు అన్నారు. విద్యార్థుల తలరాతను మార్చి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసేది ఉపాధ్యాయులు అని అలాంటి ఉపాధ్యాయులను అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. కుల మతాలకు ప్రాంతాలకు సంబంధం లేకుండా ప్రతి విద్యార్థిని అత్యుత్తమ విద్యార్థిగా తీర్చిదిద్ది వారికి సమాజంలో సముచిత స్థానం కల్పించడానికి ఒక ఉపాధ్యాయుడు పడే కష్టం అంతా ఇంత కాదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఎంత శ్రద్ధ వహిస్తారో వారి కన్నా రెట్టింపుగా విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి ఉపాధ్యాయుడు అంతే శ్రమిస్తారని అలాంటి ఉపాధ్యాయులకు సమాజంలో సముచిత స్థానం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఉపాధ్యాయులు బాదం సురేష్ బాబు ఆకినపల్లి శ్రీధర్ అల్లంకి శ్రీనివాస్ తాడిశెట్టి సురేష్ చిదురాల అర్చన కూర విజేందర్ రెడ్డి లను శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ, గురువులను మించిన దైవం లేదని అలాంటి గురువులను గౌరవించి వారి సూచనలు సలహాలు పాటిస్తూ శ్రద్ధతో చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడతారని ఒక విద్యార్థి ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకుంటే మాకు అంతకన్నా గౌరవం ఏది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవోప ప్రధాన కార్యదర్శి కొండ్ల నాగేష్ ఆర్థిక కార్యదర్శి మంచాల రాంబాబు మీడియా కన్వీనర్ భూపతి సంతోష్ తోపాటు జిల్లా బాధ్యులు సీనియర్ అవోపా సభ్యులు సభ్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఓటు చోరీపై పలు డివిజన్లలో సంతకాల సేకరణ

**సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్, అక్టోబర్ 9(నినాదం):** ఓటు చోరీపై పలు డివిజన్లలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమం లో పాల్గొన్న సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ దేశ వ్యాప్తంగా చేస్తున్న ఓటు చోరీని అరికట్టడానికి రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉద్యమంలో భాగంగా అన్ని ప్రాంతాలలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని ప్రజలు దీంట్లో భాగస్వామ్యం అవుతున్నారని నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో జరుగుతుందని అనుకున్న దానికంటే ఎక్కువ ప్రజల నుంచి స్పందన వస్తుందని నరేందర్ రెడ్డి అన్నారు.మల్కాపూర్ 16 డివిజన్ లో స్థానిక నాయకుడు బొమ్మ ఈశ్వర్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు కాశీపాక శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మడుపు మోహన్,శ్రవణ్ నాయక్, పంజాల స్వామి గౌడ్, పండుగ సాయి, కొక్కు సందీప్, గొర్రె పోచమల్లు, బొమ్మ సత్యనారాయణ, తొర్తి శ్రీనివాస్, కాసారపు ఎల్లాగౌడ్, తొర్తి మహేష్ తదితరులు పాల్గొన్నారు.20 వ ఇందిరమ్మ కాలనీ లో ఆస్తాపురం రమేష్ లత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆస్తా పురం తిరుమల, పర్వతం మల్లేశం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్ల టు భూపాలపల్లి రోడ్డు నిర్మాణానికి లైన్ క్లియర్

**నెరవేరనున్న మండల ప్రజల చిరకాల వాంఛ**

**కృషి చేసిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**మాజీ ఎంపిపి**

**చింతలపల్లి మలహాల్ రావు**



**మల్హర్ అక్టోబర్ 09 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం ఖమ్మపల్లి తాడిచెర్ల టూ భూపాలపల్లి రోడ్డుకు వయా కిషన్ రావు పల్లి అటవీ మార్గంగా భూపాలపల్లి జిల్లా 01 ఇంక్లైన్ గని వరకు ఇటీవల స్టేజ్ టూ పర్మిషన్ వచ్చిన విషయం తెలిసిందే. కాగా స్టేజ్ టూ పర్మిషన్ కు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 101 రిలీజ్ చేయడం జరిగింది. కిషన్ రావు పల్లి అటవీ రోడ్డుకు సంబంధించిన అన్ని అనుమతులు పూర్తిగా వచ్చినట్లు మాజీ ఎంపిపి చింతల పల్లి మలహల్ రావు తెలిపారు. త్వరలోనే అటవీ మార్గంగా రోడ్డు పనులు ప్రారంభం అవుతాయని స్టేజ్ టూ పర్మిషన్‌కు అనుగుణంగా ప్రభుత్వం జీవో 101 రిలీజ్ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అతి త్వరలోనే ఈ రోడ్డు పనులు ప్రారంభం అవుతాయని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఎదురు చూస్తున్న చిరకాల కోరిక నెరవేరవుతుందని దీనికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు మండల ప్రజల తరుపున మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలే

**నీతి అయోగ్ ప్రభరి అధికారి పొసమి బసు**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినా దం):** పోషణలోపంతో బాధపడుతున్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నీతి అయోగ్ ప్రభరి అధికారి పొసమి బసు తెలిపారు.. గురువారం గణపురం మండలం బుర్రకా యలగూడెం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులు పూల బొకే అందించి ఆమెకు స్వాగతం పలికారు. చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడుతూ, మీ పేరేంటి... నాకోసం ఎదురు చూస్తున్నారా అంటూ వారిని పలకరించారు. తరువాత ఆమె పోషణ లోపంతో బాధపడుతున్న చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రస్తుతం 140 మంది చిన్నారులు పోషణలోపంతో బాధప డుతున్నారని, వారికి తగిన వైద్య శిబిరాలు నిర్వహించి, అవసరమైన పోషకాహారాన్ని అందించాలని ఆమె సూచించారు. అలాగే గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అంది స్తున్న బాలామృతం గురించి, అలాగే కిశోర బాలికలకు పంపిణీ చేస్తున్న పల్లి, మిల్లెట్ చిక్కీలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం 8,550 మంది కిశోర బాలికలకు పల్లి, మిల్లెట్ చిక్కీలు అందిస్తున్నామని అధికారులు నుండి సమాచారం అందుకున్న ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వహణ బావుందని సిబ్బందిని అభినందించారు. అనంతరం గర్భిణులకు పోషణ మాసంలో భాగంగా సీమంతాలు చేసి ఆరోగ్య పరిరక్షణ చర్యలు పాటించాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేపించుకుంటూ వైద్యుల సల హాలు, సూచనలు పాటిస్తూ సుఖ ప్రసవాలతో పాటు ఆరోగ్య వంతమైన బిడ్డలకు జన్మనివ్వాలని సూచించారు. అంతకు ముందు రేగొం డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్ పరిశీలించారు. ఎలాంటి వ్యాధులకు సేవలకు వస్తు న్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశాలకు ఆశా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు విచ్చేసిన ప్రభరి అధికారి పొసమి బసుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, సిపిఓ బాబురావు, ఉప వైద్యాధికారి డా శ్రీదేవి, డా ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీపీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భూపాలపల్లిలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జెండా ఆవిష్కరణ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థుల పోరాటం త్యాగాల వల్ల ఏర్పడ్డ రాష్ట్ర తెలంగాణ ద్రోహుల వశం అయిందన్నారు. విద్యార్థుల త్యాగాలు కేసులు బాష్ప వాయు ప్రయోగం అనేక రకమైన నిర్బంధాలు అధికమించి ఇప్పటి వరకు సంఘంపై నిర్బంధాలు ఉన్నప్పటికీ సంఘం కొనసాగుతూనే ఉందన్నారు. ఆనాడు గద్దర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, ప్రజాస్వామ్యక తెలంగాణ రావాలనే లక్ష్యంతో భూమి లేని పేదలకు ప్రభుత్వం భూములు పంచాలని, ఇండ్లు లేని వారికి ఇండ్లు ఇవ్వాలని ఉద్యోగాలు ఇవ్వాలని అనేక రకాల ప్రజల సమస్యల మీద పోరాటం చేసిందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆదివాసుల హక్కుల కోసం పోరాడి. దోపిడీ లేని సమాజం కోసం తెలంగాణ ప్రజా ఫ్రంట్ పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు కుడిమేత సరస్వతి. జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి. జిల్లా అధికార ప్రతినిధి ఆకుల లలిత. జిల్లా నాయకులు మినుగు నగేష్. ప్రభాకర్. కుమార్. బాపు. శ్రీనివాస్. పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం శరీర దృఢత్వం

**-మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు**



**మహాదేవపూర్ అక్టోబర్ 9, (నినాదం):** క్రీడలు మానసిక ఉల్లాసం శరీర దృఢ త్వానికి తో డ్పాటును అందిస్తాయని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహా దేవపూర్ సిఐ వెంకటే శ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ ను ఎస్సై పవన్ కుమార్ తో కలిసి సందర్శించి విద్యార్థులకు క్రీడా వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థు లతో మాట్లాడు తూ క్రీడలతో పాటు చదు వులో ముందుండి బంగారు భవిష్య త్తును ఎంచుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఉన్న తమైన ఆశయాలు ఎంచుకొని చదివితే భవిష్యత్తు బంగారు మయంగా మారు తుందని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆ యన సూచించారు. ఈ కార్య క్రమంలో హాస్టల్ వార్డెన్ సాం బయ్యతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి అహంకార ధోరణితో బీసీలకు నష్టం

**మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 9(నినాదం) :** రేవంత్ రెడ్డి అహంకార ధోరణితో బీసీలకు తీవ్ర నష్టం జరుగుతున్న దని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఖిల్లా ఘనపూర్ మండల ఎన్నికల సన్నాహక సమావేశం పార్టీ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా ఎన్నికలు నిర్వహించాలని, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. మన బాకీ కార్డు ప్రజలకు బ్రహ్మాస్త్రం కావాలని, పార్టీ పట్ల విధేయత, ప్రతిష్ట పెంచే నాయకులు మన దగ్గర ఉండడం పార్టీకి బలం అని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీకి ఉన్న సమర్థవంతమైన నాయకులు, కార్యకర్తలు ఇతర సాంప్రదాయ పార్టీలకు లేరని, ఇది మనకు బలమని చెప్పారు. కోర్టు తీర్పును పక్కనపెట్టి ఎన్నికల సమరం సాగించాలని, ప్రతినిత్యం ప్రభుత్వ వైఫల్యం ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. బాకీ కార్డుల పంపిణీకి ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తున్నదని, ప్రతి ఇంటికి వెళ్లి బాకీ కార్డుల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన హామీలను, బకాయి పడ్డ రూపాయలను ప్రజలకు వివరించాలని వివరించారు. రేవంత్ రెడ్డి అభివృద్ధి చేయకుండా నిత్యం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, రేవంత్ రెడ్డి ప్రైవేటు వ్యవస్థ నడుపుతున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి మంచి పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. 22 నెలల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా రూ. 55 వేలు ఇస్తున్నామన్నారు.

## రాష్ట్ర కమిటీ సభ్యునిగా కొండ ఉప్పలయ్య...!



**డోర్నకల్/మరిపెడ అక్టోబర్ 09(నినాదం న్యూస్):** తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు-సి డబ్ల్యూ ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యునిగా కొండ ఉప్పలయ్య ఎంపికయ్యారు. సంఘం రాష్ట్ర నాల్గవ మహా సభలు గత రెండు రోజులుగా హైద రాబాద్ నగరంలోని సుం దరయ్య భవనంలో విజయ వంతంగా నిర్వహించారు. మ హబూబాబాద్ జిల్లాలో భవన నిర్మాణ కార్మిక సమస్యల పరిష్కారం కోసం కొండ ఉప్పులయ్య నిరంతరం కృషి చేశారు. వందలాదిమంది కార్మికులకు హెల్త్ కార్డులు, బీమా సౌకర్యం అందే విధంగా కార్మికులకు కోసం పోరాడారని తెలిపారు. ఉప్పలయ్య చేసిన పోరాటాలకు రాష్ట్ర సంఘం ఆయనకు ప్రత్యేక గుర్తింపునిచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో నూతన రాష్ట్ర కమిటీని 18 మంది తొ ఎన్నుకున్నారు. మరిపెడ నుండి కమిటీలో కొండ ఉప్పలయ్యకు స్థానం దక్కడం పట్ల భవన నిర్మాణ కార్మిక సంఘం మరిపెడ మండల నాయకులు కొండా వెంకన్న,యాదగిరి, భూషీపాక ముత్తయ్య లు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు బాలింతలకు అందజేయాలి



**డోర్నకల్/చిన్న గూడూరు అక్టోబర్ 09 (నినాదం న్యూస్):** పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సీడీపీవో ఎల్లమ్మ అన్నారు.పోషణ మహోత్సవాలు మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలంలోని అంగన్వాడి కేంద్రం, జడ్.పి. హెచ్.ఎస్ హైస్కూల్ లో ఐసిడిఎస్ సూపర్వైజర్ మిడతపల్లి శ్రీలత ఆధ్వర్యంలో పోషణ మాసం కార్య క్రమం ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీవో ఎల్లమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఆధునిక కాలంలో రసాయనిక ఎరువుల వినియోగంతో పండించిన పంటల వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. అందువల్ల ఊర్లో,ఇంటివద్ద పండించిన కూరగాయ లను తల్లు లు,గర్భిణులకు అందించాలని సూచించారు. పోషణమాసంలో ఆహారపు అలవా ట్లను గురించి ఇంటింటికి వెళ్లి అవగాహన పెంచాలని సూచించారు.ప్రతి నెల 1వ తేదీన అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లల ఎత్తులు,బరువులు పరీక్షించి, అవసరమైన పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభు త్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని గర్భిణులు,బాలింతలు,పిల్లలకు పోషణ విలువలతో కూడిన ఆహారాన్ని వండి అందిస్తున్నామ న్నారు. పోషక అవసరాల్లో అధిక శాతం మాంస కృత్తులు, ఐరన్ లాంటివి ఇవ్వాలన్నదే ఐసీడీఎస్ లక్ష్యమని వారు పేర్కొన్నారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు రావని,పౌష్టికరమైన ఆహారం తీసుకుంటే చిన్నారుల ఆరోగ్యం బాగుం టుందన్నారు. గర్భిణీలు, బాలింతలకు ఆహారంతో పాటుగా వ్యక్తిగత పరిశుభ్రత,పరిస రాల పరిశుభ్రతలపై అవగాహన కల్పించారు.ఏ సి డి పి ఓ తేజ కళ్యాణి,ఎంపీఓ రజిని, స్థానిక ఎమ్మార్వో సంపత్ కుమార్, ఇంచార్జ్ ఉపాధ్యాయురాలు హారతి, ఏపిఎం నరసింహారావు, మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్, అంగన్వాడీ టీచర్లు,గర్భిణీ స్త్రీలు, బాలింతలు,అంగన్వాడి ఆయాలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే బీసీలకు న్యాయం



**మిర్యాలగూడ అక్టోబర్ 9 (నినాదం) :** బీసీలకు42 శాతం రిజర్వేషన్ను ఇస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడిగా రిజర్వేషన్లు ప్రకటించి కోర్టు ద్వారా బీసీల గొంతు కోస్తున్నారు. మిర్యాలగూడ మండల పార్టీ అధ్యక్షులు చిలకల వెంకన్న యాదవ్ అన్నారు గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మొదటినుండి బీసీ బీసీల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ బీసీలు ఎస్సీలు ఎస్టీలు రాజకీయంగా ఇప్పటికీ చైతన్యవంతులు అయినట్టే అది ఒక తెలుగుదేశం పార్టీ నందమూరి తారక రామారావు ఆరోజు బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసి మహిళలకు చట్టసభలో 33 శాతం రిజర్వేషన్ కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ ఈరోజు నల్గొండ జిల్లాలో ఒక రిజర్వేషన్ల స్థానాలు తప్ప అన్ని స్థానాల్లో రెడ్లే ఎమ్మెల్యేలు ఎంపీలు స్థానిక సంస్థలలో ఆయన బీసీలకు న్యాయం జరుగుదేమంటే దాంట్లో కూడా రెడ్లు రెడ్ల ప్రాబల్యం ముందు కోర్టులో వారి ఆధిపత్యాన్ని చూపించగలిగినారు ఇప్పటికైనా బీసీ ఎస్టీ ఎస్సీలకు సముచిత స్థానము కల్పించగలిగే పార్టీ ఒక తెలుగుదేశం పార్టీ రేపు రాష్ట్ర బంద్ ప్రకటించిన బీసీ సంఘాలకు మరియు బడుగు బలహీన వర్గాలకు సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు.

**జి.ఓ నెంబర్ 9 పైన హైకోర్టు తీర్పు ఇవ్వడం**

## తీవ్ర నిరాశ కలిగించింది



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 9( నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో స్థాని క సంస్థల ఎన్నికల్లో రేవం త్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం సాహసోపేత మైన నిర్ణయం. ఇది జీ ర్ణించుకోలేని అగ్రవర్ణాలు హైకోర్టును ఆశ్రయించి బీసీలకు తీరని అన్యాయం చేశారని తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ కాసుల సత్యం ఆవేదన వెలిబుచ్చారు. గురువారం మాట్లాడుతూ బీసీల నోటికాడి తిండిని కాళ్లతన్నిన వారిని బీసీ బిడ్డలందరూ రాబోయే కాలంలో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీసీలకు అండగా నిలవాల్సిన బిజెపి పార్టీ, బీసీలకు వ్యతిరేకంగా నిలబడ్డ బిఆర్ఎస్ పార్టీలు తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే వరకు బీసీలంతా తమ జెండాలు వదిలి, రిజర్వేషన్ల సాధనే ఎజెండాగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పోరాటాల పురిటి గడ్డ తెలంగాణ అని, 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాట శంఖారావం పూరించాలని పిలుపుని చ్చారు. ఈ సమావేశంలో ముక్కెర అంజిబాబు యాదవ్, ఈ. సైదా నాయ క్, జానీ మియా, సయ్యద్, ఎండి రసూల్, సైదులు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



**మహాముత్తారం, అక్టోబర్ 09(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కోనంపేట గ్రామానికి చెందిన మడప మల్లిక అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా కోనంపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు చిడం వెంకటేష్ ప్రధానకార్యదర్శి ఇష్టం. మురళి, కమిటీ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. మృతురాలు మల్లిక చిత్ర పటానికి పూలమాలను సమర్పించారు. నిరుపేదలైన వారి కుటుంబ సభ్యులకు గ్రామ కమిటీ గ్రామ ప్రజల సహాయంతో అరక్వింటాల్ బియ్యం, 15 కిలోల వంట నూనె ఇతర గృహ అవసరాలకు సంబంధించిన సరుకులను సాయంగా అందించారు., ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ముఖ్య సలహాదారుడు మడప సమ్మయ్య, చిడం రాజయ్య, చిడం సత్యం, పైడి, మోహన్,గజ్జి రఘుపతి, తడండ్ల రామ్మూర్తి, మడప పోషయ్య, తొర్రెమ్ లక్ష్మణ్, మడప చంద్రక్క, ఇప్పల అంజి, మడే సతీష్, ఇష్టం ప్రవీణ్, చిడం శ్రీకాంత్, అన్వేష్,వంశీ,చింటూ,రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**నూతనకల్ అక్టోబర్ 9(నినాదం):** మండల కేంద్రం పోలీస్ ఠాణా లో ఆటో యూనియన్ కమిటీ సభ్యులు ఎస్సై నాగరాజు ను తమ యూనియన్ సమస్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బస్టాండ్ ఆవరణం ఆటోలు నిలుపు స్థలంలో ఎటువంటి ఆటంకాలు కలగా కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తదనంతరం కమిటీ సభ్యులు ఎస్ఐ ని సన్మానించారు ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు టీచర్‌ను నియమించేలా చర్యలు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా బుర్రకాయలగూడెం పాఠశాలకు అదనపు ఉపాధ్యా యుడిని నియమించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. గురువారం బుర్రకాయల గూడెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని నీతి ఆయోగ్ ప్రభరి అధికారి పొసమి బసు సందర్శించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పాఠశాలలో ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారని, విద్యార్థుల సంఖ్యకు అనుగు ణంగా అదనపు ఉపాధ్యాయుడిని నియమించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల సంఖ్య గురించి వివరాలు తెలుసుకొని, ప్రస్తుతం 32 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే విద్యార్థుల సంఖ్య తగ్గిందని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో వీధిదీపాలు, పారిశుద్ధ్య పనులు సక్రమంగా లేవని గ్రామస్థులు తెలియజే యగా, వాటిపై తగిన చర్యలు తీసుకుం టామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షం

**-ఉరుములు మెరుపులకు తాసిల్దార్ కార్యాలయంలో కాలిన కంప్యూటర్**



**కోదాడ, అక్టోబర్ 9(నినాదం):** అనంతగిరి మండల వ్యాప్తంగా గురువారం అకస్మాత్తుగా భారీ వర్షం కురిసింది. అప్పటివరకు ఎండ ఉండి మధ్యాహ్నం సమయంలో ఒకేసారి వర్షం ఉరుములు మెరుపులతో సుమారు 45 నిమిషాల వరకు వర్షం కురవడంతో జనజీవనం స్తంభించింది. భారీ ఉరుములు మెరుపులు మెరుస్తుండడం ఆ మెరుపుల వేగానికి తాసిల్దార్ కార్యాలయంలోని కంప్యూటర్ పరికరాలు కాలాయి. తాసిల్దార్ కార్యాలయానికి పక్కనే అనుకొని విద్యుత్ సబ్‌స్టేషన్ ఉండడంతో కంప్యూటర్ పరికరాలు కాలినట్లు తెలుస్తుంది.

**మెరుపుల దాటికి సబ్ స్టేషన్ లో మంటలు...**

భారీ వర్షం కారణంగా ఉరుములు మెరుపులు దాటికి అనంతగిరి సబ్‌స్టేషన్లో భారీ మంటలు చెలరేగడంతో విద్యుత్ నియంత్రికలు కాలిపోయాయి. దీంతో మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. స్పందించిన అధికారులు హుటాహుటిన మరమ్మత్తు చర్యలు చేపట్టారు.

## పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటాం



**మిర్యాలగూడ అక్టోబర్ 9(నినాదం):** పరిశుభ్రతతోనే అరగ్యంగా ఉంటారని ఐసీడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్. చంద్రకళ అన్నారు. ప్రాజెక్టు పరిధిలోని మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ) లో గురువారం పోషణమాసం ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రకళ మాట్లా డుతూ కిషోర బాలికలకు పోషకాహార ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగిం చారు. విటమిన్, పోషకాలు, వ్యక్తిగత పరిశుభ్రత గురించి మాట్లాడారు కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్స్ నాగమణి, లక్ష్మి, కేజీబీవీ ప్రిన్సిపాల్ వసంత, కెజిబివి టీచర్స్ , ఎంఎల్హెచ్పి జ్యోతి, ఎఎన్ఎం ఝాన్సీ, అంగన్వాడి టీచర్స్ ఊర్మిళ, జానకి, తిరుపతమ్మ, రజిత, సుశీల, మరియమ్మ ఆశావర్కర్లు ,కిషోరబాలికలు పాల్గొన్నారు

## రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**మిర్యాలగూడ అక్టోబర్ 9 (నినాదం):** ఈ నెల 14, 15 తేదీలలో జరిగే తెలం గాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూని యన్ రాష్ట్ర ఐదవ మహా సభలను జయప్రదం చేయాలని సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డా. మల్లు గౌతమ్ రెడ్డి, పట్టణ కన్వీనర్ తిరుపతి రామ్మూర్తి కోరారు. గురువారం స్థానిక సి ఐటీయూ కార్యాలయంలో మహాసభల పోస్టర్ ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభలు రంగారెడ్డి జిల్లా తుర్కయంజల్లో జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ వెంకన్న, మోహన్, వీరయ్య, లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ బావాండ్ల పాండు, రైస్ మిల్ డ్రైవర్ నాయకుడు పాపిరెడ్డి భాష, శాబునగర్ సిపిఎం పార్టీ కార్యదర్శి బంటు రామారావు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

**-ఎస్వి కళాశాల ప్రిన్సిపాల్ వి.వెంకటేశులు**



**సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 9( నినాదం):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి. వెంకటేషులు అన్నారు. గురువారం కళాశాల విద్యార్థి చల్ల శ్రీకాంత్ 20 25 సౌత్ జోన్ నేషనల్ మీట్ కర్ణాటకలో జరిగిన కబడ్డీ పోటీలలో కళాశాల తరఫున పాల్గొనడం పట్ల అభినం దించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయస్థాయిలో రాణించి కళాశాలకు మంచి గుర్తింపును తీసుకురావాలని ఆకాంక్షించారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను విద్యాబుద్ధులు నేర్పిన గురువులను మరువ కూడదని అన్నారు. మారుతున్న సాంకేతికత ను సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. అనంతరం విద్యార్థి శ్రీకాంత్ ను ఎన్ సి సి కోఆర్డినేటర్, ఫిజికల్ డైరెక్టర్ నాగు నాయక్, కళాశాల అధ్యాపక సిబ్బంది తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## అయ్యప్ప స్వామి సన్నిధిలో మూడవరోజు అన్నదానం

**అన్నదానానికి దాతలు సహకారం అందించాలి**

**ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు**



**కోదాడ, అక్టోబర్ 9(నినాదం):** తెలంగాణా శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు మూడవ రోజు గురువారం 300 మంది స్వాములు భిక్ష స్వీకరించారు. దాతలుగా (యు.ఎస్.ఎ) వాస్తవ్యులు దేవులపల్లి విజయ సింహ దంపతులు వ్యవహరించారు.. అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకారం అందించాలని ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురు స్వామి కోరారు.పందిరి వీరయ్య, ఐ, వెంకటేశ్వర్లు, పి. నరసింహారావు,కొండపల్లి వేణుగోపాల్ రావు, కక్కిరేణి రామారావు గాదం శ్రీను తదితర స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## విపక్షాలు బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకం

**మహేశ్వరం అక్టోబర్ 9 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో బీసీల కు న్యాయం చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని జనగణనలో కులగన చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి ప్రత్యేక చట్టం తెచ్చి స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ నలభై రెండు శాతం బీసీలకు కల్పించాలని ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే విపక్షాలు అడ్డుకుంటు న్నాయని టి పి సి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

## అటవీ జంతువులను వేటాడితే కఠిన చర్యలు : సీఐ

**మహాదేవపూర్ అక్టోబర్ 9, (నినాదం):** అటవీ జంతువులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని అంబటిపల్లి, ఎనకపల్లి, సూరారం, రాపల్లి కోట, కిష్టరావుపేట, పెద్దంపేట గ్రామాలకు చెందిన వేటగాళ్లను బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ జంతువుల కోసం అడవిలో ఉచ్చులు బిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఉచ్చులు పెట్టడం నేరమని మనుషులు కూడా ఆ ఉచ్చులో పడి మరణించే ఆస్కారం ఉందని ఎవరైనా ఉచ్చులు పెట్టిన వారికి సహకరించిన చర్యలు తప్పవని వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం ఒక్కొక్కరికి లక్ష రూపాయల జమానత్ మీద స్థానిక తహసిల్దార్ ముందు బైండోవర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు పవన్ కుమార్, సాయి శశాంకులు పాల్గొన్నారు.

## కబడ్డీ ఎస్జిఎఫ్ రాష్ట్ర రాష్ట్ర జట్టుకు విద్యార్థుల ఎంపిక



**మిర్యాలగూడ అక్టోబర్ 9(నినాదం):** మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల బీసీ గురుకుల కాలేజీలో చదువుతున్న జి.స్పందన, సిహెచ్. గాయత్రీలు కబడ్డీ ఎస్జిఎఫ్ రాష్ట్ర జట్టుకి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉమాదేవి, పిడి ఇందిర, ఏటిపి నాగలక్ష్మి, పిఇటి.సుజాత, అధ్యాపక బృందం రాష్ట్ర కబడ్డీ జట్టు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఈనెల 10 నుండి 13 వరకు మహబూబాబాద్‌లో జరగబోయే 69 వ రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెం ట్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు తరపున రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు నవదీప్ ఎంపిక



**మిర్యాలగూడ, అక్టోబర్ 9 (నినాదం):** మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపు ఇండోర్ స్టేడియంలో ఈనెల 6న బాక్సింగ్ కోచ్ రవీందర్ ఆధ్వర్యంలో నేషనల్ స్కూల్ గేమ్స్ పర్యవేక్షణలో జరిగిన అండర్ -17 బాక్సింగ్ జిల్లా స్థాయి సెలక్షన్ పోటీలలో మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో 10వ తరగతి విద్యార్థి పల్లపు నవదీప్ రాష్ట్ర స్థాయి పోటీలకు నల్గొండ జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఈ నెల 10న హన్మకొండలోని ఇండోర్ స్టేడియం లో రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో బాక్సింగ్ జట్టుకు ఎంపికైన విద్యార్థి నవదీప్ అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కేకే.జయరాజన్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరి విజయాలను సాధించాలన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ వల్లే బీసీలకు అన్యాయం

**డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



**కాగజ్ నగర్ నినాదం అక్టోబర్ 9 :** కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన జీవో నెం.9 పై రాష్ట్ర హై కోర్టు ఇచ్చిందంతో రాష్ట్రంలోని బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ,కేంద్రంలో బిజెపి పార్టీలు కలిసి బీసీలను మోసం చేశారని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి బీసీలకు ఇప్పటివరకు అన్యాయమే జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు హై కోర్టు స్టే ఇచ్చిన తర్వాత కాగజ్ నగర్ లోని ఆయన నివాసం జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. 1992 లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్లు వస్తే,2008 లో విద్యారంగంలో రిజర్వేషన్లు వచ్చాయన్నారు. ఇపుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు వస్తే అమలయ్యే క్రమంలో బీసీల నోటి కాడి కూడు అధిపత్య వర్గాలు లాక్కున్నాయన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో 50 రిజర్వేషన్ పరిధి దాటలేదా అని నిలదీశారు,బీసీలకు కల్పించే రిజర్వేషన్ల విషయంలో ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర గవర్నర్ ఆరు నెలలుగా ఈ జీవోకు ఎందుకు ఆమోదం తెలుపలేదని తెలంగాణలో బీసీలంతా ఓట్లేసి గెలిపించిన 8 మంది బిజెపి,కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీసీలకు న్యాయం చేసే బిల్లు విషయంలో ఎందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేలేదన్నారు.కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను కలిసి గవర్నర్ చేత ఎందుకు జీవో ఆమోదం తెలిపేందుకు కృషి చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం,రేవంత్ రెడ్డి అంతా తెలిసే,కోర్టులో వివాదం జరుగుతుండగా ఈ రోజు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం వెనుక ఆంతర్యం ఏంటన్నారు. బీసీలను ఆట పట్టించి అభాసు పాలు చేశారన్నారు. కోర్టులో పిటిషన్ వేసిన వారి వెనుక రేవంత్ రెడ్డి ఉన్నారని,వారితో ముఖ్యమంత్రే హైకోర్టు, సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయించారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ముందు నుండి రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్ లో చేర్చిన తర్వాతనే నోటిఫికేషన్ ఇవ్వమంటే ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఎప్పటికైనా రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేయగలిగేది పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధితో బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యాంరావు, కొంగ సత్యనారాయణ, సలీం, మిన్హాజ్,గోలెం వెంకటేష్,షాకీర్,పోశం,అతియా,లహెంచు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా స్థాయి క్రీడలలో గాయత్రి

## విద్యార్థికి బంగారు పతకాలు



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్9 (నినాదం):** పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థి అనుముల జశ్వంత్ షార్ట్ పుట్ లో బంగారు పతకం సాధించాడు. ఈనెల 13 న కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో పాల్గొంటారని తెలిపారు. జశ్వంత్ ఎస్.జి.ఏఫ్.ఐ మండల,జోనల్,మరియు జిల్లాస్థాయి లో బంగారు పతకాలు సాధించినందుకు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ అభినందించారు. విద్యార్థుల్లో క్రీడల పట్ల ఉన్న అభిరుచి,ఆసక్తిని తెలుసుకొని ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రజిని దేవి, ప్రిన్సిపాల్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ. అజయ్ కుమార్,బి.మంజుల సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 9 ( నినాదం) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ముజ్గి- చిట్యాల గ్రామాల మధ్యలో రోడ్డు పక్కన గల నీటి గుంతలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని నిర్మల్ రూరల్ ఎస్ఐ తెలిపారు. రోడ్డుపక్కన ఒక మోటార్ సైకిల్ పడిఉన్నది అని సమాచారం తెలియడంతో నిర్మల్ రూరల్ ఎస్ఐ అక్కడికి చేరుకొని వివరాలను సేకరించారు. మోటార్ సైకిల్ ఆధారంగా వ్యక్తి కాల్వ తాండ గ్రామానికి చెందిన మెగావత్ శ్రీనివాస్ అని తెలిసిందని, వెంటనే అతని కుటుంబీకులకు తెలిపి మృతదేహాన్ని నిర్మల్ మర్చురీకి తరలించడం జరిగిందన్నారు. సంఘటన స్తలంను పరిశీలించిన తర్వాత, మృతుడు తన మోటార్ సైకిల్ అదుపు తప్పి చెట్టుకు గుద్దుకొని రోడ్డు పక్కన గల నీటి గుంతలో పడి చనిపోయినట్లు ఎస్ఐ తెలిపారు.

## బావిలో దూకి, వ్యక్తి ఆత్మహత్య.

### నవలాయపల్లి గ్రామంలో ఘటన



**చేవెళ్ల అక్టోబర్ 9 (నినాదం):** ఆరోగ్యం బాగాలేక మానసికంగా కృంగిపోయి బావిలో దూకి వ్యక్తి మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చేవెళ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల మండల పరిధిలోని నవలాయపల్లి గ్రామానికి చెందిన తెలుగు భీమయ్య తండ్రి (లెట్) బాలయ్య వయసు 50 సంవత్సరాలు వృత్తి గ్రామపంచాయతీలో కార్మికులుగా పనిచేస్తు జీవనం కొనసాగించేవాడు. గత కొంతకాలంగా చెవి నొప్పితో బాధపడుతున్నాడని పలుమార్లు ఆసుపత్రికి చూయించుకున్న ఉపశమనం కలగలేదని, రోజు లాగానే గురువారం ఉదయం దాదాపు 8 గంటల సమయంలో చేవెళ్ల పట్టణంలోని మహేందర్ రెడ్డి హాస్పిటల్ కి వెళ్లడని, ఆ సమయంలో అక్కడ డాక్టర్లు రాకపోగా, తన సొంత గ్రామమైన నవలాయపల్లికి సైకిల్ పై బయలుదేరాడు.గ్రామ సమీపంలో ఉన్న అనంతరాములు గౌడ్ పొలంలో బావిలో దూకి మృతి చెందాడని,భార్య తెలుగు అంజమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యం

**బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి**

**ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి**



**సుల్తానాబాద్, అక్టోబర్ 09(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగర వే యడమే ప్రతి కార్యకర్త లక్ష్యమని పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు సంజీవరెడ్డి అన్నారు. ప్రతి కా ర్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపు నిచ్చా రు.గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో ని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బిజెపి మండల అ ధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల రూరల్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు బిజెపి పార్టీ శ్రేణులు పాల్గొని మాట్లాడుతూ, ఎన్నికలు ఎప్పు డు వచ్చినా నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి నీ ఆదరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కా ర్యకర్తలందరూవార్డు మెంబర్ నుండి మొదలు కొ ని జడ్పిటిసి వరకు పోటీలో నిలబడి బిజెపి జెం డాను ఎగురవేయాలని సూచించారు. ప్రతి కార్య కర్త సైనికుల పనిచేసి గడపగడపకు బిజెపి ప్రచా రాన్ని తీసుకువెళ్లి బిజెపి అందిస్తున్న సంక్షేమ ప థకాలను వివరించాలని,భారతదేశం మొత్తం న రేంద్ర మోడీ వైపుచూస్తుందనిఆయన పాలన ప్రజ లు కోరుకుంటున్నారనిఆయన అన్నారు.కష్టపడి పనిచేసినవారికి పార్టీలోగుర్తింపు లభిస్తుందని కా ర్యకర్తల గెలుపు కోసం మండల స్థాయి నుండి జి ల్లా నాయకుల వరకు కృషి చేయాలన్నారు.ఈ కా ర్యక్రమంలో మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మీ సా అర్జున్ రావు, సీనియర్ నాయకులు గొట్టే ము క్కల సురేష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, చౌదరి మహేందర్ యాదవ్, శాత రాజు రమేష్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కామణి రాజేంద్రప్రసాద్, వేగోళం శ్రీనివాస్ గౌడ్, వేల్పుల రాజన్న పటేల్, కొమ్ము చిన్న తిరుపతి యాదవ్ల తోపాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేసిన జడ్జి దుర్గం గణేష్



**సుల్తానాబాద్, అక్టోబర్ 09(నినాదం):** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురువారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆ ధ్వర్యంలో స్థానిక వికాసం మానసిక వికాలంగుల కేంద్రంలో జడ్జి దుర్గం గణేశ్ వికలాంగులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మా ట్లాడుతూ, మానసిక వికలాంగులు ఆరోగ్యకరమై న ఆహారంతీసుకొనిఆరోగ్యవంతమైన జీవన శైలి ని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్అధ్యక్షుడు మేకల తిరుప తి రెడ్డి, ఎజిపి దూడం ఆంజనేయులు, సెకండ్ క్లా స్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, న్యాయవాదులు మాడురి ఆంజనేయులు,వొడ్నాల రవీందర్,జోగు ల రమేష్,ఆవుల శివకృష్ణ, సామల రాజేంద్ర ప్రసా ద్, ఐకేపీ ఎపియం ఆషాఢపు కనుకయ్య, సిసిలు శ్రీధర్ స్వామి,అరుణ, లలిత, ధర్మేందర్,రమేష్ తది తరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ సారధ్యమే కోరుకుంటున్న దేశ ప్రజలు

**బీజేపీలో చేరిన విద్యాసంస్థల అధినేత ఎర్రం శెట్టి మునిందర్**



**సుల్తానాబాద్, అక్టోబర్ 09(నినాదం):** ప్రధాని మోడీ సారధ్యమే దేశ ప్రజలు కోరుకుంటు న్నారని బిజెపి పార్టీలో చేరిన విద్యా సంస్థల అధినేత ఎర్రంశెట్టి మునిందర్ అన్నారు. ఆయన చేసి న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితునై బిజెపి పార్టీలో చేరానన్నాడు. గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చే సిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మం డలంలోని మియాపూర్ గ్రామానికి చెందిన కరీంన గర్ సాన్వి డిఫెన్స్ అకాడమీ అధినేత మునీందర్ కు జిల్లా పార్టీ అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మునీందర్ మాట్లాడుతూ, నరేంద్ర మోడీ నాయకత్వాన్ని భా రతదేశం కోరుకుంటుందని రానున్న రోజులలో పా ర్టీ ప్రతిష్టకు సీనియర్ నాయకుల నాయకత్వంలో పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మీసా అర్జున్ రావు, సీ నియర్ నాయకులు గొట్టేముక్కల సురేష్ రెడ్డి, జి ల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, చౌదరి మహేందర్ యాదవ్,మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, శాతరాజు రమేష్, మిట్టపల్లి ప్రవీణ్ కు మార్, కామణి రాజేంద్రప్రసాద్, వేగోళం శ్రీనివాస్ గౌడ్, వేల్పుల రాజన్న పటేల్, కొమ్ము చిన్న తిరు పతి యాదవ్లతోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణు లు పాల్గొన్నారు.

# తాడిచెట్లు తొలగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

**సర్వాయి పాపన్న మోకు దెబ్బ**

**రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్**

**చిన్నకల్వల లో చెట్లను నరికిన**

**స్థలాన్ని సందర్శించిన మోకు దెబ్బ నాయకుడు**



**సుల్తానాబాద్, అక్టోబర్9 (నినాదం):** సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో తాడి చెట్లు తొలగించిన వారిపై చట్టరీత్యా చర్య లు తీసు కోవాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘంరాష్ట్ర అధ్యక్షుడు జాగిరి అం జి గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం తాడి చెట్లు తొలగించిన స్థలాన్ని సర్వాయి పాపన్న మోకు దె బ్బ, స్థానిక గౌడ శ్రేణులతో కలిసి సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ, చిన్నకల్వల గ్రా మంలోని ఎస్సారెస్పీ కెనాల్ ప్రక్కన సుమారు 30 తాడి చెట్లను తొలగించి గీత కార్మికుల ఉపాధిని దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని ఎ వరు ఏమి చేయరని అహంకారంతో తాడి చెట్లను తొలగించిన వారిని చట్టరీత్యా చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఒకవైపు హ రితహారం పేరుతో కోట్లాది రూపాయలు వెంచించి, తాడిచెట్ల పెంపకం చేపట్టితే, వాటిని యంత్రాల ద్వారా తొలగించడం ఏంటని ప్రశ్నించారు.గీత కార్మికులు ఈ అన్యాయాన్ని ప్రశ్నిస్తే మీకు దిక్కున కాడ చెప్పుకోండి అంటూ దుర్భాషలాడి భయభ్రాం తులు సృష్టించిన వారి పై చట్టరీత్యాచర్యలు తీ సుకోవాలని స్థానిక ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పం చ్ ఏరుకొండ రమేష్ గౌడ్ తో పాటు గుర్రం సంపత్ గౌడ్, రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి ఇల్లందుల అంజి బాబు గౌడ్, జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్ గౌడ్, ఉపాధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బూర్గు మహేష్ గౌడ్, అఖిలేష్ గౌడ్, గుర్రం మల్లేష్ గౌడ్, కాల్వ శ్రీరాంపూర్ మండల్ అధ్యక్షుడు వెంకటే శ్వర్ గౌడ్, స్థానిక గౌడ సంఘ నాయకులు బండి సర్వయ గౌడ్, గుర్రం శ్రీనివాస్ గౌడ్,మల్లికార్జున్ గౌడ్ తో పాటు గౌడ సంఘనాయకులు తదితరు లు పాల్గొన్నారు.

# బీసీలు ఇప్పటికైనా మేల్కొనాలి

**బీసీలకు దక్కే వాటాను ఆపటానికి రెడ్డిల కుట్రలు**

**దక్కాల్సిన వాటా పై అగ్రవర్ణాల ఆటంకాలు.**

**బీసీ సేన షాబాద్ మండల**

**యువజన అధ్యక్ష కార్యదర్శులు, బండ అజేయ్ కుమార్, శివకుమార్ ధ్వజం**



**చేవెళ్ల అక్టోబర్9 (నినాదం):**
బీసీ సమాజమా ఇంకెన్నాళ్లు ఈ బానిసత్వం ఇంకెన్నాళ్లు మనం అగ్రవర్ణాల చేతిలో కీలుబొమ్మలుగా ఉండిపోదామా? నేడు బీసీలకు 42% స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ముందుకొచ్చి కొట్లాడుతుంటే అగ్రవర్ణాలు దీనిని ఎలాగైనా ఆపాలని కోర్ట్ కేసులు వేసి ఆటంకం కలిగిస్తున్నారని, బీసీ సేన షాబాద్ మండల యువజన అధ్యక్ష కార్యదర్శులు బండ అజయ్ కుమార్, శివకుమార్ మండిపడ్డారు. ఈ నేపథ్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు స్టే విధిస్తూ నువ్వు తినే ఏమైంది, నాలుగు వారాలు వాయిదాతో ఎలక్షన్ ను నిలిపివేయాలని ఆదేశాలు జరిచేసింది. ఈ నేపథ్యంలో షాబాద్ మండల యువజన అధ్యక్ష కార్యదర్శులు, బండ అజయ్ కుమార్, శివ కుమార్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బీసీలకు దక్కాల్సిన వాటా దక్కడం లేదని, కనీసం స్థానిక సంస్థల ఎలక్షన్ లో 42% రిజర్వేషన్ తొ బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆశించామని, ఈ మేరకు అగ్రవర్ణాలు కుట్రపన్ని, 42% రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా ఆటంకం కలిగిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా యావత్ బీసీ సమాజం మేల్కొని, కుట్రలు పన్నుతున్నటువంటి అగ్రవర్ణ నాయకులను చిత్తుచిత్తుగా ఓడించి మన సత్తా చాటుకుందామని సూచించారు.

# అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ



**అల్వాల్, అక్టోబర్ 9 (నినాదం) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బయోటెక్నాలజీ అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ. నేరేడ్మెట్ పరిధిలోని వాజ్పేయ్ నగర్లోని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బయోటెక్నాలజీ సబ్జెక్టు లో అతిథి అధ్యాపక పోస్టు భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బయోటెక్నాలజీ సబ్జెక్టు పీజీలో కనీసం 55 శాతం మార్కులు సాధించి ఉండి, పీహెచ్డి, నెట్, స్లెట్, సెట్ అర్హతలు గల అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. డిగ్రీ కళాశాల్లో అధ్యాపకులుగా చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది. అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో దరఖాస్తు పత్రాన్ని, సంబంధిత సర్టిఫికెట్ల ఒరిజినల్,జిరాక్స్ కాపీలతో ఈ నెల 11 వ తేదీ శనివారం మధ్యాహ్నం 1 గంటకు కళాశాలలో డెమో క్లాస్ కు సిద్ధమై రావలసిందిగా ఆయన కోరారు. ఇతర వివరాలకు మల్కాజిగిరి ప్రభుత్వ కళాశాలను సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# వృద్ధాశ్రమంలో రతన్ టాటా వర్ధంతి




**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 9 ( నినాదం) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని సాగర్ కాలనీలో గల డవ్ వృద్ధాశ్రమంలో నిర్మల్ టాటా ఇన్సూరెన్స్ సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం రోజు రతన్ టాటా ప్రథమ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సాగర్ కాలనీలో గల డవ్ వృద్ధాశ్రమంలోని వయోవృద్ధులకు వారు చద్దర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టాటా ఇన్సూరెన్స్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజలను చైతన్య పరిచిన మహిళా పోలీసులు నారీశక్తి కార్యక్రమం



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 9 ( నినాదం) :** నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల నాయకత్వంలో ప్రతీవారంలాగే బుధవారం రోజు కూడా నిర్మల్ జిల్లాలో మహిళా పోలీసుల "నారిశక్తి" కార్యక్రమం మరింత ప్రభావవంతంగా కొనసాగింది. నిర్మల్ పోలీస్ శాఖ చేపడుతున్న "నారిశక్తి" కార్యక్రమంలో భాగంగా, మహిళా పోలీస్ సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో పెట్రోలింగ్ డ్యూటీతో పాటు డయల్ 100 కాల్స్కు తక్షణమే స్పందించి బాధితుల సమస్యలను పరిష్కరించారని ఎస్పీ తెలిపారు.గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించి పిల్లలకు లిసైబర్ నేరాలలి గురించి అవగాహన కల్పించారు. ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, మద్యం తాగి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల సంభవించే ప్రమాదాల గురించి వివరించారు. విలేజ్ పోలీసింగ్ లో భాగంగా మహిళా సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ పరిధి లోని ప్రతీ గ్రామాల్లో తిరుగుతూ కల్తీ కల్లు, గంజాయి వాడకం, అక్రమ రవాణాపై ప్రజలకు చైతన్యం కల్పించారు.అనంతరం నారిశక్తులు వాహన తనిఖీలు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఈ "నారి శక్తి" కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రం పరిశీలన



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్9 (నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల నోటీసులు నోటీసు బోర్డుపై ప్రదర్శించినది పరిశీలించారు. నామినేషన్ పత్రాలు ఎంత మందికి ఇచ్చారు మరియు ఎన్ని స్వీకరించారని రిటర్నింగ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులు సరిగా నిర్వహించాలని సూచించారు. వారితోపాటు తహసిల్దార్ ప్రమోద్ కుమార్, ఎంపీడీవో ప్రసాద్, తదితరులు ఉన్నారు.


## జవహర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివాహిత అదృశ్యం



**జవహర్ నగర్, అక్టోబర్9 (నినాదం):** ఇంటి నుండి బయటకు వెళ్లిన ఓ వివాహిత అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం హకీంపేట పరిధిలో సింగాయపల్లిలో శక్తి రాజేశ్వరికి ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు కాగా అందరికీ వివాహాలు అయ్యాయి. ఆమె చిన్న కుమార్తె వాణి(28) సికింద్రాబాద్ పరిధిలోని వెస్ట్ మారేడుపల్లికి చెందిన కుమార్ తో 2012లో వివాహం జరిగింది. వీరికి నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఇటీవల భార్యాభర్తల మధ్య గొడవ చోటు చేసుకోగా వాణి పిల్లలతో సహా పుట్టింటికి వెళ్ళింది. ఈ నెల 8వ తేదీన ఇంట్లో చెప్పకుండా వాణి బయటికి వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. దీంతో ఆమె ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికోనా బంధువుల వద్ద వెతికిన తెలిసిన వారి వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతి పౌరుడికి ఓటు హక్కు అత్యంత ప్రధానం

**కొలను హనుమంత రెడ్డి**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 9 (నినాదం) :** మేడ్చల్ డీసీసీ కార్యాలయంలో మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఓటు చోరి సంతకాల ప్రచార అవగాహన సమావేశంలో పాల్గొన్నా స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, పీసీసీ కార్యదర్శులు గజ్జెల కాంతం, మిథున్ రెడ్డి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జులు బండి రమేష్, పీసీసీ సభ్యులు మహిపాల్ రెడ్డి, భూపతి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, మల్కాజ్గిరి సభ్యులు చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఒక పవిత్ర హక్కు అని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును జాగ్రత్తగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల ఓటు హక్కును హరించే యత్నాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని తెలిపారు. ఓటు చోరీని అరికట్టడంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, డీసీసీ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జి హెచ్ ఎం సి డివిజన్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ, ఐ ఎన్ టి యు సి ప్రతినిధులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## గెలుపు ప్రాతిపదికగా రాష్ట్ర నాయకత్వం

# అభ్యర్థులను ప్రకటిస్తుంది

నాకు గ్రూపుల్లేవ్ నాది బీజేపీ వర్గమే

పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే కన్నతల్లికి ద్రోహం చేసినట్లే

బీజేపీని గెలిపిస్తేనే గ్రామాలకు నిధులు

ఎమ్మెల్యేకు ఫండ్స్ లేవు పల్లెలకు రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా ఇయ్యడం లేదు

అట్లాంటప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు ఓటేసి ఏం లాభం

బీజేపీ శ్రేణులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, అక్టోబర్ 9(నినాదం):** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు మొదులు రాష్ట్రస్థాయి నాయకుడి వరకు స్థానిక సంస్థల ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్ గా తీసుకోవాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. ఆయా నేతలు నివసించే గ్రామాలు, మండలాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తేనే ఆయా నాయకులకు పతారా ఉంటుందని స్పష్టం చేశారు. తనను ఎంపీగా గెలిపించింది కార్యకర్తలేనని, స్థానిక సంస్థల్లో వాళ్లను గెలిపించేందుకు అన్ని విధాలా క్రుషి చేస్తానని చెప్పారు.స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆ పైస్థాయి నాయకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కరీంనగర్, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల ఇంచార్జీలు గంగిడి మనోహర్ రెడ్డి, శాంతికుమార్, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపీ, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై హైకోర్టు తీర్పు ఏ విధంగా వచ్చినా ప్రతి ఒక్కరూ ఎన్నికలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. బండి సంజయ్ మాట్లాడుతూ,స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ పూర్తిగా ప్రిపేరైంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నిర్వహించిన సర్వేలన్నీ బీజేపీకి అనుకూలంగా ఉన్నాయి. టిక్కెట్లు ఆశిస్తున్న నేతలంతా నామినేషన్లు వేసేందుకు అన్ని పత్రాలను రడీ చేసుకోండి. సర్వే నివేదికలు, గెలుపే ప్రాతిపదికగా బీజేపీ రాష్ట్ర నాయకత్వమే అభ్యర్థులను ప్రకటిస్తుంది. ఈ విషయంలో నా అభిప్రాయమే ఫైనల్ కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. పార్టీ ప్రకటించిన అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలి. నాకు గ్రూపుల్లేవు. నాది బీజేపీ గ్రూపు. ఎవరైనా పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే, బీజేపీ అభ్యర్థికి కాకుండా ఇతరుల కోసం పనిచేస్తే కన్నతల్లికి ద్రోహం చేసినట్లే. అంతకంటే వంచన నీచం ఇంకోటి ఉండదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి పార్లమెంట్ పరిధిలో బీజేపీ కార్యకర్తల్లో ఫుల్ జోష్ కన్పిస్తోంది. నేను ఎంపీగా భారీ మెజారిటీతో గెలవడానికి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలవడానికి ప్రధాన కారణం కార్యకర్తలే. రాష్ట్ర పార్టీ సమీక్షలోనూ ఇదే విషయం వెల్లడైంది. ఇంతగా కష్టపడి పనిచేసే కట్టర్ కార్యకర్తలున్నందుకు నేను అద్రుష్టవంతుడిని. ఇది నా పూర్వజన్మ సుక్రుతం. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ విధంగా కష్టపడి పనిచేశారో అంతకు రెట్టింపు పని చేయాలి. నేను పూర్తిస్థాయి సమయం కేటాయించి ప్రచారం చేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధమై ఉన్నా.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామానికి రూ.5 నుండి రూ.20 లక్షల దాకా నిధులిచ్చిన ఏకైక ఎంపీని నేనే. ఇవిగాక గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేంద్రమే నిధులిస్తోంది. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులే. జాతీయ ఉపాధి హామీ నిధులు, సీఆర్ఐఎఫ్ నిధులు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన నిధులతోనే గ్రామాలకు రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. వీటికి తోడు ఎంపీ లాడ్స్, సీఎస్సార్ ఫండ్స్, ఇతరత్రా నిధులతో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు బీజేపీ కట్టుబడి ఉంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా నయా పైసా ఫండ్ లేదు. గ్రామాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నయా పైసా ఇయ్యడం లేదు. ఇగ బీఆర్ఎస్ పల్లెలకు చేసిన మోసాలు అన్నీ ఇన్నీ కావు. కేంద్ర నిధులను కూడా దారి మళ్లించి గ్రామాలను నిర్వీర్యం చేసింది. అట్లాంటప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే ఏం లాభం వాళ్లు పైసలు ఎక్కడి నుండి తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తారు గ్రామాలను అభివృద్ధి చేయాలన్నా, నిధులు తేవాలన్నా బీజేపీకే సాధ్యం. గెలిపిస్తే కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తాం. అన్నారు.

# సీతారామ పనుల వేగవంతానికి చర్యలు

మంత్రి తుమ్మల

సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టితో మంత్రి తుమ్మల సమావేశం

ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పనులు పై కీలక చర్చ

తుమ్మల ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 9(నినాదం):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరుగుతున్న ప్రధాన అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, పెండింగ్ పనుల పరిష్కారం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. గురువారం సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి దిశానిర్దేశకంగా నిలిచింది. ఖమ్మం జిల్లా అభివృద్ధి బాటలకు మంత్రి తుమ్మల సూచించిన అన్ని ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉ పముఖ్యమంత్రి భట్టి గారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నేషనల్ హైవే పనుల పురోగతి, ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ స్థాపన, భద్రాచలం కరకట్ట విస్తరణ పనుల, పలు గ్రామీణ రహదారులు, నీటిపారుదల, విద్యుత్ మరియు భూసేకరణ సంబంధిత అంశాలు కూడా చర్చకు వచ్చాయి. అభివృద్ధి ఎజెండాగా సాగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూ సేకరణ అంశం ప్రధాన చర్చగా నిలిచింది. మంత్రి తుమ్మల ఈ అంశాలపై పూర్తి వివరాలు అందించి, సంబంధిత శాఖలు తక్షణ చర్యలు చేపట్టేలా సీఎం రేవంత్ రెడ్డి, ఉ పముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు. ప్రాజెక్టు పరిధిలో రైతుల భూ సేకరణలో ఎదురవుతున్న సమస్యలను మంత్రి తుమ్మల వివరంగా సీఎం దృష్టికి తీసుకెళ్లారు. భూ సేకరణ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని మంత్రి తుమ్మల సీఎంను కోరగా తక్షణమే విడుదల చేయాలని ఆదేశించారు. రైతుల ప్రయోజనాలు కాపాడుతూ, పనులను వేగంగా పూర్తి చేసే దిశగా స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం%-%భద్రాద్రి జిల్లాల్లో సాగునీరు విస్తీర్ణం గణనీయంగా పెరగడం, వ్యవసాయ రంగం బలపడడం, రైతుల ఆదాయాలు పెరగడం వంటి అంశాలను ప్రస్తావించారు. రాష్ట్రానికి ఆర్థిక, సామాజికంగా సీతారామ ప్రాజెక్టు కీలక మలుపుగా నిలవనుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఖమ్మం - దేవరపల్లి, అమరావతి - నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవేల భూసేకరణకు అడ్డంకులు తొలగించాలని రెవిన్యూ యంత్రాంగాన్ని సీఎం ఆదేశించారు. ఈ నూతన హైవేల ఇరువైపులా ఎలక్ట్రికల్ పోల్స్ షిఫ్టింగ్ ను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి గారు విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ ప్రాజెక్టులపై సమన్వయంతో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు, అవసరమైతే ప్రత్యేక సమీక్షా సమావేశాలు నిర్వహించి సీతారామ ప్రాజెక్టు కెనాల్ పనులను శరే వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్తగూడెం ఎర్త్ సైన్స్ స్ యూనివర్సిటీ నూతన భవనాల నిర్మాణానికి రూ.1000 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్టు మంత్రి తెలిపారు. మొదటి సరిగా ప్రారంబిస్తున్న మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ స్ యూనివర్సిటీ తరగతులను గౌరవ ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ప్రారంభించేందుకు మంత్రి తుమ్మల ఆహ్వానించగా, ఎన్నికల కోడ్ ముగియగానే తగు సమయం చూసుకొని వస్తానని తెలిపారు. భద్రాచలం కరకట్ట విస్తరణ పనుల గురించి గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు ఉపముఖ్యమంత్రి గారికి వివరించి భద్రాచలం పట్టణాన్ని శాశ్వతంగా గోదావరి వరద నుండి విముక్తి చేయడానికి తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి తుమ్మల చేసిన ప్రతిపాదనలపై సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగించడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం అవసరమైన నిధులు మంజూరు చూస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవీఎం గోదాము

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 9 (నినాదం)** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.గురువారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



NINADAM CINEMA





## త్రివిక్రమ్-వెంకీ కాంబో

### హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్

నువ్వు నాకు నచ్చావ్ సినిమా తర్వాత వెంకటేశ్, త్రివిక్రమ్ శ్రీనివాస్ క్రేజీ కాంబోలో ఫుల్ లెంగ్త్ సినిమా రాబోతుందని తెలిసిందే. ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ మూవీ త్వరలోనె సెట్స్‌పైకి వెళ్లనుంది. అయితే కొన్నాళ్లుగా సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్లుగా రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్, ఎస్ థమన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కానీ త్రివిక్రమ్ మాత్రం ఈ సారి రెగ్యులర్ మ్యూజిక్ కంపోజర్లు కాకుండా కాస్త రూటు మార్చబోతున్నాడట. ఈ చిత్రం కోసం మ్యూజిక్ లవర్స్‌కు మరింత నయా ఫీల్ అందించేందుకు యానిమల్ కంపోజర్‌ను తెరపైకి తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాడని వార్తలు వస్తున్నాయి. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ పేరును పరిగణనలోకి తీసుకుంటున్నాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. పాన్ ఇండియా మూవీ లవర్స్‌ను ఎంటర్‌టైన్ చేసేలా ఆల్బమ్‌ను ఎ÷-లాన్ చేస్తున్నట్టు తాజా వార్తలు హింట్ ఇచ్చేస్తున్నాయి. మరి వెంకీ కోసం హర్షవర్ధన్ రామేశ్వర్ ఎలాంటి బీజీఎం, మ్యూజిక్ ఆల్బమ్ రెడీ చేశాడనేది చూడాలి. ఈ ప్రాజెక్ట్‌లో రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో మెరువబోతుండగా..మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. త్రివిక్రమ్ మరోవైపు అల్లు అర్జున్‌తో మైథలాజికల్ ఫిల్మ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో వచ్చే సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుందట.

## లోకతో హిట్ సాధించిన కళ్యాణి



లోక సినిమాతో రూటు మార్చేసింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ హిట్‌గా నిలువడమే కాదు.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. అత్యధిక గ్రాస్ సాధించిన సౌతిండియన్ ఫీ మేల్ సెంట్రిక్ మూవీగా నిలిచింది. మాలీవుడ్ లో గత రికార్డులు బీట్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. కళ్యాణి ప్రియదర్శన్ మళ్లీ గ్లామరస్ అవతార్‌లోకి మారిపోయింది. ఎవరూ ఊహించని విధంగా సూపర్ గ్లామర్ రోల్‌లో దర్శనమిచ్చింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ భామ కమర్షియల్ సినిమా హీరోయిన్‌గా ట్రాన్స్‌ఫార్మేషన్ అయిన తీరుకు షాక్ అవుతున్న ఫాలోవర్లు, నెటిజన్లు.. ఈ సాంగ్‌లో వేసిన స్టెప్పులకు ఫిదా అవుతున్నారు.గ్లామరస్ పాత్ర గురించి కళ్యాణి ప్రియదర్శన్ మాట్లాడుతూ.. ఓ యాక్టర్‌గా నేను ఇదివరకెన్నడూ చేయని పాత్రలను చేయాలని నాకు నేను చాలెంజింగ్‌గా తీసుకుంటా. ఈ పాటలో అలాంటి కొన్ని మూమెంట్స్ ఉన్నాయి. నా డైరెక్టర్ భువనేశ్ ఈ విషయం గురించి నాకు చెప్పినప్పుడు.. అతడు కథకు చాలా ముఖ్యమైన అందమైన కమర్షియల్ మ్యూజికల్ పీస్‌ను అద్భుతంగా ఎలా తీశాడోనని అనిపించింది. దీనివెనుకున్న కారణాలు చాలా శక్తివంతమైనవి. ఏదైనా కొత్తగా చేయాలని.. చాలా బాగా కష్టపడటం జరిగింది. మీరంతా ఈ పాటను ఇష్టపడతారని ఆశిస్తున్నానని చెప్పుకొచ్చింది.

## అప్పట్లో రామ్‌గోపాల్ వర్మ అంటే ఎవరో తెలీదు

### శివ సినీ పరిశ్రమకు కొత్త దిశను చూపిందన్న శేఖర్ కమ్ముల





ఇండస్ట్రీని 'శివ' సినిమాకు ముందు తర్వాత అని చూడొచ్చని ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల అన్నారు. అగ్ర కథానాయకుడు నాగార్జున హీరోగా రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'శివ' మరోసారి అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసందే. నవంబర్ 14న ఈ సినిమా రీరిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ సినిమా రోజులను గుర్తుచేసుకున్నారు. అప్పట్లో రామ్ గోపాల్ వర్మ అంటే ఎవరో తనకు తెలియదన్నారు. టాలీవుడ్ చరిత్రలో మలుపుతిప్పిన సినిమాగా గుర్తింపు పొందింది 'శివ'. నాగార్జున హీరోగా, రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగు సినీ పరిశ్రమకు కొత్త దిశను చూపింది. 1989లో విడుదలైన ఈ సినిమా, సాంకేతికంగా, కథా పద్ధతిలో, మేకింగ్‌లో విప్లవాత్మక మార్పులను తెచ్చింది. యాక్షన్ చిత్రాలకే కాదు, కాలేజీ డ్రామాలకు కూడా రియలిస్టిక్ టచ్ ఇచ్చిన మొదటి తెలుగు సినిమా ఇది అని సినీ అభిమానులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు. ఇప్పుడు ఈ లెజెండరీ సినిమా మళ్లీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. నవంబర్ 14న 'శివ' రీ-రిలీజ్ అవుతున్న సందర్భంగా ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని గురించి తన భావాలను పంచుకున్నారు. 'అప్పట్లో రామ్ గోపాల్ వర్మ అంటే ఎవరో నాకు తెలియదు. కానీ 'శివ' సినిమా చూశాక సినిమా అంటే ఏమిటో, దాన్ని ఎలా ఆలోచించాలో అర్థమైంది. ఆ సినిమా నా దృష్టి, నా ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చేసింది' అంటూ కమ్ముల పేర్కొన్నారు. ఆయన చెప్పిన ఈ మాటలు ఆ సినిమాకు ఉన్న ప్రాముఖ్యతను మరోసారి గుర్తు చేస్తున్నాయి. రియలిస్టిక్ సినిమాలకు పేరుగాంచిన శేఖర్ కమ్ముల దృష్టిలో 'శివ' కేవలం ఒక సినిమా కాదు, అది ఒక పాఠశాల లాంటిదట. ఈ సినిమా ప్రభావం తన దర్శకత్వ శైలిలో కూడా కనిపిస్తుందని తెలిపారు.

## ప్రేమంటే నుంచి దోచావే పాట విడుదల



ప్రియదర్శి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ప్రేమంటే'. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ఆనంది హీరోయిన్‌గా నటిస్తున్నారు. సుమ కనకాల కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'దోచావే నన్నే నువ్విలా..' అనే పాటను విడుదల చేశారు. ఈమెలోడీ పాటకు శ్రీమణి లిరిక్స్ అందించారు.

## మోహన్‌లాల్ చిత్ర రికార్డులు బ్రేక్



### 300 కోట్లు వసూలు చేసని కొత్తలోక

చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాస్తోంది 'కొత్తలోక: చాప్టర్ 1' కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. 300 కోట్ల క్లబ్‌లో చేరినట్లు టాక్. విడుదలైన నెల రోజులకే ఓటీటీకి వచ్చేస్తున్న తరుణంలో 'కొత్తలోక' మాత్రం ఇంకా థియేటర్‌లోనే ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ రూ.300 కోట్ల క్లబ్‌లో చేరింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రంగానూ రికార్డు సృష్టించింది. కల్యాణి ప్రియదర్శన్ కీలక పాత్రలో డొమినిక్ అరుణ్ ఈ చిత్రాన్ని రూపొందించారు. కేవలం రూ.30 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ మూవీ విడుదలైన 40 రోజుల్లో రూ.300 కోట్లు వసూలుచేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. మోహన్‌లాల్ కథానాయకుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ఈ ఏడాది వచ్చిన 'ఎల్2: ఎంపురాన్' ఇప్పటివరకూ మలయాళంలో అత్యధిక వసూళ్లు (రూ.265.5 కోట్లు) రాబట్టిన చిత్రంగా ఉండేది. ఆ రికార్డును 'కొత్తలోక' బద్దలు కొట్టింది. వీటి తర్వాత 'తుడురమ్' రూ.242 కోట్లతో మూడో స్థానంలో ఉంది. డొమినిక్ అరుణ్ కథను నమ్మి నటుడు దుల్కర్ సల్మాన్ పెద్ద సాహసం చేశాడు. 'కొత్తలోక' నటీనటులు, సాంకేతిక వర్గంపై రూ.30 కోట్లు ఖర్చు చేయడం చూస్తే, దుల్కర్ ఆ కథను ఎంతగా నమ్మాడో అర్థమవుతుంది. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్రబృందం కష్టపడింది.